మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY





| రాజన్న సిరిసిల్ల | శనివారం | 05.09.2026 | సంపుటి : 01 | సంచిక : 247 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 05.09.2026 | Volume : 01 | Issue : 247 | Pages : 12 | Cost : 2/- |


### కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
# పర్యటన

● పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం రేవంత్ ● హకీంపేట్ ఎడ్యుకేషన్ పనులపై ముఖ్యమంత్రి ఆరా

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళు‌్తన్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతోపాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాం?ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. మిగతా2లో...



### విద్యార్థులను తీర్చిదిద్దడంలో
# టీచర్లదే కీలకపాత్ర
### - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4 :** విద్యా ర్థులకు సరైన మార్గనిర్దేశం చేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, మెంటార్‌షిప్ ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారి వ్యక్తిత్వ వికాసానికి బలమైన మిగతా2లో...

## 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ
### - పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం




### కేసీఆర్ చాలా మంచోడు.. హుందాగా
# రిసీవ్ చేసుకునేవారు
### - కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియా డారు. బీఆర్ఎస్ పార్టీలో మిగతా2లో...

### హద్దులు దాటితే ఎవరిపైనైనా
# చర్యలు తప్పవు
### - సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్






## కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం
### - లక్సెంబర్గ్ వెంచర్ డేస్-2026లో కీలకోపన్యాసానికి పిలుపు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదిక నుంచి ఆహ్వానం అందింది. యూరప్‌లో స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్, పెట్టుబడుల రంగాలకు సంబంధించిన ప్రముఖ మిగతా2లో...

### జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం
# విజయవంతం
### జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయ వంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూూా-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది. రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువ జామున 2గంటల 55నిమిషాలకు జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూూా-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల మిగతా2లో...

# ఢిల్లీలో కుండపోత వర్షం

● జలమయమైన విమానాశ్రయం ● విమాన సేవలకు తీవ్ర అంతరాయం




# కొండా సురేఖను తొలగించారు..
### - పొంగులేటి సంగతి ఏమిటి?:
### - బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు



# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

బరువు ఉన్న -05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది. వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన గ్రూపు-జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది. మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు. జీఎస్ ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. దౌలతాబాద్ మండలం గోకఫసల్వాడ్ చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. 430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో

# హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** తెలం గాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగి ంచడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా, పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుం టుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించకపోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు.

ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉం దని, అందుకే క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధా రంగా అధిష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరిం చారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంతర్గత వేదికలు ఉన్నాయని గుర్తుచేశారు.

వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు" అని ఆయన అన్నారు. అయితే, కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంటే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు లభిస్తా యని సూచనప్రాయంగా చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరినీ రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.



# కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం లక్సెంబర్గ్ వెంచర్ డేస్-2026లో కీలకోపన్యాసం చేయాలని నిర్వాహకులు కేటీఆర్‌ను ఆహ్వానించారు. లక్సెంబర్గ్‌లో అక్టోబర్ 14, 15 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమానికి  తరఫున ఆహ్వానం అందింది. ఆసియా, యూరప్ దేశాల్లో పెట్టుబడుల విధానాలు ఎలా భిన్నంగా ఉంటాయి? పెట్టుబడిదారుల రిస్క్ తీసుకునే ధోరణి, స్టార్టప్ వ్యవస్థాపకుల అంచనాలు, పెట్టుబడి అవకాశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం వంటి అంశాలపై ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక సెషన్‌లో కేటీఆర్ మాట్లాడాలని నిర్వాహకులు కోరారు. భారత్‌ను అంతర్జాతీయ పెట్టుబడి, ఆవిష్కరణ వ్యవస్థలతో అనుసంధానించడంలో కేటీఆర్‌కు ఉన్న అనుభవం యూరప్‌లోని పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులకు ఉపయోగపడుతుందని తమ ఆహ్వానంలో నిర్వాహకులు పేర్కొన్నారు. భారత్, ఇతర అంతర్జాతీయ మార్కెట్ల మధ్య పెట్టుబడి సంబంధాలను పెంపొందించడంలో ఆయన దృక్పథం కీలకమని వారు అభిప్రాయపడ్డారు. యూరప్‌లోని ప్రముఖ పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విధాన నిర్ణేతలు పాల్గొనే ఈ కార్యక్రమం స్టార్టప్ ఫైనాన్సింగ్, వ్యాపార వృద్ధిపై ప్రధానంగా దృష్టి సారిస్తుంది. గత ఏడాది జరిగిన లక్సెంబర్గ్ వెంచర్ డేస్‌కు 28 దేశాల నుంచి 3,400 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వారిలో 300 మందికిపైగా పెట్టుబడిదారులు, 110 వెంచర్ క్యాపిటల్ ఫండ్ల ప్రతినిధులు ఉన్నారు  యూరప్‌కు చెందిన పలు ప్రముఖ వెంచర్ క్యాపిటల్ సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

# తెలంగాణలో కొత్తగా చేయూత పింఛన్లు

**• ఈ నెల 15 వరకు దరఖాస్తులు స్వీకరణ**



**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు సమయంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు క్లారిటీ ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుల పరిశీలన సమయంలో మాత్రం కచ్చితంగా సమర్పించాలని సూచించారు. గీత కార్మికులకు ఆబ్కారీశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధ్రువీకరణ పత్రం లేకున్నా ఆధార్, రేషన్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవచ్చు.ఒంటరి మహిళలకు తహసీల్దారు ధ్రువీకరణ పత్రం కావాలి.. దివ్యాంగులకు సదరం, యూడీఐడీ, చేనేత కార్మికులకు సంబంధిత శాఖ ఏడీ ధ్రువీకరణ పత్రం ఉండాలి. దరఖాస్తు సమయంలో ఈ ధ్రువీకరణ పత్రం లేకపోయినా పర్లేదని.. పరిశీలన సమయంలో మాత్రం సమర్పించాలని సూచించారు. గతంలో పింఛన్లు వచ్చి, ఆ తర్వాత ఆయా కారణాలతో ఆగిపోయిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. పరిశీలన సమయంలో మాత్రం ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును కూడా పొడిగించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జులై 31తోనే గడువు ముగిసింది.. కానీ సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు చేయని చాలామంది ఉన్నారు.. వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆగస్టు 9వ తేదీ నుంచి 5 కేటగిరిల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు నిర్వహిస్తారు. రాష్ట్రంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆగస్టు 30 వరకు మొత్తం 4.34 లక్షల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో అత్యధికంగా 2.64 లక్షల మంది వితంతువుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం గడువు పెంచడంతో మరో 50వేలకుపైగా దరఖాస్తులు వస్తాయని అచంనా వేస్తున్నారు,

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్లదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పునాది వేయవచ్చని రాష్ట్రపతి పేర్కొన్నారు. అంకితభావంతో, శ్రద్ధతో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించి, వారిలో స్ఫూర్తిని నింపడంతో పాటు అత్యుత్తమ ప్రతిభను కనబరిచేలా ప్రోత్సహించగలరని ఆమె అన్నారు.ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ జ్ఞానాన్ని నవీకరించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలని, వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని ముర్ము సూచించారు. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు ప్రశ్నించే, విషయాలను లోతుగా తెలుసుకోవాలనే ఆసక్తిని ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని ఆమె చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

# ఢిల్లీలో కుండపోత వర్షం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4** దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# కొండా సురేఖను తొలగించారు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :**తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమె త్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్‌లోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితా లోని పేదల భూ ములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమ స్యలపై ప్రశ్ని స్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవ మానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాం కు లు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

# 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ

**• పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం**

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :**07 నుంచి రాష్ట్ర శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్ననేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష సమావేశం నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 06 న ఎర్రవల్లి నివాసంలో మధ్యాహ్నం 1 గంటకు లంచ్ అనంతరం 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో కూడిన సంయుక్త సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

# కేసీఆర్ చాలా మంచోడు.. హుందాగా రిసీవ్ చేసుకునేవారు

(మొదటి పేజీ తరువాయి)

పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

# జుక్కల్ చౌరస్తా వద్ద బస్సు ప్రమాదం

**జుక్కల్,సెప్టెంబర్ 4 :** జుక్కల్ చౌరస్తాలో వద్ద  బస్సు ప్రమాదానికి గురైతంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందగా, మరో 12 మంది గాయపడ్డారు. ప్రమాద సమా చారం అందుకున్న వెంటనే జుక్కల్ ఎమ్మెల్యే  తోట లక్ష్మీకాంతారావు  బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కున్నారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు బిచ్కుంద ఆసు పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధి కారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

మన సమస్య ప్రజావాణి తెలుగు దిన

శనివారం, సెప్టెంబర్ 05, 2026



## పెన్షన్ సొమ్ముతో పరారైన పెద్దమటపల్లి పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే బాధితులకి న్యాయం చేయాలని డిమాండ్ చేసిన స్థానిక ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ లేనిపక్షంలో బాధితులు అందరిని తీసుకొని వచ్చి ఐటిడిఏ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు



**ప్రజావాణి ప్రతినిధి విఆర్ పురం మండలం సెప్టెంబర్ 4**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ వి ఆర్ పురం మండలం పెద్దమటపల్లి పంచాయతీలో అగ్రి కల్చర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నటు వంటి సిబ్బంది తమ్మాయిపేట గ్రామానికి సంబంధించిన 19 మంది పెన్షన్ సొమ్మును ఒకటో తారీఖున వారితో బయోమెట్రిక్ ద్వారా తంబు వేపించి సొమ్ము ఇవ్వకుండా రెండు రోజుల తర్వాత ఇస్తాను చెప్పి వెళ్లిపోవడం జరిగింది పెన్షన్ బాధితులు నాలుగు రోజులుగా ఎదురుచూస్తున్నప్పటికీ ఇంకా పంపిణీ చేయకపోయేసరికి అనుమానం వచ్చి స్థానిక ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్ దృష్టికి తీసుకురాగా నేరుగా గ్రామాన్ని సందర్శించి పెన్షన్ రాని బాధితులతో మాట్లాడితే అసలు నిజం బయటికి వచ్చింది ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే పెన్షన్ బాధితులకి తిరిగి పెన్షన్ సొమ్ముని ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ పెన్షన్ సొమ్ము మొత్తం కూడా 94వేల రూపాయలుగా తేలిందని అన్నారు ఇటువంటి సంఘటనలు మరొకసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు ఇది ఒకటే కాకుండా చాలా మంది రైతుల దగ్గర సబ్సిడీ ఇంజన్లు ఇప్పిస్తానని ఒక్కొక్కరి వద్ద 10.వేలరూపాయలుతీసుకోవడం జరిగిందని వారికి కూడా తగి న్యాయం చేయాలనేసి ఆయన డిమాండ్ చేశారు ఇటువంటి సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేసి మరొక సారి జరగకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుర్రం బాబురావు సిక్కాల పద్మారావు ముసురు భూపతి పండ సుబ్బారావు ముసుర్ రామారావు బాధితులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# తండ్రిని మందలించాడని కోపం... కొడుకే కడతేర్చిన విషాదం!

- పెనుమూరులో కలకలం రేపిన హత్య కేసు -- నిందితుడు జోకేష్‌రెడ్డి ఏ బాలాజీ అరెస్ట్



**పెనుమూరు(ప్రజావాణి ప్రతినిధి)సెప్టెంబర్ 4** తాగుడు, అప్పుల విషయంలో తండ్రి మందలించాడన్న కోపంతో కన్న తండ్రినే హత్య చేసిన ఘటన పెనుమూరు మండలంలో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసులో నిందితుడిగా పేర్కొన్న *S. జోకేష్‌రెడ్డి ఏ బాలాజీ (38)ను పెనుమూరు పోలీసులు అరెస్టు చేసినట్లు ప్రెస్‌నోట్‌లో తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. పెనుమూరు పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీకి చెందిన జోకేష్‌రెడ్డి ఎల్లంపల్లిలో హిటాచి ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి చూడామణితో వివాహమై 13 సంవత్సరాలు కాగా, కొంతకాలంగా కుటుంబ విభేదాల కారణంగా వేర్వేరుగా ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. 02 సెప్టెంబర్ రాత్రి అసలు వివాదం మొదలైంది. జోకేష్‌రెడ్డి మద్యం సేవించి ఇంట్లో గొడవ చేస్తున్నాడని, బయట అప్పులు కూడా ఉన్నాయని అతని భార్య చూడామణి నిందితుడి తండ్రికి ఫోన్ చేసి చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఇంటికి రావాలని ఆమె కోరగా, తండ్రి మరుసటి రోజు ఉదయం వస్తానని చెప్పినట్లు పేర్కొన్నారు.అయితే, తండ్రి ఉదయం వచ్చి తనను మందలిస్తాడనే భయంతో జోకేష్‌రెడ్డి తీవ్ర ఆగ్రహానికి గురైనట్లు పోలీసుల కథనం. తండ్రిని హత్య చేయాలని ముందుగానే నిర్ణయించుకుని, తన వద్ద ఉన్న కోడి కత్తిని తీసుకుని ద్విచక్రవాహనంపై రాత్రి మాణిక్యరాయునిపల్లి గ్రామంలోని తల్లిదండ్రుల ఇంటికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.అక్కడ తల్లిదండ్రులతో మాట్లాడుతున్న సమయంలో తండ్రి చెంగారెడ్డి.. కుమారుడి తాగుడు, అప్పుల విషయంపై మందలించడంతో వివాదం తలెత్తినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఆగ్రహానికి గురైన జోకేష్‌రెడ్డి, తన తల్లి ఎదుటే తండ్రిపై కత్తితో దాడి చేసి హత్య చేసినట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.కన్న తండ్రినే కడతేర్చిన ఘటనతో కుటుంబ సభ్యులు, స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనపై కేసు నమోదు చేసిన పెనుమూరు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఇస్కాన్ టెంపుల్ లో బల్లా పల్లవి ప్రత్యేక పూజలు





**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 04 ప్రజా వాణి** అనంతపురం నగర సమీపంలో ఉన్న ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని ఆలయంలో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణుడి ఆశీస్సులతో మీ జీవితంలో సుఖశాంతులు , ఆయురారోగ్యాలు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. రాజనీతిలో నేర్పు, ధర్మ పరిరక్షణలో ఓర్పు, దౌత్యంలో చాతుర్యం, స్నేహంలో నిబద్ధత, ఇవన్నీ తన జీవన పాఠాలుగా మార్చి లోకానికి మార్గ దర్శనం చేసిన దేవకి సుతుడు శ్రీ కృష్ణుడు.. ఆయన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ ఆయన ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని చైర్పర్సన్ బల్లా పల్లవి దేవున్ని ప్రార్థించారు.

# శ్రీ కృష్ణాష్టమి మహోత్సవంలో ఎం పి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 4, ప్రజా వాణి** అనంతపురం జిల్లా గుత్తి మండలంలో గుత్తి యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి పండుగ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ శ్రీ కృష్ణాష్టమి మహోత్సవంలో పాల్గొన్నారు. యాదవ సంఘం నాయకులు, కమిటీ సభ్యులు అందించిన తీర్థప్రసాదాలను ఎంపీ అంబికా స్వీకరించారు. అనంతరం గుత్తి యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ చైర్మన్ వెంకట శివుడు యాదవ్ పాల్గొన్నారు.గుత్తి ప్రాంతంలో బీసీలు, యాదవులు అధిక సంఖ్యలో ఉన్న నేపథ్యంలో వారి అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉంది. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు నా ఎంపీ నిధుల నుంచి రూ.50 లక్షలు కేటాయించి, నిర్మాణానికి సహకరిస్తామని తెలియజేశారు.గుత్తి ప్రాంత అభివృద్ధితో పాటు యాదవులు, బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి నా వంతు కృషి సహకారం ఉంటుందని తెలిపారు.శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా గుత్తి యాదవ సోదరులు, సోదరీమణులు, ప్రజలందరికీ హృదయపూర్వక శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో సీఐ కృష్ణయ్య మాజీ మార్కెట్ యార్డ్ శ్రీనివాస్ ఎక్స్-ఎన్‌పీటీసీ నరసింహులు సీనియర్ టీడీపీ నాయకులు ఏకాంతం సినీ రెడ్డి , పల్ల సాంబశివయ్య , 108 శ్రీనివాసులు , ఆర్య కటిక చైర్మన్ హరికృష్ణ , పోస్టల్ శాఖ కృష్ణయ్య రైల్వే సత్యరామ్ , యాదవ సంఘం కమిటీ సభ్యులు కిష్టప్ప, పవన్, శీన, రామచంద్ర, స్థలదాత దడాల నారాయణ తదితరులు, యాదవసంఘం నాయకులు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యానికి నిరసనగా బి ఆర్ ఎస్ వంటా వార్పు

- బి ఆర్ ఎస్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా వంటా వార్పు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన వంటా వార్పు నిరసన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.వంపుగూడ లో నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.మహిళలకు నెలకు 2,500, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ప్రత్యేక పూజల్లో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణతో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి
- ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా పనులు పూర్తి చేయాలి.
- గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి ఘాట్, అభివృద్ధి నిర్మాణ పనులు సిద్ధం చేయాలి.
- అధికారులకు ఆదేశించిన మంత్రి పొంగులేటి





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (04 సెప్టెంబర్ 26):** భద్రాద్రి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శుక్రవారం రోజు తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం, పినపాక, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణలతో కలిసి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేవాలయానికి చేరుకున్నారు. మంత్రి పొంగులేటిని భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్, ఆలయ ఈఓ దామోదర్, తహసీల్దార్ రవి కుమార్, ఆలయ అధికారులు, అర్చకులు,ఘనస్వాగతం పలికారు.వేద పండితులు వేదాశీర్వచనం అందించగా,మంత్రి పొంగులేటి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు. అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించారు.చిత్రకూట మండపం పరిసరాలను, గోశాల ప్రాంతాన్నీ, అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.





అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను, ఆర్కిటెక్చర్లను సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఆదేశించారు. ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలలోపు అన్ని పనులు పూర్తయ్యాలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అదేవిధంగా వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రు. 276 కోట్ల నిధులు ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. దక్షిణాయోధ్యగా పేరు గడించిన భద్రాచలం పుణ్యక్షేత్రం ఆలయ అభివృద్ధికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలలో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట వివిధ శాఖల అధికారులు, ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుపై మద్దూరు పోలీసుల దాడులు

- 9వేల706 రూపాయల విలువ గల మద్యం స్వాధీనం
- విచ్చల విడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు
- మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసిఫ్




**మద్దూరు సెప్టెంబర్4, ప్రజా వాణి,**
మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలోనీ ప్రభుత్వ అనుమతి లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న ఓ బెల్ట్ షాపుపై నమ్మదగిన సమాచారం మేరకు మద్దూరు పోలీసులు గురువారం రాత్రి దాడులు నిర్వహించారు.ఈ సందర్భంగా మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ ఆధ్వర్యంలో కొనసాగిన దాడుల్లో బ్లూ కోడ్స్ పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించగా సదరు బెల్ట్ షాపులో 13.8835లీటర్లు,9వేల7 వందల రూపాయల విలువ కలిగిన వివిధ రకాల బీరుసీసాలు,మద్యం సీసాలు, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ తెలిపారు. చట్ట రీత్యా చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా విచ్చల విడిగా అధిక ధరలకు బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు. తెలంగాణ మద్దూర్ మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులుగా కామిడి శ్రీనివాస్ రెడ్డి
- ప్రధాన కార్యదర్శిగా చల్ల కరుణాకర్



**మద్దూరు సెప్టెంబర్4, ప్రజా వాణి,**ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పి అర్ టి యు టి ఎస్) మద్దూర్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు .నూతన కార్యవర్గ సభ్యులు:అధ్యక్షులుగా కామిడి శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా చల్ల కరుణాకర్,అసోసియేట్ అధ్యక్షులుగా మహమ్మద్ ఇంతియాజ్ మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు, ఎం.రజిత ఉపాధ్యక్షులుగా బి.రమేష్ మహిళా ఉపాధ్యక్షురాలుగా వనజ,కార్యదర్శిగా కొండ వెంకటరాజం మహిళా కార్యదర్శిగా బి.భార్గవి ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాధ్యులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన సంఘ నాయకులకు, ఉపాధ్యాయ మిత్రులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి,అదరాసు శశిధర్ శర్మ స్టేట్ అసోసియేట్ యాస లక్ష్మణ్, మద్దూరు మండల రాష్ట్ర అసోసియేట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి వై, రవి కనక చంద్రారెడ్డి, జిల్లా అసోసియేట్ నవీన్, స్లీవా రెడ్డి, విష్ణు మరియు మండల ప్రాథమిక సభ్యులు పలువురు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

- గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించాలి.
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి:





**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రతినిధి: సెప్టెంబర్ 04 (ప్రజావాణి న్యూస్):** కొంగరకలాన్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ సి నారాయణరెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా సురక్షితంగా ఉత్సవాలు నిర్వహించేలా అన్నిశాఖలు సమన్వయం తో పనిచేయాలని అధికారులకు సూచించారు. సమీకృత జిల్లాకా ర్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అదనపు కలెక్టర్ డా.కె.కిరణ్మయితో కలిసి డీసీపీలు ఆర్డీఓలు మున్సిపల్ కమిషనర్లు పోలీస్ అధికారుల గణేష్ ఉత్సవసమితి ప్రతినిధులు సంబంధిత శాఖలఅధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల14న వి నాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై 24న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాలని ర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించా లని సూచించారు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు గణేష్ శో భాయాత్ర మార్గాల్లో గుంతలు దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని నిమజ్జన ప్రదే శాల్లో క్రేన్లు బారికేడింగ్ వేదికలుమొబైల్ టాయిలెట్లు తదితర ఏర్పాట్లను ముందుగానేపూర్తిచే యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అ న్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు గ్రామీణ ప్రాం తాల్లో ఆర్డీఓలు ఎంపీడీఓలు మున్సిపల్ కమిషనర్లు తహసీల్దార్లు పోలీసు అధికారులు సమన్వ యంతో ప్రతి ఉత్సవ కేంద్రాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాల న్నారు విద్యుత్ సరఫరా ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ వైర్ల కనెక్షన్లు తదితర అంశాలను విద్యుత్ శా ఖ నిపుణుల సహకారంతో తనిఖీ చేయాలని సూచించారు ఉత్సవ మండపాలు విగ్రహాల ఏ ర్పాటు ప్రదేశాలను సురక్షితంగా ఎంపిక చేసి అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని మండపాల నిర్మాణం పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణచర్యలు చేపట్టాలని ఆదేశించారు ఉత్సవాల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండ పాల వద్ద పరిశుభ్రత ఫాగింగ్ పారిశుద్ధ్య చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని సూచించారు విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని నిమజ్జన మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు వంగిన చెట్లు తది తర ప్రమాదకర అంశాలను తొలగించాలని తెలిపారు చెరువుల వద్ద అవసరమైన సంఖ్యలో క్రే న్లు బారికేడింగ్ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ పోలీస్ రెవెన్యూ విద్యుత్ వైద్య ఆర్‌అండ్‌బీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు కంట్రోల్ రూమ్ వేగవంత మైన స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసి ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందిం చేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో ఎలాంటి ప్రమాదాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందు కు కృషి చేయాలని కోరారు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ స మితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలని నిమజ్జన ప్రదేశా ల్లో తగినన్ని క్రేన్లు నిరంతర విద్యుత్ సరఫరా భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు డాక్టర్ కె.కిరణ్మయి జిల్లా రెవెన్యూ అధి కారి శారదాదేవి మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్టేట్ ఎ గ్జి క్యూటివ్ రవీందర్ రెడ్డి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఛైర్మన్ కె.నిరంజన్ సెక్రెటరీ సాయి కిరణ్ చారి వైస్ ప్రెసిడెంట్ టి.ఆనంద్ గౌడ్ ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ మున్సిపల్ కమిషనర్లు పోలీస్ అధికారులు ఆర్‌అండ్‌బీ అధికారులుగణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు సంబంధిత శా ఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేపాల్ విపత్తు బాధితులకు శ్రీరామానుజ సేవా ట్రస్టు అండ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రూ. 10.55 లక్షల విరాళం సేకరణ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత ప్రకృతి విలయంతో తీవ్ర భయానక విపత్తును ఎదుర్కొంటున్న నేపాల్ బాధితుల సహాయార్థం శ్రీరామానుజ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన సహాయ కార్యక్రమానికి దాతలు మానవతా దృక్పథంతో స్పందించారు. ఈ కార్యక్రమానికి ఇప్పటివరకు రూ. 10,55,116/- విరాళంగా జమ అయినట్లు ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. సేకరించిన మొత్తాన్ని చెక్కు రూపంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా, డీఆర్‌డీఓ మాజీ చైర్మన్, ప్రధానమంత్రికి రక్షణ సలహాదారు జి. సతీష్ రెడ్డి కి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ విరాళాన్ని అనంతరం నేపాల్ ప్రధానమంత్రి విపత్తు సహాయ నిధికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రకృతి విపత్తు సమయంలో బాధితుల కోసం స్పందించి, తమ వంతు సహాయాన్ని అందించిన ప్రతి దాతకు శ్రీరామానుజ సేవా ట్రస్టు తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ధనుంజయ శ్రీరామానుజ సేవా ట్రస్టు మాజీ కార్పొరేటర్ లు ప్రభుదాస్ శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంగిడిపల్లి గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన వోడితల ప్రణవ్



**ప్రజావాణి సెప్టెంబర్ 4** కమలాపూర్ మండల్ పంగిడిపల్లి గ్రామం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన వోడితల ప్రణయ్ బాబు పంగిడిపల్లి గ్రామానికి చెందిన భూతాల అరుణ భాయ్ గారికి ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కును ప్రణవ్ బాబు గారు అందజేశారు ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపద సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా ప్రణయ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి గడపకు చేరే వరకు తాము ముందుండి పేద ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ మాట్ల రమేష్ బాలసాని రమేష్ పోడేటి బిక్షపతి గ్రామ కాంగ్రెస్ నాయకులు కనక రత్నం కరట్ల పల్లి సాంబయ్య తిప్పారపు యుగేందర్ అంబిర సాంబయ్య కరట్లపల్లి వసంతారావు అరుణ్ లింగమూర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై బగ్గుమన్న బీ. ఆర్.ఎస్

- కమలాపూర్ లో నిరసన వంటావార్పు కార్యక్రమం





**ప్రజావాణి సెప్టెంబర్ 4** కమలాపూర్ మండల్ కాంగ్రెస్ ప్రభుత్వం పై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి అయిన సందర్భంగా బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు బస్టాండ్ బీ ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం బస్టాండ్ ఆవరణంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని 100 రోజులలో హామీలను అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ నాయకత్వంలో ప్రజల తరఫున రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం తెలిపారు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2500 ఆర్థిక సాయం విద్యార్థులకు ఉచిత స్కూటీలు కల్యాణ లక్ష్మి తులం బంగారం హామీలను అమలు చేయలేదని కౌశిక్ రెడ్డి విమర్శించారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ధాన్యానికి క్వింటాలకు 500 బోనాల యువతకు రెండు లక్షల ఉద్యోగాలు నిరుద్యోగ భృతి వంటి హామీలను కూడా అమలు కాలేదని ఆరోపించారు అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు ఇటీవల పంపిణీ చేసిన ఇళ్లను లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అప్పగించలేదని మౌలిక సదుపాయాలు కల్పించలేదని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు సర్పంచులు రైతులు మహిళలు యువత పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# నిరుపేద కుటుంబానికి ఎల్ ఓ సి అందజేత కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



**మద్దూరు సెప్టెంబర్4,(ప్రజా వాణి)** మండలంలోని కూటిగల్ గ్రామానికి చెందిన గుండారపు సిద్ధమ్మ గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ వెంటనే స్పందించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లకు విషయం తెలుపగా, వెంటనే స్పందించి రెండు లక్షల రూపాయలు ఎల్ ఓ సి మంజూరు చేశారని,ఎల్ ఓసి మంజూరు పత్రాన్ని నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ బాధితురాలి నివాసములో బాధితురాలికి అందజేశారు. ఎల్ ఓసి మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్కు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ లకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కనకదుర్గ ప్రభ బండ్లకు ఘనంగా పూజలు

- వనభోజనాలతో సందడిగా మారిన గరిడేపల్లి
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామస్తులు



**గరిడేపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజావాణి):** గరిడేపల్లి మండల కేంద్రంలో వనభోజనాల సందర్భంగా కనకదుర్గ ప్రభ బండ్లకు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ -- చంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభ బండ్లను పూలమాలలు, మామిడి ఆకులు, వివిధ రకాల రంగురంగుల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు.

కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, సౌభాగ్యం, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రభ బండ్లకు పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు, గ్రామస్తుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల నడుమ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వనభోజనాలతో ఆత్మీయ సందడి

ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఆనందంగా గడిపేందుకు నిర్వహించిన వనభోజన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై వనభోజనాల్లో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, స్నేహభావంతో వనభోజనాలను ఆస్వాదించారు.

గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, కనకదుర్గ అమ్మవారి కృప ఎల్లప్పుడూ గ్రామంపై ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ, చంద్రయ్య గౌడ్‌తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# హుజూర్ నగర్ ఎండీఆర్ హైస్కూల్‌లో ఉచిత నిద్ర, గురక (స్లీప్ అప్నియా) ఆరోగ్య అవగాహన సదస్సు.



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 4 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ స్థానిక ఎం డి ఆర్ హైస్కూల్ ప్రాంగణంలో నిద్రలేమి, గురక మరియు స్లీప్ అప్నియా సమస్యలపై ఉచిత ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు, ఎం డి ఆర్ విద్యా సంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మేరెడ్డి మాట్లాడుతూ నిద్రలో గురక రావడం అనేది సాధారణ విషయంగా భావించి నిర్లక్ష్యం చేయవద్దని, ఇది తీవ్రమైన శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. గురక వ్యాధి నిర్మూలన, ఆధునిక చికిత్సా విధానాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా గురక మరియు నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, సలహాలు అందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని ముఖ్యఅతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ హైస్కూల్ ప్రిన్సిపల్ ఉపేందర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నర్సిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ వెన్నెల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నోటీసులొద్దు... మౌలిక వసతులు కల్పించండి!

- కేసీఆర్‌నగర్ సమస్యలు పరిష్కరించాలని
- ప్రభుత్వంపై ఆదర్శ్‌రెడ్డి డిమాండ్
- అసెంబ్లీలో సమస్యలు ప్రస్తావిస్తానన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి





**పటాన్‌చెరు, సెప్టెంబర్ 4 (ప్రజావాణి):** కొల్లూరు కేసీఆర్‌నగర్ ఫేజ్--1, 2, 3లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు కేసీఆర్‌నగర్ ఫేజ్--2 డబుల్ బెడ్‌రూమ్ మెయిన్‌గేట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నోటీసులు జారీ చేయడం కాకుండా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల ఉపాధికి ఇబ్బంది కలగకుండా 'మా దుకాణాలు మాకే' అనే వారి డిమాండ్‌ను పరిష్కరించాలని కోరారు. కేసీఆర్‌నగర్‌లో పాఠశాల, జూనియర్ కళాశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, 200 పడకల ఆసుపత్రి, రైతుబజార్, బస్ భవన్, స్మశానవాటిక వంటి సదుపాయాలు కల్పించాలని, ఎస్‌టీపీ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్‌నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలపై ఉన్న వాటర్ బిల్లుల భారాన్ని మాఫీ చేయించేందుకు కూడా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ మరింత ఉధృతంగా పోరాడుతుందని ఆదర్శ్‌రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్‌నగర్ ఫేజ్--1, 2, 3 ప్రజలు, చిరు వ్యాపారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సైతో ఇనుగుర్తి మండలం రేషన్ డీలర్ల భేటీ..



**ప్రజావాణి ,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల నూతన ఎస్ఐ పి.నరేష్ ను మండలంలోని వివిధ గ్రామాల చౌక ధరల డిపో డీలర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. మండలంలో శాంతి భద్రత పరిరక్షణలో పోలీస్ శాఖ విధులకు తమ వంతు సహకారం అందిస్తామని డీలర్లు తెలిపారు. ఎస్సై నరేష్ పర్యవేక్షణలో ఇనుగుర్తి మండలం మరింత శాంతియుతంగా, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటు లేకుండా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లుబానోతు రాజు,గబ్బెట సురేష్,ఎనమల్ల భారతి,తమ్మడపెల్లి రాములు,బైరు సావిత్ర వెంకన్న, బానోతు హేమ,చెడుపాక వెంకన్న,జల్లే ప్రవీణ్ పాల్గొన్నారు.

# శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది:మంత్రి పొంగులేటి

- రూ.5 లక్షల ఆర్థిక సాయం.. ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు
- ఆసుపత్రి నిర్లక్ష్యం తేలితే కఠిన చర్యలు.. నిందితులకు చట్టప్రకారం శిక్ష: పొంగులేటి






**ములకలపల్లి, ప్రజావాణి న్యూస్, సెప్టెంబర్04:** అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి ఊకె శిరీష కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది.శిరీష మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.హైదరాబాద్‌లోని ప్రైమ్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్న శిరీష హత్యకు గురై మృతి చెందిన ఘటనపై కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.కుటుంబానికి శాశ్వత భరోసా కల్పించేలా ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పట్టాను అందించారు. అంతేకాకుండా కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**ఆసుపత్రి నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు**

శిరీష మృతి ఘటనలో ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. విచారణలో ఆసుపత్రి నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.శిరీషను హత్య చేసిన నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

- అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం..
- యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకే ఏటీసీ మంజూరు..
- ప్రభుత్వానికి రుణపడి ఉంటాం: లబ్ధిదారు పిచ్చమ్మ





**ప్రజావాణి, ఇనుగుర్తి:** అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఘనత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.మండల కేంద్రం ఇనుగుర్తిలో మండలంలోని అన్ని గ్రామాల కార్డు లబ్ధిదారులకు తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు, చక్కని చుక్క ఎంపీడీవో బండారి పార్థసారథి ఆయా గ్రామాల సర్పంచిల తో కలిసి స్థానిక రైతు వేదికలో సర్పంచి తమ్మడపల్లి కుమార్ అధ్యక్షతన సమావేశంలో ఎమ్మెల్యే స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేసిందని,ఇంకా కార్డులు లేని,కొత్తగా పెళ్లయిన వారికి సైట్ ఓపెన్ చేసి ఉందన్నారు.స్మార్ట్ రేషన్ కార్డులు బహుళ ప్రయోజన కారులుగా పనిచేస్తాయన్నారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలన్నీ కార్డులోనే పొందుపరిచి ఉంటాయన్నారు.సులభంగా రేషన్ సరుకులు పొందడం, నకిలీ కార్డుల నివారణ,1 నేషన్ వన్ రేషన్ కార్డ్ దీంతో దేశంలో ఎక్కడైనా సరుకులు తీసుకోవచ్చని, ఆన్లైన్ సేవల కోసం, ప్రభుత్వ గుర్తింపు కార్డుల కోసం స్మార్ట్ కార్డులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.రాష్ట్రంలో పేదలు తిండి కోసం ఇబ్బంది పడొద్దు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం తీసుకువచ్చారన్నారు. రైతులు సన్నవ డ్లు పండించి మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ పొందాలని ప్రకటించడాన్ని గుర్తు చేశారు.

**యువతకు ఉద్యోగ,ఉపాధి కోసమే ఇనుగుర్తి లో ఏటిసి..**

ఇనుగుర్తి మండల యువత ఉద్యోగ,ఉపాధి కల్పనలో వెనుకబడి ఉండడంతోనే ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి) మంజూరు చేసిందని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. ఒకేచట తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ వంటి సముదాయ కార్యాలయాలు నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోందన్నారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయానికి 2.25 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రహదారులను అద్దంలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 20 శాతం నిధులు విడుదల చేయకపోవడంతో ఈసారి ఇండ్లు కేటాయింపులో కొంతవరకు తగ్గినా వచ్చే విడతలో పెద్ద మొత్తంలో ఇండ్లు కేటాయిస్తామన్నారు.

**సన్న బియ్యం అమ్మినా కొన్నా కఠిన చర్యలు: తహసిల్దార్**

అంతకు ముందు తాసిల్దార్ సుంకరి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం అధిక ధరకు బియ్యం ఖరీదు చేసుకొని ఒక్కో వ్యక్తిగ ఆరు కేజీలు ఇస్తోందని సంబంధిత బియ్యాన్ని ఆయా కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్నబియ్యాన్ని లబ్ధిదారులు అమ్మినా దళారులు కొన్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు బియ్యాన్ని విక్రయించినట్లయితే రేషన్ కార్డులను తొలగిస్తామని చెప్పారు.

**ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..లబ్ధిదారు పిచ్చమ్మ**

గత కొన్నేండ్లుగా పేదలకు రేషన్ కార్డులు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం కూడా ఇస్తోందని రుణపడి ఉంటామని ఇనుగుర్తి గ్రామానికి చెందిన లబ్ధిదారు పడాల పిచ్చమ్మ స్మార్ట్ కార్డుల పంపిణీ లో మాట్లాడుతూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.పది కాలాలపాటు ప్రభుత్వం చల్లగా ఉండాలని ఆకాంక్షించింది. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు తమ్మడపల్లి కుమార్,ముదిరెడ్డి కళావతి శ్రీనివాస్ రెడ్డి,మీటు నాయక్,ఇస్లావత్ నరేష్, చెడుపాక సుజాత యాకయ్య,భూక్య లక్ష్మీ వెంకన్న,దిశ సభ్యులు బాబురావు, ఉపసర్పంచి సత్తూరి యాదగిరి, ఆర్ఐలు బషీర్,మున్వర్, ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, పిఎసిఎస్ డైరెక్టర్ కొట్టం మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, జి పి ఓ లు రేషన్ డీలర్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎస్ పిటియు జర్నలిజం విద్యార్థుల గురుదక్షిణ పుస్తకావిష్కరణ నేడు..




**(ప్రజావాణి) సెప్టెంబర్ 4 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందిన గురుదక్షిణ కవితా సంకలనం పుస్తకావిష్కరణ సభ నేడు జరగనుంది. తెలుగు రాష్ట్రాలకు చెందిన దాదాపు 60 మంది కవులు ఈ కవితా సంకలనంలో భాగస్వాములు అయ్యారు. గురువుల విశిష్టతను తెలియజేస్తూ అద్భుత కవితలను ఆవిష్కరించారు. అంజిబాబు ఫౌండేషన్ సహకారంతో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ బాచుపల్లి క్యాంపస్ లో ఈ పుస్తకావిష్కరణ జరగనుంది. వర్సిటీ వీసీ వెల్దండ నిత్యానందరావు విశిష్ట అతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారు. రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, జర్నలిజం విభాగాధిపతి బిహెచ్. పద్మప్రియ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. కొండూరి కోటిబాబు, నాగుల అంజిబాబు, ఎస్. కళ్యాణ్ దాస్ ఈ కవితా సంకలనానికి సంపాదకులుగా వ్యవహరించారు. పుస్తకావిష్కరణకు ముందు గురుపూజోత్సవం సందర్భంగా జర్నలిజం అధ్యాపకులను విద్యార్థులు ఈ సందర్భంగా సత్కరించనున్నారు.

# పోతుగల్ గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న తండాలో హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు మంజూరు...

- చిన్న తండాలో వాటర్ ట్యాంక్ నుండి మూడవత్ నార్య ఇంటి వరకు...
- మూడవత్ శ్రీనివాస్ ఇంటి వరకు సీసీ రోడ్డు మంజూరు...





**రంగారెడ్డి జిల్లా బ్యూరో. సెప్టెంబర్ 4. ప్రజావాణి.** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామపంచాయతీ పరిధిలోగల చిన్న తండాలో హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో సిసి రోడ్డు మంజూరైనట్లు పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెన నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోతుగల్ గ్రామ గ్రామపంచాయతీ పరిధిలో గల చిన్న తండాలో అభివృద్ధి పనుల్లో భాగంగా సిసి రోడ్డు పనుల నిర్మాణానికి సంబంధించి హెచ్ఎండిఏ అధికారులతో కలిసి శుక్రవారం లోకేషన్ పరిశీలించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంలో హెచ్ఎండిఏ సంస్థ తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నేరెట్ల సావిత్రి మరియు పాలకవర్గం హెచ్ఎంటి అధికారులు రోడ్డు సౌకర్యం కల్పించడం ఎంతో సౌకర్యం అని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల కొరత తీరే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# ఖానాపూర్‌లో ఉర్దూ జర్నలిస్టుల ఐక్యతకు పిలుపు

- తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల జర్నలిస్టుల మహాసభ










**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో/ఖానాపూర్, సెప్టెంబర్ 4:**--తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TUWJF) ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన ఉర్దూ జర్నలిస్టుల మహాసభ ఘనంగా నిర్వహించారు. మూడు జిల్లాల్లోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఉర్దూ జర్నలిస్టులు, ఫెడరేషన్ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రశాంతమైన, స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో ఉర్దూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన సవాళ్లు, మారుతున్న మీడియా రంగ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. సమావేశం ఖురాన్ పఠనం, నాత్‌తో ప్రారంభమైంది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఏ. మాజిద్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్, ఉపాధ్యక్షులు ఎం.ఏ.కే. ఫైసల్, సయ్యద్ షా అజ్మత్ అలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అమ్జద్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖలీల్ ఫర్హాద్, సయ్యద్ వాజిద్ హుస్సేనీ, లయికుద్దీన్, కోశాధికారి ఎం.ఏ. మోహ్సిన్, సలహాదారు సయ్యద్ జైనుల్ ఆబిదీన్ తదితర రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం.ఏ. వసీం ప్రారంభోపన్యాసం చేస్తూ సమావేశం నిర్వహణ ఉద్దేశాలు, ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వివిధ జిల్లాలు, మండలాల నుంచి వచ్చిన జర్నలిస్టులు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు.

**ఉర్దూ జర్నలిస్టులు 'ఉర్దూ యోధులు'**

సమావేశాన్ని విజయవంతం చేసిన నిర్మల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల జర్నలిస్టులకు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఏ. మాజిద్ అభినందనలు తెలిపారు. ఉర్దూ జర్నలిస్టులు చేస్తున్న సేవలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ వారిని లి'ఉర్దూ యోధులు'లిగా అభివర్ణించారు. జర్నలిస్టులు తమ తమ ప్రాంతాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా జర్నలిస్టుల గుర్తింపు మరింత బలపడటంతో పాటు ఉర్దూ జర్నలిజానికి కూడా మరింత స్థిరత్వం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, రాజకీయ నాయకులతో పాటు కొన్నిసార్లు సొంత మీడియా సంస్థల నుంచి కూడా జర్నలిస్టులు వివిధ సవాళ్లను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి సమస్యలను ధైర్యం, పట్టుదల, సంకల్పం, స్పష్టమైన లక్ష్యాలు, సానుకూల దృక్పథంతో అధిగమించాలని సూచించారు.

**డిజిటల్ జర్నలిజంపై దృష్టి**

ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, డిజిటల్ జర్నలిజం ప్రాధాన్యత రోజురోజుకూ పెరుగుతోందని ఎం.ఏ. మాజిద్ అన్నారు. జర్నలిస్టులు తమ పత్రికలు లేదా న్యూస్ చానళ్లతో అనుబంధంగా కొనసాగుతూనే వ్యక్తిగత యూట్యూబ్ ఛానళ్లను కూడా ప్రారంభించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలను ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఉర్దూ జర్నలిస్టులకు సంబంధించిన భూములు, ప్లాట్లు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ స్కీమ్, పిల్లల విద్య, శిక్షణ తరగతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) శిక్షణ, సోషల్ మీడియా, జిల్లా యంత్రాంగంతో సంబంధాలు, న్యాయపరమైన సమస్యలు, బస్ పాస్‌లు తదితర అంశాలపై ఆయన విస్తృతంగా మార్గదర్శనం చేశారు.మారుతున్న మీడియా పరిస్థితులకు అనుగుణంగా జర్నలిస్టులు తమ వృత్తిపరమైన, సాంకేతిక నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని,ప్రజా సమస్యలను సమర్థవంతంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తమ మీడియా వేదికలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.

**సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి**

రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ మాట్లాడుతూ జిల్లా స్థాయి జర్నలిస్టులు ధైర్యం, సంకల్పం, పట్టుదల, స్పష్టమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని అన్నారు. జిల్లా యంత్రాంగంతో స్నేహపూర్వక, సానుకూల సంబంధాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

నిజామాబాద్ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు అష్ఫాక్ అహ్మద్ ఖాన్ అలియాస్ పాపా ఖాన్, ఆదిలాబాద్ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ తౌకల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇజాజ్ అహ్మద్ ఖాన్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్ ఖాన్, ఉపాధ్యక్షులు ఇఫ్తిఖార్ అహ్మద్, మహ్మద్ ముజీబ్ ఉద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖైసర్ మొహియుద్దీన్ తదితరులు మాట్లాడారు. వివిధ జిల్లాల్లో ఉర్దూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వారు వివరించి, వాటి పరిష్కారానికి రాష్ట్ర నాయకత్వం చొరవ తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులు చేసిన సూచనలు, సమస్యలను రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు సానుకూలంగా స్వీకరించి, సాధ్యమైన పరిష్కారాలపై మార్గదర్శనం చేశారు.

**ఘనంగా సన్మానాలు**

సమావేశం ముగింపు సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఏ. మాజిద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అష్ఫాక్ అహ్మద్ ఖాన్, నిజామాబాద్ డీఎంఏసీ సభ్యుడు ఎం.ఏ. మాజిద్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షాహిద్ అహ్మద్ తౌకల్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. వసీం తదితరులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సమావేశం విజయవంతానికి కృషి చేసిన ఖానాపూర్ జర్నలిస్టులు ముజీబుద్దీన్, హాఫిజ్ షేక్ ఖైసర్ అహ్మద్, షేక్ పర్వేజ్, ఖైసర్ మొహియుద్దీన్, మహ్మద్ రఫీ బాబా, ఎం.ఏ. సాజిద్, నాజిముద్దీన్, అలీముద్దీన్, జునైద్ ఖురేషీలను కూడా రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.

**మూడు జిల్లాల నుంచి భారీగా హాజరు**

ముధోల్ నుంచి షఫీయుల్లా ఖాన్ బాబా, అబ్దుల్ ఖాలిక్, మహ్మద్ హైదర్, ఇక్బాల్ అహ్మద్, యాసిన్ బేగ్ పాల్గొన్నారు.

భైంసా నుంచి ఎస్.ఎం. పాషా, సయ్యద్ జావేద్, అజర్ అహ్మద్ ఖాన్, అఫ్రోజ్ ఖాన్ ఆఫ్తాబ్, ఉబైద్ అహ్మద్ సల్మాన్, రెహ్మాన్ ఖాన్, యహ్యా ఖాన్, నదీమ్, మీర్ వారిస్ అలీ హాజరయ్యారు.

నిర్మల్ నుంచి ఇఫ్తిఖార్ అహ్మద్, ఎం.ఏ. రషీద్, మోహ్సిన్ బిన్ మహ్మద్, అమీన్ పటేల్, సయ్యద్ సర్ఫరాజ్, మోహ్సిన్ అహ్మద్ ఖాన్తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ నుంచి మహ్మద్ ఆసిఫుద్దీన్, ఖిజర్ అహ్మద్ యాఫయీ, ఇజాజ్, ఉమైమ్ షరీఫ్, మహ్మద్ షఫీ, అష్ఫాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. గుడిహత్నూర్ నుంచి మూసా, మహ్మద్తో పాటు పలువురు జర్నలిస్టులు హాజరయ్యారు.

చివరగా నిర్మల్ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం.ఏ. వసీం కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి హాజరైన జర్నలిస్టులందరికీ విందు ఏర్పాటు చేశారు. అనంతరం మాట్ పర్యటనతో పాటు వినోద కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో మూడు జిల్లాల ఉర్దూ జర్నలిస్టుల ఐక్యతకు వేదికగా నిలిచిన ఈ మహాసభ విజయవంతంగా ముగిసింది.

# వివేకానందలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- అలరించిన చిన్నారుల రాధకృష్ణ వేషధారణలు.



**కోటగిరి/ప్రజావాణి:**-మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉత్తర కాశీ నుండి మాతాజీ పూర్వజానంద ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులు ధరించిన రాధ శ్రీకృష్ణ,గోపికల ప్రత్యేక వేషధారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో రామ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్,రజిని, నాగశ్రీ,నితిన్ చంద్ర మరియు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సింగరేణికి కౌంటర్ దాఖలుకు 3 వారాల గడువు

- రైతుల భూముల పరిరక్షణకు హైకోర్టులో న్యాయపోరాటం





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 4, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామ రైతుల భూముల అంశంపై తెలంగాణ హైకోర్టులో దాఖలైన డబ్ల్యూ. పి. నెంబర్. 3265/2024 గురువారం న్యాయమూర్తి కె. శరత్ ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. మాజీ జడ్పీటీసీ బోగె సరోజన రాజనర్సుతో పాటు మరో నలుగురు రైతులు ఈ పిటిషన్‌లో పిటిషనర్లుగా ఉన్నారు.

రైతుల భూములను చట్టబద్ధమైన భూసేకరణ ప్రక్రియను పాటించకుండా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను సవాలు చేస్తూ ఈ పిటిషన్ దాఖలైంది. గుంజపడుగు గ్రామంలోని 651 సర్వే నంబర్లకు సంబంధించిన భూముల విషయంలో రైతులు హైకోర్టును ఆశ్రయించారు.ఈ సర్వే నంబర్ల పరిధిలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మ్యాగజిన్ (పేలుడు పదార్థాల నిల్వ/తయారీ కేంద్రం) నిర్మాణం చేపట్టినట్లు పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ నిర్మాణాన్ని సవాలు చేస్తూ రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.విచారణ సందర్భంగా సింగరేణి సంస్థ తరఫున పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు సూచించింది. ఇందుకు మూడు వారాల గడువు ఇచ్చింది. దీంతో తదుపరి విచారణపై రైతుల్లో ఆసక్తి నెలకొంది.

**రైతుల హక్కుల కోసం న్యాయపోరాట**

రైతుల తరఫున హైకోర్టు న్యాయవాది బుద్దార్తి నవీన్ మాట్లాడుతూ.. భూసేకరణలో చట్టపరమైన విధానాలను తప్పనిసరిగా పాటించాలని, రైతుల హక్కులను పరిరక్షించేందుకు న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు. చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా రైతులకు న్యాయం జరిగేలా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

# హామీల కోట.. అమలు ఎక్కడ?

- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ కవిత,మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రభుత్వానికి ప్రశ్నల వర్షం.
- 420 మాటలు.. ఆరు గ్యారంటీలు.. వెయ్యి రోజుల పాలన!
- ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పేదెవరు?
- రైతు చేతిలో యూరియా కోసం ఆరాటం.. కాలువలో నీటి కోసం ఎదురుచూపు..
- మహిళల హామీలు గాలిలో నేనా? విద్యార్థుల జీవోపై ఎందుకీ మౌనం?









**కేసముద్రం సెప్టెంబర్ 4,ప్రజావాణి.**"హామీలు ఇచ్చింది ఎవరు? ఓట్లు అడిగింది ఎవరు? ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది ఎవరు?" -- కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నేతలు సంధించిన ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా గుర్తుచేస్తూ.. 420హామీల్లో ఎన్ని అమలయ్యాయి? ఆరు గ్యారంటీల్లో ప్రజలకు అందిన ప్రయోజనం ఎంత? మహిళలకు హామీ ఇచ్చిన స్కూటీలు ఎక్కడ? తులం బంగారం ఎక్కడ? అంటూ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

**వెయ్యి రోజుల పాలన.. మరి లెక్కల పుస్తకం ఎక్కడ?లి**

వెయ్యి రోజుల పాలన పూర్తయిందని చెబుతున్న ప్రభుత్వం.. ఈ కాలంలో ఏం చేసిందో ప్రజల ముందు పూర్తి లెక్క పెట్టాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు."హామీల పుస్తకం చూపించారు.. ఇప్పుడు అమలు పుస్తకం ఎక్కడ?""ఇంకా 863 రోజులు ఉన్నాయని చెబుతున్నారు..ఆ కాలంలో మిగిలిన హామీలన్నీ ఎలా నెరవేరుస్తారు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

**గ్యారంటీలకు గడువు ఉందా?.. లేక మాటలకే పరిమితమా?**

ఆరు గ్యారంటీలను ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా చూపించారని,అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలు విషయంలో ప్రజలకు పూర్తి స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ నేతలు అన్నారు."గ్యారంటీ అంటే హామీనా? హామీ అంటే అమలే కాదా?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

**మహిళలకు ఇచ్చిన మాటల సంగతేంటి?**

మహిళలకు స్కూటీలు, తులం బంగారం వంటి హామీలను గుర్తుచేస్తూ.."మహిళల ఓట్లు కావాలంటే హామీలు.. అధికారంలోకి వచ్చాక ఆ హామీల జాడే లేకపోవడమేనా?" అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించారు. మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

**రైతుకు యాప్ కాదు.. యూరియా కావాలి!**

యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. కొత్త యాప్ విధానం వల్ల రైతుకు నిజంగా ప్రయోజనం కలుగుతోందా? లేక మరింత ప్రక్రియ పెరిగిందా? అని ప్రశ్నించారు."రైతు పొలంలో ఉన్నాడా? యాప్‌లో ఉన్నాడా? పంటకు కావాల్సింది ఎరువా.. యాప్‌నా?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.

**ఎండిన కాలువలు.. మునిగిన రైతన్న..సాగునీటిపై సర్కార్ నిర్లక్ష్యం!**

మాటల భరోసా.. నీటి కరవు,కాలువల్లో చుక్క నీరు లేదు.. కానీ అధికారంలో ఉన్న ప్రభుత్వం మాత్రం మాటల మూటలు చెప్తోంది" అంటూ బీఆర్ఎస్ నేతలు ధ్వజమెత్తారు. కేవలం 'రైతు భరోసా' ప్రకటనలతో పంటలు పండవని సర్కార్‌ను నిలదీశారు.ఎస్సారెస్పీ కాలువల్లో పూడికలు పనులను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. వర్షాలు పడి వరదలు వచ్చినా, కాలువల దుస్థితి వల్ల ఆ నీరు రైతులకు అందకుండా వృథాగా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సర్కార్ అని చెప్పుకునే ప్రభుత్వం, సాగునీటిపై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

**మంత్రి సురేఖ వివాదం.. అధిష్టానం మౌనం వెనుక రహస్యమేంటి?**

సొంత మంత్రిపైనే వివక్షా?

మంత్రి కొండా సురేఖ చుట్టూ నడుస్తున్న రాజకీయ వివాదాలపై కాంగ్రెస్ హైకమాండ్ మరియు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ తప్పుబట్టింది. ఒక మహిళా మంత్రి విషయంలో ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

**ప్రజా సమస్యలు పక్కనబెట్టి.. వ్యక్తిగత కక్షలా?**

ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, అధికార పార్టీ కేవలం వ్యక్తిగత విమర్శలు, రాజకీయ కక్షసాధింపులకే ప్రాధాన్యత ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**'ఓటుకు నోటు' కేసు.. చట్టం ఎక్కడ మరి ?**

పెద్దన్న పాత్రపై ప్రశ్నలు!అప్పుడు వేరు.. ఇప్పుడు వేరా?: గతంలో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు' కేసును ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అధిష్టానాన్ని గట్టిగా నిలదీశారు. నాటి రాజకీయ పరిణామాలకు, నేటి ప్రభుత్వ పెద్దల తీరుకు ఎందుకు అంత తేడా ఉందని ప్రశ్నించారు.

**చట్టం ముందు సమాధానం దాటవేత ఎందుకు?:**

"చట్టం అందరికీ ఒక్కటే అయినప్పుడు.. ఈ కేసులో రాజకీయ సమాధానాలు ఎందుకు వేరుగా ఉన్నాయి?" అంటూ పదునైన ప్రశ్నలు సంధించారు. ఈ వ్యవహారంలో ఢిల్లీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.

**షాదీ ముబారక్.. పేదల పథకంపై ఎందుకీ గందరగోళం?**

షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన అంశాలపై హైకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించాలని బీఆర్ఎస్ నేతలు కోరారు. పేదల సంక్షేమ పథకాల విషయంలో అయోమయం లేకుండా స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**జీవో 97.. విద్యార్థుల భవిష్యత్తు మాటేమిటి?**

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యను బీఆర్ఎస్ నేతలు మరోసారి తెరపైకి తెచ్చారు. జీవో 97తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేటీఆర్ విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.ఈ ప్రశ్నలకు ప్రభుత్వం ప్రచార సభల్లో కాదు.. ప్రజల మధ్య, క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు."అధికారం అంటే హామీలు చెప్పే వేదిక కాదు.. ఇచ్చిన మాటకు లెక్క చెప్పే బాధ్యత" అని వ్యాఖ్యానిస్తూ.. ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి దేవాలయం వద్ద మొక్కల పంపిణీ





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 4, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద శుక్రవారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక ప్రజలకు, భక్తులకు మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. అలాగే భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, జంభోజు శ్రీమతి, పెంటరి రాజు, స్థానిక ప్రజలు, భక్తులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు!



**కూకట్పల్లి విలేజ్ (ప్రజావాణి) సెప్టెంబర్ 4 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 05/09/2026 ఉదయం 8:30ని కూకట్పల్లి జిల్లా పరిషత్ పాఠశాల లో ఘనంగా నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో పురస్కారాలు అందుకుంటున్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు.పురస్కార గ్రహీతలు:సిహెచ్ రవీంద్ర రాజు ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ ఉపాధ్యాయులు:

ఇ. దామోదర్ రెడ్డి, ఎస్.ఎ. ఇంగ్లీష్, జెడ్.పి.హెచ్.ఎస్. కూకట్పల్లి

కె. వరలక్ష్మి, ఎస్.జి.టి., ఎం.పి.పి.ఎస్. గర్ల్స్, కూకట్పల్లి

డి. రాములు, ఎస్.జి.టి., ఎం.పి.పి.ఎస్. బాయ్స్, కూకట్పల్లి

విద్యార్థులు:గాయత్రి, 10వ తరగతి టాపర్, జెడ్.పి.హెచ్.ఎస్. కూకట్పల్లి

కె. నందిత, 5వ తరగతి, ఎం.పి.పి.ఎస్. గర్ల్స్, కూకట్పల్లి

హెచ్. మీనాక్షి, 5వ తరగతి, ఎం.పి.పి.ఎస్. బాయ్స్, కూకట్పల్లి

ముఖ్య అతిథులు:శ్రీ మాధవరం కృష్ణారావు (కూకట్పల్లి ఎమ్మెల్యే)

కురుమయ్య నవీన్ రావు (ఎమ్మెల్సీ)

శ్రీ జూపల్లి సత్యనారాయణ రావు (మాజీ కార్పొరేటర్)

ప్రత్యేక ఆహ్వానితులు:- సన్మాన గ్రహిత Dr ఆనంద రావు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేస్తారని వారికి పురస్కారాలు అందించడం జరుగుతుంది

ఆహ్వానించేవారు:కార్యక్రమ నిర్వాహకులు, మొలుగు ఆనంద రావు (మాజీ చైర్మన్ రామాలయం

# ఆరు గ్యారంటీలు గాలికి.. 420 హామీలు బోగస్

- కాంగ్రెస్ 1000 రోజుల పాలన దగా.. చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో దద్దరిల్లిన బీఆర్ఎస్ నిరసనలు
- ప్రజలకు ఇచ్చిన హామీలనం తుంగలో తొక్కిన రేవంత్ సర్కార్
- కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారు
- కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయాం -- గిద్దె.రాజేష్





**చిలుకూరు, సెప్టెంబరు 4 (ప్రజావాణి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం చిలుకూరు మండలం బేతవోలులో వృద్ధులు, మహిళలు,దివ్యాంగులతో నిర్వహించిన సదస్సు, వంటా-వార్పు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్, మహిళలకు నెలకు రూ.2,500,కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం,విద్యార్థినులకు స్కూటర్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయలేదన్నారు. సదరం క్యాంపుల నిర్వహణలో నిర్లక్ష్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పెరిగిందని విమర్శించారు.నిత్యావసర వస్తువులు, మందుల ధరలు పెరిగి సామాన్యులపై భారం పడిందన్నారు. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను నిలిపివేశారని ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు బస్సుల సంఖ్య తగ్గడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యుత్ కోతలు,సాగునీటి కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామని మల్లయ్య యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జానకిరామాచారి, మాజీ సర్పంచ్ తాలూరి శ్రీనివాస్,పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్,మాజీ జెడ్పీటీసీ శివాజీ నాయక్,గిద్దె రాజేష్, శ్రీనివాస్,వాసు,వీరయ్య, మైనార్టీ నాయకులు పాషా,షేక్ మీరా ,జిల్లేపల్లి.శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో కృష్ణమయమైన జన్మాష్టమి వేడుకలు

- కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 4:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు.గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కరస్పాండెంట్ రజనీ దేవి విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మ విశిష్టతను వివరించారు. కృష్ణ తత్వం, ఆయన బోధించిన ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను విద్యార్థులు జీవితంలో ఆచరించాలని సూచించారు.ఈ సందర్భంగా 6వ, 7వ, 2వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే 1వ తరగతి విద్యార్థి డి. సాయి శ్రీమాన్ జగన్నాథ స్వామి వేషధారణలో అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాడు.విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం ఆద్యంతం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో ఘనంగా సాగింది. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, శ్రీకృష్ణుని జీవితం, ఆయన బోధనలు మరింతగా పరిచయం అవుతాయని తల్లిదండ్రులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

# మహిళల హామీలన్నీ మాయమేనా..?

- వంటావార్పు, బతుకమ్మతో కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ వినూత్న నిరసన





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సెప్టెంబర్ 04**రూ.2,500 మహాలక్ష్మి ఎక్కడ..? తులం బంగారం ఏమైంది..? పింఛన్లు, విద్యా భరోసా, కేసీఆర్ కిట్లపై ప్రశ్నల వర్షం ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరిస్తోందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పెద్దపల్లిలో వినూత్న నిరసనకు దిగింది. మహిళలతో కలిసి వంటావార్పు నిర్వహిస్తూ, బతుకమ్మ ఆడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేసింది.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హామీల అమలు ఎక్కడంటూ నిలదీత

మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామన్న మహాలక్ష్మి హామీ ఏమైందని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రశ్నించారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇస్తామన్న హామీ ఎక్కడ పోయిందని నిలదీశారు. విద్యార్థులకు హామీ ఇచ్చిన విద్యా భరోసా కార్డులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం గతంలో అమలైన కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొత్త పింఛన్లు ఎప్పుడు..?

వెయ్యి రోజుల పాలనకు చేరువవుతున్నా కొత్త పింఛన్ల మంజూరుపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని దాసరి మనోహర్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో రూ.4 వేల పింఛను, దివ్యాంగులకు రూ.6 వేల పింఛను ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఆ హామీలను విస్మరించిందని ఆరోపించారు.

మహిళలకు రూ.2,500 హామీ అమలు కాకపోవడంతో ఒక్కో మహిళకు రూ.82,500 బకాయి పడిందని, దివ్యాంగులకు రూ.6 వేల పింఛను అమలు చేయకపోవడంతో ఒక్కొక్కరికి రూ.66 వేల బకాయి ఉందని ఆయన ఆరోపించారు.

ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం

"హామీలన్నీ ఎన్నికల వరకేనా..? ప్రజలకు ఇచ్చిన మాటలను ఎప్పుడు నిలబెట్టుకుంటారు?" అంటూ దాసరి మనోహర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, వెన్నం రవీందర్, సలేంద్ర రాములు, అంజయ్య, ముత్యాల రాజయ్య, కోయిల సతీష్, సర్పంచ్ శ్రీకాంత్, చామంతి, మచ్చ అరుణ,యాదగిరి తదితర నాయకులు,కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్‌లు,పార్టీకార్యకర్తలు,మహిళలు,ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- వాడ వాడన ఘనంగా కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు
- హర్షం వ్యక్తం చేసిన అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పుట్టపాక దశరథ్ యాదవ్.





**చిలుకూరు సెప్టెంబర్ 04 (ప్రజావాణి):**శ్రీకృష్ణాష్టమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదని ప్రేమ, ధర్మం, సత్యం మరియు మంచితనం చెడుపై ఎప్పుడూ విజయం సాధిస్తాయని గుర్తుచేసే పవిత్రమైన రోజని అఖిలభారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పుట్టపాక దశరథ్ యాదవ్ పిలుపునిచ్చారు. మన జీవితంలో శ్రీకృష్ణుని బోధనలను ఆచరిస్తూ సత్యమార్గంలో నడవాలని దృఢ సంకల్పంతో,శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు అందరిపై ఉండాలని,శ్రీ కృష్ణాష్టమి హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగలలో ఒకటి. ఈ రోజున శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణ పరమాత్ముడు జన్మించిన సందర్భంగా కృష్ణాష్టమిని జరుపుకుంటారని,దీనిని జన్మాష్టమి, గోకులాష్టమి అని కూడా అంటారని ముఖ్యంగా భగవద్గీత ద్వారా ధర్మం, కర్తవ్యం, ప్రేమ మరియు సత్యంయొక్కగొప్పతనాన్ని ప్రపంచానికి బోధించాడని ఆయన పేర్కొన్నారు.ఫలితం గురించి ఆలోచించకుండా నీ కర్తవ్యాన్ని నీవు చేయాలి అనే సందేశం ప్రతి మనిషికి జీవిత మార్గదర్శకంగా నిలుస్తుందని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘ నాయకులు,కుల పెద్దలు,యువకులు అత్యంత ఉత్సాహంగా ఉట్లు కొట్లే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు...

- పలు రకాల పూలు పండ్లతో శ్రీకృష్ణుడికి అభిషేకాలు.
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు.



**సెప్టెంబర్ 04 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని గంజ్ మార్కెట్ యార్డ్ పొట్టి శ్రీరాములు విగ్రహం పక్కన ఉన్న భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్ పరమహంస ప్రభువు జీ ఆధ్వర్యంలో పట్టణ సుమంగళీ ఫంక్షన్ హాల్ లో కృష్ణాష్టమి వేడుకలను శు క్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి పలు రకాల పండ్లు పూలతో ప్రతి భక్తుని చేతుల మీదుగా అభిషేకాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో చిన్నారులు రాధాకృష్ణులు గా గోపికలుగా వేషధా రణలతో అలంకరించు కొని కార్యక్రమానికి విచ్చేశారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు కృష్ణాష్టమి వేడుకలకు విచ్చేసిన వారిని ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులకు శాలువాలతో సత్కరించే మెమొంటోళ్లను అంద జేశారు. అనంతరం భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్ సభ్యులు నిర్వహించిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి భక్తునికి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భక్తి వేదాంత ఇనిస్టిట్యూట్ సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా భువనగిరి పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మరియు పూరి జగన్నాథం రథయాత్రను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి భువనగిరి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సహకరించి కార్యక్రమాన్ని విజయ వంతం చేసి నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహక అధ్యక్షులు మాధవరెడ్డి , డోగిపర్తి ఓం ప్రకాష్ , గట్టు ప్రకాష్ , పెంట బాలరాజు , బల్ల నందీశ్వర్ , మనోహర్ , నంగునూరి విజయ్ కుమార్ , పప్పా సురేందర్ , జెల్ల అంబరుషి , రాధిక , అరుణ్ జ్యోతి , శ్రీదేవి , నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

- హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**జగిత్యాల స్టాప్ రిపోర్టర్, ఎండపల్లి సెప్టెంబర్ 04 (ప్రజావాణి):**పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం యొక్క ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జీ రెడ్డి మహేందర్ రెడ్డి, బెడ్డల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి శైలేందర్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నైరా కలెక్షన్ ను విడుదల చేసిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్....






**శేరిలింగంపల్లి,సెప్టెంబర్03(మన సమగ్ర ప్రజావాణి):-**ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆభరణాల రిటైలర్ గా ది రెస్పాన్సిబుల్ జ్యువెలర్ గా గుర్తింపు పొందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,ప్రకృతిలోని అత్యంత సహజసిద్ధమైన రత్నాలను తరతరాలు మెచ్చే ఆభరణాలుగా మలిచి 'నైరా' పేరిట తమ కొత్త సహజ రత్నాల ఆభరణాల కలెక్షన్ ను విడుదల చేసింది.ప్రముఖ నటి, మోడల్ శ్రీనిధి శెట్టి ఈ కలెక్షన్ కు ముఖచిత్రంగా వ్యవహరించనున్నారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాలలో నిర్వహిస్తోన్న ఈ బ్రాండ్ యొక్క 'జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్'కి ఈ ఆవిష్కరణ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఈ ఉత్సవంలో భాగంగా వినియోగదారులు రత్నాలు మరియు అన్ కట్ ఆభరణాల తరుగు ఛార్జీలపై 25% వరకు తగ్గింపును పొందవచ్చు. ఈ ఆఫర్ 14 సెప్టెంబర్ 2026 వరకు అందుబాటులో ఉంటుంది.ప్రకృతి ప్రసాదించిన అరుదైన సంపదల శాశ్వత సౌందర్యం నుంచి స్ఫూర్తి పొందిన 'నైరా',సంప్రదాయ చిల్లై, పచ్చి ఆభరణాల తయారీ కళలోని నైపుణ్యాన్ని ఆధునిక రూపంలో ఆవిష్కరిస్తోంది.బంగారంతో రూపొందించి, విలువైన సహజ రత్నాలతో పొదిగిన ఈ కలెక్షన్,శిల్ప రూపాలను మరియు క్లిష్టమైన అంశాలను ఒకచోట చేర్చి సాంప్రదాయ రత్నాల ఆభరణాలకు ఒక సరికొత్త రూపాన్ని అందిస్తుంది.కొత్త తరం వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రూపుదిద్దుకున్న 'నైరా', సహజ రత్నాలతో రూపొందించిన ఆభరణాలను సరికొత్త డిజైన్ శైలిలో పరిచయం చేస్తోంది.ఈ కలెక్షన్‌లోని అద్భుతమైన పనితనం,రత్నాల ప్రత్యేకత, విలక్షణమైన సౌందర్యాన్ని ప్రధానంగా ఆవిష్కరిస్తోంది.సాంప్రదాయ ఆభరణాల తయారీ నైపుణ్యాన్ని,అభివృద్ధి చెందుతున్న డిజైన్ అభిరుచులను, వినియోగదారుల ప్రాధాన్యతలను మేళవించడంపై మలబార్ గోల్డ్ ఒ డైమండ్స్ యొక్క దృష్టిని ఈ కలెక్షన్ ప్రతిబింబిస్తుంది.కొత్తగా విడుదల చేసిన నైరా కలెక్షన్‌తో పాటు,జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారిచే ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన రత్నాలు మరియు అన్ కట్ ఆభరణాల శ్రేణి ద్వారా సహజ రత్నాలను ప్రదర్శిస్తుంది.దీనికి తోడు,ఈ ఫెస్టివల్‌లో వినియోగదారులకు అనుకూలమైన కొనుగోలు అనుభవాలను కల్పిస్తూ, సహజ రత్నాల ఆభరణాల ప్రపంచాన్ని మరింతగా తెలుసుకునే, పరిశీలించే అవకాశాన్ని కల్పిస్తోంది.నైరా కలెక్షన్ ఆవిష్కరణ తో పాటుగా జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్ ప్రారంభంపై మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి.అహ్మద్ మాట్లాడుతూ,రత్నాల ఆభరణాలు ప్రకృతి సౌందర్యాన్ని,హస్తకళా నైపుణ్యాన్ని మరియు ప్రతి కస్టమర్ యొక్క వ్యక్తిత్వాన్ని ఒకచోట చేర్చుతాయి.నైరా ద్వారా సహజ రత్నాలను సరికొత్త డిజైన్ అత్యున్నత పనితనంతో ఆవిష్కరించాలనుకున్నాం.అదే సమయంలో రత్నాభరణాలకు ప్రత్యేక గుర్తింపునిచ్చే కళాత్మకత,సహజ స్వభావాన్ని కాపాడేలా ఈ కలెక్షన్‌ను తీర్చిదిద్దాం.బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపారిగా,నాణ్యత, పారదర్శకత మరియు నమ్మకమైన కొనుగోలు ప్రమాణాలకు భరోసానిచ్చే ఆభరణాలను వినియోగదారులకు అందించడం పైనే మా దృష్టి కొనసాగుతోంది.జెమ్‌స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్' ద్వారా,ఈ ప్రత్యేకమైన శ్రేణిని మరియు 'నైరా' కలెక్షన్‌ను మా కీలక మార్కెట్‌లలోని వినియోగదారులకు మరింత చేరువ చేయాలని కోరుకుంటున్నాము అని అన్నారు.

# పేదల వైద్యానికి అండగా కాంగ్రెస్ పార్టీ

- చిన్నశంకరంపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- పేదల వైద్యానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది -- జిల్లా నాయకుడు రాజిరెడ్డి





కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశ పెట్టడం జరిగిందని, పది సంవత్సరాల లో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కేవలం రెండున్నర సంవత్సరాలలోనే ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఐతీ. హలవత్ మోహన్ నాయక్ జిల్లా నాయకులు రాజిరెడ్డిలు తెలిపారు, చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక గెస్ట్ హౌస్ ఆవరణలో మండలంలోని వివిధ ఆస్పత్రిలో చికిత్సలు పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సుమారు పదకొండు లక్షల రూపాయలు చెక్కులు రావడంతో వాటిని లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాజిరెడ్డి మండల అధ్యక్షులు మోహన్ నాయక్ లు మాట్లాడుతూ పేదవారి సైతం కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేసుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందించడం జరుగుతుందని వివిధ ఆస్పత్రిలో చికిత్సలు పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న మండలంలోని 30 మంది లబ్ధిదారులకు సుమారు 11 లక్షల రూపాయల చెక్కులను ఇప్పించేందుకు కృషిచేసిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధి అనేది కాంగ్రెస్తోనే సాధ్యమైందని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో చిన్న శంకరంపేట మండలానికి ఎన్ని నిధులు కేటాయించా రో తెలపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కేవలం ఒక్క చిన్నశంకరంపేట గ్రామ పంచాయతీకే సుమారు కోటి రూపాయల చిల్లర నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరచుకోవడం జరిగిందని వారు తెలిపారు. అభివృద్ధి అనేది కాంగ్రెస్తోనే సాధ్యం అనే విషయాన్ని తెలుసుకోవాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ల సహకారంతో నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందడం జరిగిందని విద్యా వైద్యానికి ప్రాధాన్యతనిస్తూ పేదల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోహన్ నాయక్, జిల్లా నాయకులు రాజిరెడ్డి, సర్పంచులు పుల్లారావు, ప్రవీణ్ కుమార్, భూమయ్య, మాజీ ఎంపీటీసీ శివకుమార్, నాయకులు నవీన్ కుమార్, రాజాసింగ్, రమేష్ గౌడ్, చిరంజీవి, నారాయణ,అక్బర్, వెంకటేశం, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను విస్మరిస్తున్న విద్యుత్ అధికారులు!

- సమస్యలు పరిష్కరించకుంటే విద్యుత్ కార్యాలయం ముట్టడిస్తాం
- ప్రజల కోసం నిరాహార దీక్షకైనా వెనుకాడం
- కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 4, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ ఆరో వార్డు పరిధిలోని బోయినపేట్ ప్రాంతంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి ఆరోపించారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలపై విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బోయినపేట్‌లో కొత్త ఇళ్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఇళ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, తీగలను తొలగించి నిర్మాణ పనులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

**చిమ్మచీకటిలో రాకపోకలు**

బోయినపేట్‌లోని కొన్ని వాడల్లో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రివేళ ప్రజలు చిమ్మచీకటిలో రాకపోకలు సాగించాల్సి వస్తోందని శ్రీలతక్రాంతి తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు,మహిళలు రాత్రివేళ బయటకు రావడానికి భయపడుతున్నారని అన్నారు. చీకటి కారణంగా విషపూరిత పాములు, ఇతర ప్రమాదకర జీవుల వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.

**విరిగిన స్తంభాలతో ప్రమాదం**

కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు విరిగిపోయి ప్రమాదకరంగా మారాయని, మరికొన్ని చోట్ల పాత ఇనుప స్తంభాలు ఉండటంతో ప్రజలకు ముప్పు పొంచి ఉందని కౌన్సిలర్ పేర్కొన్నారు. వర్షాలు, ఈదురుగాలులు, గాలిదుమారాల సమయంలో బలహీనంగా ఉన్న స్తంభాలు విరిగిపడితే ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

**పాత కట్టపై వెలుతురు కరువు**

బోయినపేట్‌కు వెళ్లే ప్రధాన మార్గమైన పాత కట్టపై విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో రాత్రివేళ రహదారి మొత్తం చీకటిగా మారుతోందని శ్రీలతక్రాంతి తెలిపారు. ఈ మార్గంలో నిత్యం అనేక మంది ప్రజలు ప్రయాణిస్తుంటారని, సరైన వెలుతురు లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రమాదాలు చోటుచేసుకునేలోపు అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు**

బోయినపేట్‌లో విద్యుత్ సమస్యలు ఒక్కరోజులో ఏర్పడినవి కాదని, చాలా కాలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ తెలిపారు. సమస్యలను పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అంశాల్లో ఇకనైనా నిర్లక్ష్యాన్ని వీడి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని కోరారు.

**విద్యుత్ కార్యాలయం ముట్టడిస్తాం**

బోయినపేట్ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని పోతరవేని శ్రీలతక్రాంతి హెచ్చరించారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తామని, అవసరమైతే విద్యుత్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. బోయినపేట్‌లోని అన్ని వాడలను విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యుత్ స్తంభాలు, తీగలు, వీధి దీపాలు, మీటర్ కనెక్షన్లకు సంబంధించిన సమస్యలను గుర్తించి సమగ్రంగా పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు.

# కుబీర్‌లో ఘనంగా కాంగ్రెస్ ప్రజా పాలన 1000 రోజుల వేడుకలు

- సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి





**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో,కుబీర్, సెప్టెంబర్ 4:–** కుబీర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను పురస్కరించుకొని ప్రజా పాలన వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా పాలన కొనసాగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల సుమారు రూ.12,161 కోట్ల మేర ప్రయాణ చార్జీల ఆదా జరిగిందని వివరించారు. రైతుల సంక్షేమం కోసం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించడంతో పాటు రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలివిడతగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 3.38 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, 15.46 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల కోసం అల్పాహారం, పాలు, పోషకాహారం అందించేందుకు రూ.720 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, 7,437 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసిందని విఠల్‌రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కూడా నిధులు అందిస్తోందంటూ బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యల్లో వాస్తవం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో సుమారు రూ.200 కోట్ల నిధులను విడుదల చేసిందని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై కూడా విఠల్‌రెడ్డి మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ పథకాలపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరపు న్యాయవాదులతో మాట్లాడి పేద ప్రజలకు ఈ పథకాల అవసరాన్ని కోర్టుకు వివరించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# నకిలీ అనుమతులతో ఫెర్టిలైజర్ షాప్ దందా: నకిలీ సర్టిఫికెట్లతో ఎరువుల విక్రయాలు... పట్టించుకోని అధికారులు!




**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 04 (ప్రజావాణి):** నకిలీ ధ్రువీకరణ పత్రాలు (సర్టిఫికెట్లు) సృష్టించి అక్రమంగా ఫెర్టిలైజర్ (ఎరువుల) షాప్ నిర్వహిస్తున్న ఒక వ్యాపారి ఉదంతం మండలంలో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, చట్టబద్ధమైన లైసెన్సులు లేకుండా నకిలీ పత్రాల ఆధారంగా ఎరువులు, పురుగుమందుల వ్యాపారం సాగిస్తూ రైతులను నిలువునా మోసం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.అర్హత పత్రాలు లేవు... అక్రమాలు మెండు నిబంధనల ప్రకారం ఎరువుల దుకాణం నిర్వహించాలంటే వ్యవసాయ శాఖ అనుమతులతో పాటు తగిన విద్యార్హత, ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి. కానీ సదరు వ్యాపారి నకిలీ సర్టిఫికెట్లతో షాప్ నడుపుతూ, రైతులకు రశీదులు ఇవ్వకుండా నాసిరకం, నకిలీ ఎరువులను అంటగడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కన్నుమూసిన వ్యవసాయ శాఖ:నకిలీ పత్రాల వ్యవహారంపై స్పష్టమైన సమాచారం ఉన్నప్పటికీ, సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. క్రమం తప్పకుండా తనిఖీలు చేసి లైసెన్సులను పరిశీలించాల్సిన అధికారులే కళ్ళుమూసుకోవడం వల్ల అక్రమార్కుడికి అడ్డూఅదుపు లేకుండా పోతోందని మండల రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. క్రిమినల్ కేసులు నమోదు చేయాలి:నకిలీ ధ్రువీకరణ పత్రాలతో రైతులను మోసం చేస్తూ ఫెర్టిలైజర్ షాప్ నడుపుతున్న సదరు వ్యాపారవేత్తపై తక్షణమే విచారణ జరిపించాలని, సదరు దుకాణాన్ని సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా ఉన్నతాధికారులను మండల ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# 1000 రోజుల పాలనలో సంక్షేమం-అభివృద్ధికి పెద్దపీట...

- కేటీఆర్ ఎన్ని యాత్రలు చేసినా ప్రజలు నమ్మరు.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**సెప్టెంబర్ 04 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను విజయ వంతంగా పూర్తి చేసిందని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకవైపు సంక్షేమం , మరోవైపు అభివృద్ధికి సమ ప్రాధాన్య త ఇస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తూనే ప్రజల అవసరాలకు అను గుణంగా అనేక వినూత్న కార్యక్రమాలను చేపడు తున్నామని , రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడు గులు వేస్తోందన్నారు.రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండ టాన్ని సహించలేక కల్వ కుంట్ల కుటుంబం , బీజేపీ నాయకులు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ కాళ్లలో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీర్ల అయిలయ్య విమర్శించారు. అధికారం కోల్పోయిన అసహనంతో ఉన్న కల్వకుంట్ల కుటుంబం ప్రజలను తప్పు దోవ పట్టించడమే ధ్యేయంగా రాజకీయాలు చేస్తోందన్నారు. మార్చి నుంచి పాదయాత్ర చేస్తా నని కేటీఆర్ నల్గొండలో ప్రకటించారని , కేటీఆర్ పాదయాత్ర చేసి ఆరోగ్యం కాపాడుకోవాలనుకుంటే తమకు ఎలాంటి అభ్యంత రం లేదని , అయితే ఆయన పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసు కోవాలని అన్నారు.బిఆర్ఎస్‌లో హరీష్ రావు ప్రభావం పెరుగుతుండటం తో కేటీఆర్‌లో ఆందోళన మొదలైందని , పార్టీలో హరీష్ రావు పెత్తనం పెరిగి పోతుండటంతో తన రాజ కీయ భవిష్యత్తుపై కేటీఆర్ భయపడుతున్నారని బీర్ల అయిలయ్య అన్నారు. తనను పార్టీ నుంచి హరీష్ రావు బయటకు పంపా రని , భవిష్యత్‌లో కేటీఆర్ ను కూడా బయటకు పంపి పార్టీని తన చేతుల్లోకి తీసుకుంటాడని కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. బావ వెన్నుపోటు పొడుస్తాడన్న భయంతోనే కేటీఆర్ పాద యాత్రకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. పాద యాత్ర చేస్తే పార్టీలో తన ఇమేజ్ పెరిగి తనను నాయకుడిగా గుర్తిస్తారని కేటీఆర్ భావిస్తున్నారని అన్నారు. కేటీఆర్ పాద యాత్ర చేసినా , మోకాళ్ల యాత్ర చేసినా , చివరకు పొర్లు దండాల యాత్ర చేసినా ఫలితం మాత్రం శూన్యమేనని ఎద్దేవా చేశారు. సరుకు లేని నాయకులు ఎన్ని యాత్రలు చేసినా ప్రజల్లో ఆదరణ లభించదని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో పార్టీ ఖాతాలో భారీగా నిధులు ఉన్నాయని , ఆ డబ్బుతో భాజా భజంత్రీలు పెట్టు కుని , పెయిడ్ పింక్ ఆర్టిస్టులతో పాదయాత్ర లు , ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని, కానీ ప్రజలను మాత్రం నమ్మించలేరని బీర్ల అయిలయ్య అన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర చేస్తారని కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కు తున్నారని , ముందుగా మీ అయ్య కేసీఆర్‌ను అసెంబ్లీ సమావేశాలకు రమ్మని చెప్పాలని సూచించారు. ప్రతిపక్ష నేతగా జీతం తీసుకుంటూ ఫామ్‌హౌస్‌లో ఉంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావ డానికి కూడా ఆసక్తి చూపడం లేదని , అసెంబ్లీకి రావడానికి చేతకాని కేసీఆర్ బస్సు యాత్ర చేస్తానంటే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. రైతుల గురించి కేటీఆర్ మాట్లాడటం హాస్యాస్పదం గా ఉందని బీర్ల ఐలయ్య అన్నారు. రైతు అంటే కాంగ్రెస్..కాంగ్రెస్ అంటే రైతు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిందని , రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించామని తెలిపారు.సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించామ ని , వ్యవ సాయానికి ఉచిత విద్యుత్తు అందిస్తూ ఇప్పటి వరకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. 32 నెలల లెక్కల ప్రకారం వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.68 లక్షల కోట్లు ఖర్చు చేశామని , రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ఈ గణాంకాలతోనే స్పష్టమవుతుందని అన్నారు. వరి సాగు , ఉత్పత్తిలో తెలంగాణ పంజాబ్‌ను అధిగమించి దేశంలో నంబర్--1గా నిలిచిందని బీర్ల అయిలయ్య తెలిపారు. గత యాసంగి సీజన్‌లో 8,575 కొనుగోలు కేంద్రాల ద్వారా 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 13.37 లక్షల మంది రైతులకు రూ.18,929 కోట్లు చెల్లించామని చెప్పారు. గత రెండు సీజన్లలో 1.47 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు రూ.35,077 కోట్లు చెల్లించామని తెలి పారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని కార్యక్రమాలు చేపడు తుంటే తామే అన్నీ చేశామని కేటీఆర్ చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని వాతా వరణ శాస్త్రవేత్తలు ముందుగానే స్పష్టం చేశారని బీర్ల అయిలయ్య అన్నారు. వర్షపాతం తక్కువగా ఉండటంతో ఈసారి ప్రాజెక్టులు ఆశించిన స్థాయిలో నిండలేదని , ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని అత్యంత జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. అయితే కేటీఆర్ నీళ్లపై కూడా రాజకీయాలు మొదలు పెట్టారని , సాగర్ ఎడమకాల్వకు నీళ్లు విడుదల చేయాలని రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నీటి లభ్యత , ప్రాజెక్టుల పరిస్థితి , భవిష్యత్ అవసరాలను అంచనా వేసి ఎప్పుడు , ఎలా నీటిని విడుదల చేయాలో ప్రభుత్వానికి పూర్తిగా తెలుసని బీర్ల అయిలయ్య అన్నారు. ప్రస్తుతం ఆరు తడి పంటలు వేసు కోవాలని ప్రభుత్వం ఇప్పటికే రైతులకు సూచించిందని తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి తగిన వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండితే తప్పకుండా సాగు నీటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రైతులు పంటలు వేసుకుని నీళ్లు లేక పంటలు ఎండిపోయి నష్టపోతే,ఆ పరిస్థితిని రాజకీయంగా ఉపయో గించు కోవాలన్నదే కేటీఆర్ ఆలోచనగా కనిపిస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సహకరించాలని , రైతు లను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూడ కూడదన్నారు. రైతులు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని అప్ర మత్తంగా ఉండాలని , కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలు , నీచ రాజ కీయాలను తిప్పికొట్టాలని బీర్ల అయిలయ్య పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు,పేదలు,మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టి లో పెట్టుకొని ముందుకు సాగుతోందని , ప్రజల ఆశీస్సులతో తెలంగాణ ను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రతినిధి: సెప్టెంబర్ 04 (ప్రజావాణి న్యూస్):**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విద్యార్థులు వెధ్నాధన్ ఋుగ్వేద ఆనంద కృష్ణుడు గోపికలుగా షైనీ ఆదిత్రీ వేషధారణలతో అలరించారు గోపికల వేషధారణలతో విద్యార్థులు ఉట్టిలాగుతూ చిన్నికృష్ణులు ఉట్టికొట్టి అలరింపజేశారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల లీడర్ కొర్వి కృష్ణ స్వామి

- ఆ వీరుడు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు,పాత్రికేయుడు,రచయిత, విద్యావేత్త బహుముఖ ప్రజ్ఞాం
- ఆ మహనీయుడి కృషితోనే హైదరాబాద్ మాస్టర్ ప్లాన్..
- ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం..
- కలిసికట్టుగా ముందుకు కదిలి బలపడదాం: నీలం మధు ముదిరాజ్..
- చిట్కుల్ లో ఘనంగా కృష్ణస్వామి జయంతి వేడుకలు





**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 04 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నీలం మధు.హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి ఆయన ముందుచూపుతో చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయింది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి అని, ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని ఆయన బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సతీష్ ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అక్షర గుడిలో.....కృష్ణ లీలల జడ.!

- చిన్నముప్పారంలో కన్నులపండువగా శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు..
- యాజమాన్యం సంస్కృతీ వైభవానికి నీరాజనాలు.





**కేసముద్రం సెప్టెంబర్ 4,ప్రజావాణి.**ఆ చిరునవ్వుల్లో నవనీత చోరుడి ముగ్ధ మోహన రూపం.. ఆ బుడిబుడి అడుగుల్లో యశోద బాలకృష్ణుడి మువ్వల సవ్వడి! స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. పాఠశాల ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో, పిల్లల కేరింతలతో సాక్షాత్తు ఆ నందగోకులాన్ని తలపించింది.

రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారుల మురిపాలు.

వేడుకల్లో భాగంగా విద్యార్థులు ధరించిన రాధాకృష్ణుల సాంప్రదాయ దుస్తులు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. తలపై నెమలి పింఛాలు, చేతిలో పిల్లనగ్రోవులు, రంగురంగుల పట్టు వస్త్రాల అలంకరణతో చిన్నారులు సాక్షాత్తు ఆ కృష్ణ పరమాత్ముడి రూపాలను సాకారం చేశారు. బుజ్జి కృష్ణుల ఆటపాటలు,ముగ్ధమనోహర హావభావాలు వీక్షకులను కట్టిపడేశాయితమ పిల్లలను అంతటి దైవిక రూపాల్లో చూసుకున్న తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు. పాఠశాల యాజ మాన్యం విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీస్తూ, ప్రతి బిడ్డనూ ఎంతో ఆప్యాయంగా వేడుకల్లో భాగస్వాములను చేసిన తీరును తల్లిదండ్రులు మనస్ఫూర్తిగా అభినందించారు. తమ పిల్లలు కేవలం చదువులోనే కాకుండా ఇలాంటి సాంస్కృతిక వేదికలపై మెరవడం గర్వంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

సంస్కారానికి నిలువెత్తు అద్దం.. 'శ్రీ సాయి' యాజమాన్యం.

నేటి ఆధునిక కాలంలో కేవలం మార్కుల వేటకే పరిమితం కాకుండా, బాల్యంలోనే భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను మరియు నైతిక విలువలను విద్యార్థుల మనసుల్లో నాటుతున్న శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి.విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తూ, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఈ విద్యాసంస్థ ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోందని స్థానికులు కొనియాడారు.పాఠశాల కరస్పాండెంట్ కాలేరు శ్రీను, ప్రధానోపాధ్యాయులు ఉమ్మగాని హరిప్రసాద్ సంయుక్తంగా మాట్లాడుతూ.. అక్షరజ్ఞానంతో పాటు సంస్కారవంతమైన విద్యను అందించడమే తమ ప్రథమ కర్తవ్యమని చాటిచెప్పారు.ఈ సంబరాలను ఒక విద్యా యజ్ఞంలా భావించి విజయవంతం చేయడంలో ఉపాధ్యాయ బృందం నరేష్, మహేందర్, సత్యనారాయణ, సురేష్, అక్బర్, ప్రభాకర్, యాకంబ్రం, మరియు ఉపాధ్యాయునిలు జ్యోతి, సంధ్యారాణి, సరిత, భవాని, రమ, సుస్మిత, రహిమ, సావిత్రి, రమ్య, సమత చూపిన చొరవ, అంకితభావం అభినందనీయం. వీరి సమన్వయం వేడుకలను మరింత శోభాయమానంగా మార్చింది.

# కల్లూర్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కోటగిరి/ప్రజావాణి:–** పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శ్రీరామ గణేష్ మండలి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.పండుగ ను పురస్కరించుకుని గ్రామంలో భక్తిశ్రద్ధలు,ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిశాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు రాధాకృష్ణుల వేష ధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు.చిన్నారి కృష్ణులు, రాధల ముద్దులొలికే అభినయాలు గ్రామస్థులను అలరించాయి.అనంతరం నిర్వహించిన సాంప్రదాయ ఉట్టి కొట్టే కార్య క్రమం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.యువకులు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టడానికి పోటీపడ టంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్య క్రమంలో శ్రీరామ గణేష్ మండలి సభ్యులు,గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

- మదన వేణుగోపాలుడికి పద్మావతి అమ్మవారికి నవ కలుశ పంచామృతా భిషేకాలు.
- అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం.
- మాడవీధులలో శేష వాహనంపై ఊరేగిన శ్రీకృష్ణుడు.
- కార్య సిద్ధి హను మంతుడి ముందు ఉట్ల పండుగ.
- భక్తుల నడుమ కోలాహలంగా కృష్ణాష్టమి వేడుకలు.







**సెప్టెంబర్ 04 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం రోజు శ్రీ కృష్ణ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం ఆలయంలోని దశ భుజ శ్రీ మదన వేణుగోపాల స్వామికి పద్మావతి అమ్మవారికి నవ కలశ పూర్వక పంచామృ తాభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు దంపతులు మానేపల్లి గోపికృష్ణ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారిని పట్టు చీరతో దివ్యాభరణా లతో పుష్ప మాలికలతో అలంకరించి అష్టలక్ష్మి మంటపంలో కొలువు దీర్చారు. అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హోవనం నిర్వహించారు.

ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి అర్చకులు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల దివ్య కరములచే అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులు ఆనంద పరవశు లైనారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3,000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం శ్రీ కృష్ణుల వారిని ప్రత్యేకంగా అలంకరించి శేష వాహనం మీద తిరువీధి ఉత్సవం నిర్వహించారు.అనంతరం శ్రీ కృష్ణుల వారిని దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. కార్య సిద్ధి హనుమంతుల వారి సన్నిధి ముందు ఉట్ల పండుగ కోలాహలంగా, భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించ బడింది. సాయంత్రం 7:30 నిమిషాలకు శ్రీ పద్మావతి అమ్మవారి కి విశేషంగా సహస్ర కుంకుమార్చన సేవను అర్చక స్వాములు నిర్వహించారు. ఈరోజు స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నట్లు ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్ మానేపల్లి గోపికృష్ణ , ఆలయ ప్రధానార్చకులు తెలిపారు.

# తండా బిడ్డ ప్రతిభ - ఉస్మానియాలో ఎంబీబీఎస్ సీటు

- నీట్ లో 499 మార్కులు - ఎస్టీలో 35వ ర్యాంక్



**రాయికల్; సెప్టెంబర్ 04 (ప్రజావాణి):**రాయికల్ మండలంలోని ఒడ్డెలింగాపూర్ లోక్య నాయక్ తండాకు చెందిన విద్యార్థిని భూక్యా అక్షర ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. దీంతో లోక్య నాయక్ తండాలో పండుగ వాతావరణం నెలకొంది.గిరిజన ప్రాంతానికి చెందిన ఈ విద్యార్థిని చిన్ననాటి నుంచే డాక్టర్ కావాలనే లక్ష్యంతో నిరంతరం శ్రమించి ఈ గొప్ప ఘనతను సాధించింది. ఇటీవల విడుదలైన నీట్–2026 కౌన్సెలింగ్ ఫలితాల్లో హైదరాబాద్ లోని ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలో వైద్య విద్య ఎంబీబీఎస్ సీటు కైవసం చేసుకుంది.నీట్ పరీక్షలో 499 మార్కులు సాధించి ఎస్టీ కేటగిరీలో 35వ ర్యాంకు, జనరల్ కేటగిరీలో 1157 ర్యాంకు సాధించింది. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు మానస ఉన్నత పాఠశాలలో చదివి 10/10 జీపీఏ, ఇంటర్మీడియట్ లో 975 మార్కులు సాధించి చిన్నప్పటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తోంది.ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న తల్లిదండ్రులు రతిలాల్, రాజేశ్వరి తమ కుమార్తె చిన్ననాటి కల నెరవేరి ఉస్మానియా మెడికల్ కాలేజీలో సీటు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.తండా నుంచి వెళ్లి రాష్ట్రంలోనే అత్యుత్తమ మెడికల్ కాలేజీలో సీటు సాధించినందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, రాయికల్ మండల గిరిజన గ్రామాల సర్పంచులు మంక్యా నాయక్ తండా సర్పంచ్ తిరుపతి నాయక్, చింతలూరు సర్పంచ్ వనిత-రమేష్, వస్తాపూర్ సర్పంచ్ తిరుపతి నాయక్, అల్యా నాయక్ తండా సర్పంచ్ జ్యోతి-సంతోష్, గ్రామస్తులు, బంధుమిత్రులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అటకెక్కిన ఆరు గ్యారెంటీలు...ఎగవేసిన హామీలు...

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్

● కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా



**బెజ్జంకి, సెప్టెంబర్ 4 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎలకంటి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పీఏసీఎస్ చైర్మన్ ఒగ్గు దామోదర్ పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ధైర్యంగా ఉండాలని సూచించారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, గుండారం గ్రామ అధ్యక్షులు అమరాజు ప్రశాంత్, పుల్ల పోచయ్య, ఎలుకంటి శ్రీనివాస్ రెడ్డి, కోరుకొప్పుల సంపత్, పరశురామ్, రావుల నర్సయ్య, బెజ్జంకి గ్రామ అధ్యక్షులు కత్తి రమేష్, జెల్ల ప్రభాకర్, ఇష్కిల్ల ఐలయ్య, ఐలేని మహేందర్ రెడ్డి, పూరమ నారాయణ రెడ్డి, బోనగం రమేష్, సంగ రమేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 1000 రోజుల ప్రజాపాలన తెలంగాణ ప్రజలందరికీ నూతన దశ. షాబాద్ కాంగ్రెస్ పార్టీ నూతనమండల అధ్యక్షులు గుడిపల్లి పెంటారెడ్డి వెల్లడి.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో. సెప్టెంబర్ 4. ప్రజావాణి.** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన వెయ్యి రోజుల ప్రజాపాలన లో తెలంగాణ సంక్షేమం సామాజిక న్యాయం మౌలిక వసతులు. మరియు అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం చేసిందన్నారు. శుక్రవారం ప్రజావాణి రంగారెడ్డి జిల్లా బ్యూరోతో పాలుపంచుకొని షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపల్లి పెంటారెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రధాన కార్యక్రమాలు. రాజీవ్ గాంధీ ఆరోగ్యశ్రీ ద్వారా రూ 10 లక్షల వరకు వైద్య సాయం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు .ప్రయాణం. గృహజ్యోతి. ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. రెండు లక్షల వరకు రైతులకు రుణమాఫీ. రైతు భరోసా. ద్వారా రైతులకు ఆర్థిక సహాయం కులగనల ద్వారా సామాజిక న్యాయానికి బలమైన అడుగు. రూ 500 కే ఎల్పీజీ సిలిండర్. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు. కొత్త రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి చర్యలు. హెచ్ఎం ఏ విధానంలో రహదారుల నిర్మాణం. అభివృద్ధి రేడియల్ రోడ్ల నిర్మాణం ద్వారా హైదరాబాద్ చుట్టుపక్కల కనెక్టివిటీ మెరుగుదల. రింగ్ రోడ్డు కోసం భూసేకరణ. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియకు చర్యలు. మెట్రో రైల్ విస్తరణ పనులకు వేగవంతముతో ముందంజలో ఉందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంపై మిగిల్చిన భారీ ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ ఇన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వం సామర్థ్యానికి నిదర్శనం అన్నారు. ఇదే సమయంలో ధరణి కాళేశ్వరం విద్యుత్ కొనుగోలు. తదితర అంశాల్లో టిఆర్ఎస్ పాలనపై వచ్చిన అవినీతి అవకతవకల ఆరోపణలకు ఆ పార్టీ నాయకుల సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రచారాలు కాదు ప్రజల జీవితాల్లో కనిపిస్తున్న మారుపే ప్రజాపాలనకు అసలైన నిదర్శనం రైతులు మహిళలు పేదలు యువతతో పాటు తెలంగాణ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపల్లి పెంటారెడ్డి వివరించారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి...

● భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చరిలో మృతదేహం.
● ఆచూకీ తెలిసినవారు ఇంచార్జ్ జే. కృష్ణారావు 9848222169 సంప్రదించగలరు.ం



**సెప్టెంబర్ 04 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** శుక్రవారం 4వ తేదీన తెల్లవారుజామున అందాజా రెండు గంటలకు ముందు సికింద్రాబాద్ వైపు నుండి కాజీపేట వైపు వెళ్ళు దక్షిణ ఎక్స్ ప్రెస్ 12721 కు భువనగిరి వంగపల్లి రైల్వే స్టేషన్ల మధ్యన గల కిలోమీటర్ నెంబర్ 245/38-32 ల వద్ద గుర్తుతెలియని యువకుడు వయసు అందాల (25) ఎత్తు అందాజ 5'4" అడుగులు, గల యువకుడు రైలు పట్టాలు దాడుతుండగా దక్షిణ ఎక్స్ ప్రెస్ ను ఢీకొని మరణించినాడు. మృతుడు నలుపు రంగు ప్యాంటు , కాఫీ కలర్ షర్టు ధరించి ఉన్నాడు , చామన చాయ రంగు, నల్లని తల వెంట్రుకలు , నలుపు గడ్డం కలదు , ఇట్టి మృతదేహాన్ని భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చి నందు భద్రపరచడ మైనది. కేసు సంఖ్య 95/26 ఖ/హ 194 దీమీూా నందు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేయడ మైనది. మృతుడి ఆచూకీ తెలిసినవారు ప్రభుత్వ రైల్వే పోలీస్ భువనగిరి ఇంచార్జ్ జే. కృష్ణారావు 9848222169 కి సమాచారం తెలుపగలరు.

## భిక్కనూర్ సిద్దార్థ విద్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు







**భిక్కనూరు, సెప్టెంబర్ 04 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టడం, రాధాకృష్ణులు వెన్న తింటూ గోపికలతో సందడి చేయడం, నృత్య ప్రదర్శనలు వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాలీయ మర్దణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్ని కృష్ణుడు వెన్న దొంగిలించడం, అత్తా కోడళ్ల మధ్య సరదా గొడవలు, యశోదమ్మను ఆటపట్టించడం తదితర సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు వేషధారణతో చక్కగా ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బండి సుధాకర్, ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలపై అవగాహన కల్పించడంతో పాటు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రోత్సహించేందుకు సిద్ధార్థ విద్యాలయ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పాఠశాల పోషకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అటకెక్కిన ఆరు గ్యారెంటీలు...ఎగవేసిన హామీలు...

● కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు: మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి







**మేడిపల్లి సెప్టెంబర్ 04( మన ప్రజావాణి)** 420 హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఒక్కో హామీని ఒక్కోసారి మరిచిపోయి ప్రజలను నిలువునా మోసం చేస్తోందని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు,పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలను ఎండగడుతూ వంట--వార్పు,నిరసన కార్యక్రమాలు,సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మహిళల ఓట్ల కోసం హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను చెత్తబుట్టలో వేసిందని జక్క వెంకట్ రెడ్డి మండిపడ్డారు.

**మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

ప్రతి మహిళకు నెలకు 2,500 ఆర్థిక సాయం ఏమైంది? కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం హామీ ఎక్కడ? దివ్యాంగులకు 6000 పింఛన్ ఎక్కడ?మహిళలకు స్కూటీలు ఇస్తామన్న హామీ ఏమైంది?మహిళల సంక్షేమంపై ఇచ్చిన మిగతా హామీల పరిస్థితి ఏమిటి?ఎన్నికల ముందు చెప్పిన మాటలకు.. అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు పొంతన ఎక్కడ?అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు.ఓట్ల కోసం హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చాక మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది.

కానీ తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు.ప్రతి హామీని గుర్తు పెట్టుకున్నారు.ప్రతి వైఫల్యాన్ని లెక్కపెడుతున్నారు.వెయ్యి రోజుల పాలనకు ప్రజలే సరైన తీర్పు ఇస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనను ప్రతి ఇంటికీ,ప్రతి వీధికీ తీసుకెళ్లి ప్రజలకు వాస్తవాలను వివరించడంతో పాటు.. ప్రభుత్వ వైఫల్యాలపై మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని జక్క వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి,కౌడే పోచయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్,ఆకుల మధుకర్,శ్యామల శ్రీనివాస్,యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు,కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్,జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాధం, శశిధర్ రెడ్డి,అశోక్,సతీష్, కిరణ్ నాయక్,పాశం నరేందర్ రెడ్డి,సోమేశ్, అక్షిత్,వెంకట్,నారాయణ రెడ్డి,అమర్ పటేల్,ప్రవీణ్ రెడ్డి,తిరుమలేష్,మధు,జమీర్,కిరణ్ గౌడ్,వారికల శ్రీనివాస్, చిరంజీవి,రమేష్, కైసర్,అనిల్,శ్రీనివాస్, సరస్వతి,కళ్యాణి, లావణ్య,రాజేశ్వరి,లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు డబ్బులతో బోర్డు తిప్పేసిన ఓ ప్రిన్సిపాల్....?

■ సుమారు 40 మంది నుండి వసూళ్లు....!
■ తల్లిదండ్రులతో అనారోగ్యమంటూ సమాధానం...?
■ జమ కానీ 7 లక్షల రూపాయలు...?
■ లబోదిబో మంటున్న తల్లిదండ్రులు...?
■ అసలే లక్షకు పైగా ఫీజు భారంతో తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు...?
■ తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే.. విచారణ చేసి చర్యలు తీసుకుంటాం...
■ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి రవి బాబు వివరణ







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జిల్లాలో అన్ని విద్యాసంస్థల కంటే మెరుగైన విద్య అందిస్తామంటూ కార్పొరేట్ ప్రకటనలు గుప్పించి క్షేత్రస్థాయిలో పల్లెటూర్లు పట్నాలు అనే తేడా లేకుండా ఆ కళాశాల యాజమాన్యం క్యాంపులు నిర్వహించి పోటీ పరీక్షల్లో వచ్చిన ర్యాంకులను ప్రచారంలో విచ్చలవిడిగా వాడుకోని అడ్మిషన్లు పొందిన జిల్లా కేంద్రానికి చెందిన ఓ కార్పొరేట్ విద్యాసంస్థ లో ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న సదరు వ్యక్తి సుమారు 7 లక్షల రూపాయలను 40 మంది నుండి వసూలు చేసి స్వాహా చేసినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మన ప్రజావాణి సేకరించిన సమాచారం మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అనుమతి ప్రకారం ఐదు క్యాంపస్లలో విద్యను అందిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలో పనిచేసే ప్రిన్సిపాల్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ సమీపంలోని క్యాంపస్ లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు హాస్టల్ మరియు కాలేజీ ఫీజుల నిమిత్తం చెల్లించిన నగదుకు రసీదులు ఇవ్వకుండా ఉండటంతో కాలేజీ యాజమాన్యం నుండి ఇటీవల తల్లిదండ్రులకు ఫీజుల గురించి సమాచారం వచ్చినట్లు తెలిసింది. ఈ విషయంపై తల్లిదండ్రులు విద్యార్థులను ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో స్పందించిన విద్యార్థులు ఓ ప్రిన్సిపాల్ కు చెల్లించినట్లు ఎవరికీ రసీదులు ఇవ్వలేదని రెండు రోజుల్లో ఇస్తామంటూ ఇప్పటికీ నెల రోజులు గడిచిందని తెలిసింది. కాగా సదరు కార్పొరేట్ ప్రిన్సిపల్ విధుల నుండి తప్పుకున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. కాగా ఈ విషయంపై తల్లిదండ్రులు పలుమార్లు ఫోన్ సంభాషణ చేయగా సోమవారం చెల్లిస్తా మంగళవారం చెల్లిస్తా అంటూ వాయిదాలు పెట్టుకున్నట్లు తెలిసింది. మరో కొంతమందికి అనారోగ్యంతో హాస్పిటల్ లో ఉన్నట్లు చెబుతున్నట్లు తెలిసింది. ఈ విషయంపై తల్లిదండ్రులు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ విద్య పేరుతో లక్షకు పైగా వసూలు చేస్తున్న యాజమాన్యం వలన ఒక వైపున తల్లిదండ్రులు ఇబ్బందులు మోయలేని భారం పడుతుందని మధనపడుతుండగా సదరు మాజీ ప్రిన్సిపల్ వ్యవహారం చర్చనీయాంశంగా మారడంతో తల్లిదండ్రులు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా సదరు మాజీ ప్రిన్సిపాల్ సెల్ ఫోన్ ను స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులోకి రావట్లేదని సమాచారం.ఈ విషయంపై మన ప్రజావాణి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబును వివరణ కోరగా ఆయన స్పందిస్తూ తన దృష్టికి రాలేదని తల్లిదండ్రులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని పత్రికా పరంగా సమస్యను తెలియజేశారు కదా సంస్థ కరస్పాండెంట్లతో మాట్లాడి వివరాలు సేకరిస్తారని విచారణ చేస్తానని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత కార్పొరేట్ యాజమాన్యం స్పందించి విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళనను పరిగణలోకి తీసుకోని చెల్లించిన నగదును సంబంధిత ఫీజులలో చేసే విధంగా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.




పూర్తి వివరాలతో పాటు మరికొన్ని సమగ్ర అంశాలతో రేపటి కథనం... 2లో వేచి చూడండి...!

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన చారుగుండ్ల రాజశేఖర్ సేవలు..

● అనన్యసామాన్యం5 లక్షల మంది విద్యార్థులకు మానసిక వ్యక్తిత్వ వికాస పాఠాలు..
● 45 సార్లు రక్తదానం చేసిన ప్రాణదాతపేద విద్యార్థుల కోసం 'విజయీభవ ప్రతిభ అవార్డులు..
● 'ప్రభుత్వ విద్యా అధ్యయన డెలిగేట్‌గా జపాన్ పర్యటన



**కోదాడ, సెప్టెంబర్ 04/ప్రజావాణి** ఉపాధ్యాయ వృత్తికే అంకితమై ఒకపక్క ఉపాధ్యాయులుగా అక్షర సేద్యం చేస్తూ, మరోపక్క విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడుతున్న చారుగుండ్ల రాజశేఖర్ సేవలు అత్యంత అభినందనీయులని పలువురు విద్యావేత్తలు కొనియాడారు. కేవలం పాఠశాల బోధనకే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేస్తున్న కృషి ఆదర్శనీయంగా నిలిచింది.లక్షలాది మందికి మార్గదర్శనం: రాజశేఖర్ ఇప్పటివరకు దాదాపు 5 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా వ్యక్తిత్వ వికాస పాఠాలు (Personality Development Classes) బోధించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. విద్యార్థుల మానసిక ఎదుగుదలకు నిరంతరం దోహదపడుతున్నారు. కేవలం విద్యా బోధనతోనే ఆగకుండా, ప్రాణాపాయంలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఏకంగా 45 సార్లు రక్తదానం చేసి సమాజం పట్ల తనకున్న బాధ్యతను చాటుకున్నారు.విజయీభవ అవార్డులతో ప్రోత్సాహం:ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ఉన్నత చదువుల వైపు నడిపించడమే ధ్యేయంగా ఆయన 2010 వ సంవత్సరం నుండి "విజయీభవ ప్రతిభ అవార్డుల" పేరిట పదో తరగతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఇప్పటివరకు వెయ్యి మందికి పైగా విద్యార్థులను ఈ అవార్డులతో సత్కరించి అండగా నిలిచారు.ప్రభుత్వ గుర్తింపు.. జపాన్ పర్యటన:ఆయన విద్యా, సామాజిక రంగాల్లో అందిస్తున్న నిరంతర సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం.. ఇటీవల జపాన్ దేశంలోని విద్యా పరిస్థితులు, అక్కడి విద్యా విధానాలను అధ్యయనం చేయడానికి ప్రభుత్వ డెలిగేట్‌గా జపాన్ దేశానికి పంపించింది. గతంలో ఆయన సేవలకు గానూ జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పలు ఉత్తమ ఉపాధ్యాయ మరియు సేవా పురస్కారాలు లభించాయి. వృత్తిని, ప్రవృత్తిని సమన్వయం చేసుకుంటూ సమాజ హితం కోసం పాటుపడుతున్న చారుగుండ్ల రాజశేఖర్‌ను స్థానిక ప్రజలు, విద్యాశాఖ అధికారులు అభినందించారు.

# రైతన్నల గుండెల్లో 'భూ' సంతోషం!

- మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మురళి నాయక్, కలెక్టర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం.
- మాట నిలబెట్టుకున్న ప్రజాప్రతినిధులు.. అండగా నిలిచిన అధికారులు.
- నారాయణపురంలో ఘనంగా సన్మాన సభ.. పోటెత్తిన రైతాంగం.





**కేసముద్రం సెప్టెంబర్ 04,ప్రజావాణి.**ఏళ్ల తరబడి వేధించిన భూ సమస్యలు ఎట్టకేలకు కొలిక్కి రావడంతో ఆ రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. రైతు పక్షపాత ప్రభుత్వం అంటే మాటల్లో కాదు చేతల్లో అని నిరూపిస్తూ, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అహర్నిశలు శ్రమించి తమ భూ సమస్యలను పరిష్కరించడం పట్ల నారాయణపురం గ్రామ రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేసింది. శుక్రవారం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

**కష్టానికి తగ్గ ప్రతిఫలం.. అధికారులకు జేజేలు!**

నారాయణపురం పరిధిలోని పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వీరికి తోడుగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మరియు రెవిన్యూ బృందం క్షేత్రస్థాయిలో పడిన కష్టం ఈరోజు వందలాది రైతు కుటుంబాల్లో వెలుగులు నింపింది. ఈ సందర్భంగా రైతులంతా ఏకమై మంత్రి పొంగులేటి, వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, కలెక్టర్ స్నేహ శబరిష్ చిత్రపటాలకు విడివిడిగా క్షీరాభిషేకం చేసి తమ కృతజ్ఞత చాటుకున్నారు.

**భుజాలపై మోసి.. ఘన సన్మానం.**

నారాయణపురం గ్రామంలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతుల పక్షాన నిలబడి, అటు అధికారులకు ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అహర్నిశలు కృషి చేసిన మాజీ ఎంపీటీసీ దారావత్ రవి నాయక్ కు రైతన్నలు బ్రహ్మరథం పట్టారు. నారాయణపురం స్టేజ్ నుండి స్థానిక బొడ్రాయి కేంద్రం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రవి నాయక్ ను భుజాలపై ఊరేగిస్తూ రైతులు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సభలో రవి నాయక్ తో పాటు, గ్రామాభివృద్ధికి తోడ్పడిన మాజీ సర్పంచ్ పందుల లక్ష్మిపతిని గ్రామస్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ..మా భూ సమస్యలు తీరవని ఎంతో ఆందోళన చెందాం. కానీ రవి నాయక్ ఇచ్చిన మాట నెరవేర్చి, అధికారుల చుట్టూ తిరిగి మా సమస్యను పరిష్కరించారు. అధికారులు,ప్రజాప్రతినిధుల సంకల్పం వల్లే ఈరోజు మా కుటుంబాల్లో వెలుగులు నిండాయి అని హర్షం వ్యక్తం చేశారు. ఈ మహత్తర కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలిమినేటి రవీందర్, గ్రామ పెద్దలు మిర్యాల నర్సింహా రెడ్డి, మణికంటి చుక్కారెడ్డి, కరివేదుల నరసింహారెడ్డి, ఎడవెల్లి వెంకట్ రెడ్డి, సొంటిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, గుగులోత్ లచ్చు, వీరన్న, భీమా, భీక్య, లక్పతి, మాత్రు, బాల చందర్, భాస్కర్, బోడ, భాష, రమేష్, శ్రీను, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు రైతులు పాల్గొన్నారు.

# సవ్యసమాజం తలదించుకునేలా.. శిరీష హత్య...

- నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటాం.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ములకలపల్లి మండలంలో మృతురాలు తల్లి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి
- రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్స్, ఐదు లక్షల చెక్కు అందజేత





**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (04 సెప్టెంబర్ 26):** నిరుపేద గిరిజన కుటుంబ నేపథ్యం నుంచి హైదరాబాద్ లో స్టాఫ్ నర్స్ గా పనిచేసేందుకు ములకలపల్లి మండలం నుంచి వెళ్లిన ఊకే శిరీషను హత్య చేసి, అనంతరం లైంగిక దాడి చేసిన మానవ మృగానికి చట్ట ప్రకారం కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం రోజు ములకలపల్లి మండలంలోని మృతురాలి స్వగ్రామం చౌటిగూడెం గ్రామానికి వెళ్లి, శిరీష కుటుంబ సభ్యులను పరామర్శించి, సవ్యసమాజం తలదించుకునేలా శిరీష హత్య జరగడం దారుణమని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. మానవ మృగం చేతిలో గిరిజన యువతి శిరీష హత్య కావడం దారుణమైన సంఘటనని అన్నారు. భద్రాచలం ఐటిడిఏ పరిధిలో గతంలో నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొని ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా ఉపాధి పొంది కుటుంబానికి అండగా నిలిచేందుకు హైదరాబాద్ వెళ్లిన శిరీష, ఆమె మృతి ఆ కుటుంబానికి తీరనిలోటని తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలి తల్లి, అన్న, వదిన, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తీరని నష్టం కుటుంబానికి జరిగిందని, సవ్యసమాజం తలదించుకునేలా శిరీష హత్య జరిగిందని, నిందితుడికి కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తప్పక న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటానని, రాష్ట్ర ప్రభుత్వం తరపున మీ కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్స్, రు.5 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఐటీడీఏ పీవో రాహుల్, హౌసింగ్ పీడీ సవయ్ రామ్ లతో సమక్షంలో మృతురాలి కుటుంబ సభ్యులను అందజేసి పరామర్శించారు.అనంతరం హైదరాబాదులో శిరీష హత్య జరిగిన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీపీతో మృతురాలి ఇంట్లో నుంచి కుటుంబ సభ్యుల ముందు ఫోన్ లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. నర్సింగ్ విద్యార్థి శిరీష హత్య జరిగిన వసతి గృహాన్ని తక్షణమే తనిఖీలు చేపట్టి ఆసుపత్రికి అనుసంధానమైన వసతి గృహంలో రక్షణ చర్యలు పై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైతే ఆ ఆసుపత్రిని సీజ్ చేసేలా చర్యలు చేపడతామని, హత్యకు కారకుడైన నిందితుడిపై ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఎఫ్ఐఆర్ లో ఆసుపత్రి, వసతి గృహాల సంబంధించిన వారిని ఎందుకు చేర్చలేదని అడిషనల్ గా ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యి శిరీష కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి విలేఖరులతో అన్నారు. మృతురాలి తల్లి ఆవేదనకు, ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేకపోయానని, ఆ తల్లి మనోవేదనకు నా మనసు కలత చెందిందని మంత్రి పొంగులేటి అన్నారు. మంత్రి పొంగులేటితో పాటు కొత్తగూడెం ఆర్డీవో మధు, ములకలపల్లి తాహాసిల్దార్ స్వాతి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల పేరుతో అక్రమాలకు పాల్పడితే సహించం

- అంబేద్కర్ భవనం స్థలం లీజు పేరుతో రూ.30 లక్షల వసూళ్ల ఆరోపణలు
- ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 4** గోదావరిఖనిలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం పేరును అడ్డుపెట్టుకొని కొందరు వ్యక్తులు అక్రమాలకు పాల్పడుతున్నారని మహనీయులు ఆశయ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆరోపించారు.శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బొంకూరి మధు అనే వ్యక్తి స్థానిక మార్వాడీ వ్యాపారి ఆనంద్ లావోటీ నుంచి రూ. 30 లక్షలు వసూలు చేసి, అంబేద్కర్ భవనం స్థలాన్ని అక్రమంగా లీజుకు ఇచ్చారని ఆరోపించారు.గతంలో ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్‌లో విచారణ జరిగిన సందర్భంగా, తాను తీసుకున్న డబ్బులను ఐదు రోజుల్లో తిరిగి చెల్లిస్తానని మధు స్వయంగా అంగీకరించినట్లు కైలాసం తెలిపారు. అయితే అనంతరం మాట మార్చి పోలీస్ కమిషనర్, సీఐలతో పాటు తమపైనే న్యాయవాది ద్వారా నోటీసులు పంపించడం ఆయన వైఖరికి నిదర్శనమని విమర్శించారు.మరోవైపు, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న లింగమల్ల శంకరయ్య ఒక సొసైటీని ఏర్పాటు చేసి తోటి ఉపాధ్యాయుల నుంచి బలవంతంగా వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చందాలు ఇవ్వడానికి నిరాకరించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు.అంబేద్కర్ సిద్ధాంతాలు, సంఘాల ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ పలువురు ఉన్నతాధికారులపై ఆరోపణలు చేయడంతో పాటు, వివిధ కార్యక్రమాల పేరిట ప్రజల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ. 350 చొప్పున వసూలు చేస్తున్నారని కైలాసం ఆరోపించారు. ఇలాంటి వ్యవహారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.ఈ భూ వ్యవహారాలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తక్షణమే స్పందించి ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లీజు పేరుతో తీసుకున్నట్లు ఆరోపిస్తున్న రూ. 30 లక్షలను రికవరీ చేసి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో సెప్టెంబర్ 7 నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందజేసి జిల్లా వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో మహనీయులు ఆశయ సంఘం పట్టణ అధ్యక్షులు కండే కరుణాకర్, కుక్క రవి, తేరి బాలకృష్ణ, గుడివేల రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా దినోత్సవానికి సాటా ఆహ్వానం





**రాయికల్, సెప్టెంబర్ 04 (ప్రజావాణి):**సౌదీ అరేబియాలో ఈ నెల 18న రియాద్ లో నిర్వహించనున్న తెలుగు భాషా దినోత్సవ వేడుకలకు హాజరు కావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ ప్రతినిధి బృందం ఆహ్వానించింది.శుక్రవారం హైదరాబాద్ లో మంత్రి, ఎమ్మెల్యేను కలిసిన సాటా ప్రతినిధి బృందం ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ సందర్భంగా సౌదీ అరేబియాలో సాటా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల గురించి, అక్కడ తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, తెలుగు సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు చేస్తున్న నిరంతర కృషిని మంత్రికి వివరించారు.విదేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రజలు తమ మాతృభాష, సంస్కృతిని కాపాడేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.ఈ సమావేశంలో సాటా తరఫున ప్రతినిధులు మహేష్ కె.పి, భాస్కర్ రెడ్డి వొంటెల, పవన్ కుమార్ పి, గణపతి రెడ్డి, జవ్వాజి మల్లేశం, నాజియా మిరజ, శికంధర్ పాల్గొన్నారు.సాటా వ్యవస్థాపకులు మల్లేశన్, వివిధ ప్రాంతాల అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ, శార్వాణి విద్యాధరాణి, తేజ పల్లెం, పామిరెడ్డి రామిరెడ్డి, కోర్ టీమ్ సభ్యులు మంత్రికి, ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తల్లికి తలకొరివి పెట్టిన తనయ..



**ప్రజావాణి,ఇనుగుర్తి:**తల్లి వృద్ధాప్యంతో కన్నుమూయగా ఆమె తనయ (కూతురు) తలకొరివి పెట్టిన ఘటన ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాయిని సాయమ్మ వృద్ధాప్యంతో చనిపోగా ఆమె కూతురు చిర్రబోయిన రామ తార తల్లి దహన సంస్కార క్రతవుల కోసం పాడె ముందు నడిచింది. ఉబికి వచ్చిన కన్నీళ్ళతో వెక్కివెక్కి బోరున విలపిస్తూ తల్లి చితి చుట్టూ తిరిగి నిప్పంటించింది. కాగా సాయమ్మ కు తలకొరివి పెట్టి పున్నామ నరకాలనుంచి విముక్తి కల్పించే కుమారుడు నాయిని(తుత్తుర) ఐలయ్య ఉండగా గత సంవత్సరం ప్రమాదవశాత్తు ఆసుపత్రి బిల్డింగ్ పై నుంచి పడి కన్నుమూశాడు. దీంతో స్వర్గీయ సాయమ్మకు కూతురు తలకొరివి పెట్టాల్సి వచ్చింది. బంధువులు గ్రామస్తులు మృతురాలి కుమారుడైన స్వర్గీయ ఐలయ్యను గుర్తు చేసుకుంటూ తల్లికి కూతురు తలకొరివి పెట్టే పరిస్థితి వచ్చిందని కంటతడి పెట్టారు.

# జంగంపల్లిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**భిక్కనూర్ సెప్టెంబర్ 04 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి జన్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాణి వాసు యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు గోపాల్ యాదవ్, సంఘ సభ్యులు రమేష్, సిద్ధ రాములు, స్వామితో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు.

**కూకట్పల్లి విలేజ్ లో రాధమ్మ వేడుకల్లో చిన్నారి వేషధారణలు ఎంతో ముద్దుగా, విశేషంగా ఆకట్టుకుంటాయి. పండుగ రోజున చిన్న ఆడపిల్లలను "రాధమ్మ" (రాధారాణి) లా అలంకరించడం మన సాంప్రదాయంలో ఒక అందమైన ఆచారం.**





**కూకట్పల్లి విలేజ్ ప్రజావాణి సెప్టెంబర్ 4 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.**కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులకు గోపిక వేషధారణ వేయించడం ఒక అందమైన సంప్రదాయం. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన ఇండ్లలో, పాఠశాలల్లో చిన్నారి ఆడపిల్లలను రాధమ్మలా, గోపికల్లా ముస్తాబు చేసి మురిసిపోతుంటారు.ఓణీ (దుపట్టా): తలపై నుండి ఓణీని ముసుగులాగా లేదా పక్కకు అందంగా సర్దుకుంటారు.కృష్ణాష్టమి పండుగ రోజున అమ్మాయిలు కూడా రాధమ్మలా లేదా కృష్ణుడిలా అలంకరించుకుని వేడుకల్లో పాల్గొంటారు.రాధమ్మ అలంకరణ: అమ్మాయిలకు లంగాణీ (పట్టులంగా), నగలు, చేతులకు గాజులు, తలలో పూలు పెట్టి, నుదుటన బొట్టు పెట్టి అందంగా రాధమ్మలా అలంకరిస్తారు.కృష్ణుడి అలంకరణ: కావాలనుకుంటే అమ్మాయిలను కూడా కృష్ణుడిలా (పంచె కట్టి, చేతిలో పిల్లనగ్రోవి, తలపై నెమలి పించం పెట్టి) అలంకరించవచ్చు.

# నల్లాల ప్రతాపరెడ్డికి వయోవృద్ధుల సంఘం నివాళి



**చెన్నారావుపేట సెప్టెంబర్ 04 ప్రజావాణి** చెన్నారావుపేట గ్రామానికి చెందిన మండల వయోవృద్ధుల సంక్షేమ సంఘం సభ్యుడు నల్లాల ప్రతాపరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతికి సంఘం నాయకులు, సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. సంఘ అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, కంది గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతాపరెడ్డి నివాసానికి వెళ్లిన సభ్యులు ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన సేవలను సంఘ సభ్యులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య కవి, వరంగంటి మల్లయ్య, కంది నారాయణరెడ్డి, అడప సత్తయ్య, తోట ఆనందం, గట్ల కృష్ణయ్య, సిద్ధ కుమారస్వామి, బిక్షపతి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 1000 రోజులు గడిచినా ప్రజల కష్టాలు తీరలేదు

- రామంతాపూర్ లో బి ఆర్ ఎస్ వంటా వార్పు
- బి ఆర్ ఎస్ పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మా రెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** రామంతాపూర్ లో నిర్వహించిన వంట వార్పు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్‌రాగిడి లక్ష్మా రెడ్డి 1000 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన 1000 రోజులు గడిచినా ప్రజల కష్టాలు తీరలేదు వంటింటి మంటలు ఆరిపోతున్నాయా ఇంట్లో వంట చేసుకునే పరిస్థితులు లేక రోడ్డుపై వంట చేసుకునే దుస్థితి ఎందుకు వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయి ప్రజలకు ఇచ్చిన మాటలు ఎక్కడ ధరల భారం, నిరుద్యోగం, ప్రజా సమస్యలకు పరిష్కారం ఎక్కడ 1000 రోజుల పాలనపై ప్రజల ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి ప్రజల కోసం ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిద్దాం

## గురువులకు ఘనత - జిల్లా ఉత్తమ పురస్కారాలకు రాయికల్ ఉపాధ్యాయులు

- ఐదుగురు ఉపాధ్యాయుల ఎంపిక - మండలంలో హర్షాతిరేకం







**రాయికల్, సెప్టెంబర్ 04 (ప్రజావాణి):**విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న రాయికల్ మండల ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం దక్కింది. జగిత్యాల జిల్లా విద్యాశాఖ తరపున ప్రదానం చేయనున్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు రాయికల్ మండలం నుండి ఏకంగా ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపిక కావడం మండల విద్యా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది.ఈ ఏడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు జె. వసంతరావు,ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు గాజెంగి రాజేశం,ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య,రాజనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గాజుల కిరణ్ కుమార్, అలాగే ప్రాథమిక స్థాయి విద్యలో ప్రత్యేకంగా అమలు చేస్తున్న మూల అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానంలో విశేష కృషి చేసిన ఉత్తమ ఉపాధ్యాయునిగా బెజ్జంకి హరికృష్ణ ఎంపికయ్యారు.నిరంతరం విద్యార్థుల అభ్యున్నతి కోసం పాటుపడుతూ,పాఠశాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వీరిని జిల్లా స్థాయి పురస్కారానికి ఎంపిక చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ నాయకులు పొన్నం రమేష్, కన్నవేని మల్లారెడ్డి, గంగరాజం,సతీష్ తదితరులు పురస్కార గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సేవలు మిగతా ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**రాయికల్ :సెప్టెంబర్ 04 (ప్రజావాణి)** రాయికల్ మండలం చింతలూరు గ్రామంలోని శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేక పూజలు పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం బాలబాలికలు శ్రీకృష్ణ, గోపిక ల వేషధారణలో ఉట్లు కొట్టె వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ వనిత రమేష్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ మక్కల సాయికుమార్, ఉప సర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ వోరుగంటి మోహన్ రావు, గ్రామ నాయకులు, వోరుగంటి భూమా రావు, వెంకటేశ్వరరావు, అజయ్, రాజు, సుధాకర్, రవీందర్, వార్డు సభ్యులు నర్సయ్య,గంగాధర్, సత్యం,నర్సయ్య, సురేష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## హామీలు అమలు కావాలే.. లేదంట్టే కుర్చీ, దింపుడు పక్క

- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 04:**నంచర్లలో జన జాతర పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,తెలంగాణ ప్రజల సొమ్ము,ఢిల్లీకి,అన్నదమ్ముల గాళ్ళల్లో గల గల.వృద్ధులకు 4,000/-వితంతువులకు 6,000/-,మహిళలకు 2,500/-ఇచ్చిన హామీ ప్రకారం ఇవ్వాల్సినా హామీలను వెంటనే విడుదల చేయాలి.మహిళ విద్యార్థులకు స్కూటీలు ఇవ్వాల్సిందే,లేదంట్టే గద్దె దింపుడు ఖాయం.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలను కోటీశ్వరులను చేస్తా అని చెప్పి, మహిళలను నట్టేట ముంచేసింది అని,పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు.మహిళలకు 2,500/-,కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది అని,తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్ పిలుపు మేరకు,నంచర్ల చౌరస్తాలో భారీ నిరసన కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు,ప్రజల పక్షణ బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తాం అని,ఎన్ని కేసులు పెట్టిన, ప్రజల కోసం పోరాటానికి సిద్ధం అని తెలిపిన కొప్పుల మహేష్ రెడ్డి,ఇంట్లో ఎంత మంది వృద్ధులు ఉంటే,అంత మందికి పెన్షన్ అని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఎటు పోయిండు.ఆడ బిడ్డకు 2,500/- మహాలక్ష్మి పథకం ఎటు పోయింది రేవంత్ రెడ్డి.ఆడ బిడ్డా పుడితే కెసిఆర్ కిట్టు ఎటు పోయింది, 13,000/-రూ ఎటు పోయినాయి. ఢిల్లీకి పోతున్నాయా రేవంత్ రెడ్డి.ప్రజా పాలనా పేరుతో,రాష్ట్రన్ని దోచుకోవడం తప్ప, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఆలోచన లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి అని మహేష్ రెడ్డి తెలిపారు.

## పోషకాహారంతోనే తల్లీబిడ్డలకు ఆరోగ్యం

- పాండ్య తండాలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 04 ప్రజావాణి** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అంగన్వాడీ టీచర్ రాణి సూచించారు. మండలంలోని తిమ్మరాయిని పహాడ్ సెక్టార్ పరిధి పాండ్య తండా అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు తదితర పోషకాహార పదార్థాలను ప్రదర్శించి వాటిలో ఉండే విటమిన్లు, ఖనిజ లవణాలు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్ల ప్రాధాన్యతను వివరించారు. గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. నవజాత శిశువుల ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, రమ, ఉమ, గ్రామ సర్పంచ్ భూక్య మహబూబ్‌సింగ్ రాథోడ్, గర్భిణీలు మౌనిక, అనూష, మహిళలు బుజ్జి, కమల, కళ్యాణి, గ్రామ కార్యదర్శి ప్రియాంక, అమృతండ పాఠశాల ఉపాధ్యాయులు బానోతు వెంకన్న, భూక్య రాజు, చల్ల విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ నామస్మరణతో మార్మోగిన కేసముద్రం.!

- కన్నుల పండువగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు.
- ఉట్టి కొట్టు.. జారుడు స్తంభంతో యువత సందడి.




**కేసముద్రం, సెప్టెంబర్ 4, ప్రజావాణి.**కృష్ణ నామస్మరణ.. భక్తుల సందడి.. యువత ఉత్సాహం.. జారుడు స్తంభం వద్ద కేరింతలు.. ఇలా కేసముద్రం స్టేషన్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తి, ఆనందోత్సాహాల మధ్య కన్నుల పండువగా జరిగాయి.యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వేడుకలకు భక్తులు, యాదవ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.స్థానిక శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని కొలిచారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన జారుడు స్తంభం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువత ఉత్సాహంగా పాల్గొనడంతో పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.కార్యక్రమాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా అల్లం వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు ధర్మం, ప్రేమ, జ్ఞానానికి ప్రతీక అని అన్నారు. అధర్మాన్ని ఎదుర్కొని ప్రజలను రక్షించిన శ్రీకృష్ణుడి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. మనిషి ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించాలని, కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడి బోధనలు తెలియజేస్తాయని పేర్కొన్నారు.శ్రీకృష్ణుడు కేవలం ఆరాధ్య దైవం మాత్రమే కాదని.. గొప్ప గురువు, ఆప్త స్నేహితుడు, మానవ జీవితానికి మార్గదర్శి అని అన్నారు. ఆయన చూపిన ధర్మమార్గంలో నడుస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దన్నసరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అల్లం రమా నాగేశ్వర్‌రావు, ఎస్సై క్రాంతి కిరణ్,సారగొల్ల సంగె రాజ్‌కుమార్, మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు, అల్లం శ్రీకాంత్, నర్సింగం వెంకటేశ్వర్లు, తోడేటి వెంకటేశ్వర్లు, అల్లం నిరంజన్, కోడి సాయి, తోడేటి నరేష్, ఏలుగు కార్తీక్ యాదవ్, సంగె కిరణ్, ఐరోండ్ల మధు, గణేష్, హరి, శివ, నర్సింగం విష్ణువర్ధన్, ప్రణయ్‌కుమార్, రోహిత్, నాలి శివ, చిలుకూరి నందన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం

- కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్




**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, సెప్టెంబర్ 4:** సమాజంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించి, మండలంలోని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, పెన్షన్స్, రైతు భరోసా, పారిశ్రామిక విధానం, విద్య, వైద్యానికి ఇస్తున్న ప్రాధాన్యత ఏ రాష్ట్రంలో కూడా లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా పని చేస్తుందన్నారు. ప్రతి పక్షాల అనవసర మాటలు పట్టించుకునే స్థాయిలో కాంగ్రెస్ నాయకత్వం లేదన్నారు. ప్రజా పాలనకు మేము కట్టుబడి ఉన్నామని వివరించారు. మాకు ప్రజల దీవెనేలే ముఖ్యమని, ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్ని నిధులు అయినా కేటాయించి అభివృద్ధి చేస్తారని వివరించారు. అంతకుముందు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు,రియల్ ఎస్టేట్ వ్యాపారి నరేందుల సతీష్, మూల కిషన్ గౌడ్ కుటుంబాల నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకుముందు సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ పలు రకాల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం చందారంలో మాజీ ఏంపీపీ అన్నం మంగ చిన్నన్న,తాజా మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య కుటుంబాలను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన జగన్ మోహన్ రావు,కౌన్సిలర్లు రాయలింగు, రాజేంద్ర ప్రసాద్,బిరుదుల సత్యనారాయణ,గుల్లకోట సర్పంచ్ దేవమ్మ భీమయ్య, ఉప సర్పంచ్ భూపెల్లి మల్లేష్,నాయకులు పెరుగు తిరుపతి,మినుముల శాంతి కుమార్,రంజిత్ సింగ్,అమీర్,గౌస్,రషీద్,తొగరు రాజు,దమ్మ సునీల్,దండేపల్లి మాజీ ఏంపీపీ గడ్డం శ్రీనివాస్,వైస్ ఏంపీపీ ఆకుల రాజేందర్,కొండ నరేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట మహిళా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాలు కుంకుమ పూజలు




**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట సెప్టెంబర్ 4 ::-**లక్షెట్టిపేట మహిళా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు లక్షెట్టిపేట పట్టణంలోని బీట్ బజార్ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర వేడుకల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్షెట్టిపేట పట్టణ మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు నరేందుల సాహితీ మాట్లాడుతూ ప్రతి ఏటా వాసవి మాత ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకుంటున్నామని, ఈ ఏడాది కూడా మహిళలందరి సహకారంతో వేడుకలను ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. హిందూ ధర్మంలో అమ్మవారికి చేసే కుంకుమ పూజ అత్యంత శక్తివంతమైనదని, ఈ పూజలు ఆచరించడం ద్వారా మహిళలకు అఖండ సౌభాగ్యం కలుగుతుందని, ఆ సౌభాగ్యమే మహిళలకు శ్రీరామరక్ష అని ఆమె పేర్కొన్నారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసి, భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల ఆరతి, కోశాధికారి కాసం స్వప్న, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల శరణ్య, గౌరవ సలహాదారులు చెట్ల రమ్య, ఉత్తూరి రజిత ఉపాధ్యక్షులు సామ లావణ్య, చిట్టుమల్ల విజయ, రావికంటి సుమలత, గుండ లతా శ్రీ, చిదురాల సోనీ, జైన స్రవంతి, సామ జయ, ఆలయ కమిటీ సభ్యులు పలువురు సంఘం సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## గురువే.. భవితకు శిల్పి!.

- అక్షరాలతో ఆలోచనకు పదును..
- విలువలతో వ్యక్తిత్వ నిర్మాణం....



**రాయపోల్/సిద్దిపేట్, సెప్టెంబర్ 04 : (ప్రజావాణి)**అక్షరాన్ని ఆయుధం గా మలిచి, ఆలోచనకు పదును పెట్టి, విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే గురువు పాత్ర అనిర్వచనీయం. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు బోధించే వ్యక్తి కాదు.. భావితరాలను తీర్చిదిద్దే మహాశిల్పి.ఒక శిల్పి రాతిలో దాగిన రూపాన్ని వెలికి తీసినట్లే.. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, దానికి మెరుగులు దిద్దేది ఉపాధ్యాయుడే. అవసరమైనప్పుడు మందలిస్తూ.. సందర్భానుసారం ప్రోత్సహిస్తూ.. విద్యార్థి విజయాన్నే తన విజయంగా భావిస్తూ నిరంతరం శ్రమిస్తారు.విద్యార్థి కేవలం పాఠ్యాంశాల్లో రాణించడం మాత్రమే కాదు.. మంచి వ్యక్తిగా, బాధ్యతగల పౌరుడిగా ఎదగాలన్నదే గురువు ఆకాంక్ష.

**సమాచారానికి మించి.. వివేకం..**

నేటి సాంకేతిక యుగంలో సమాచారం క్షణాల్లో అందుబాటులోకి వస్తోంది. కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ వంటి ఆధునిక సాధనాలు ఎన్నో విషయాలను మన ముందుకు తెస్తున్నాయి. అయితే అందుబాటులో ఉన్న సమాచారంలో ఏది నిజం? ఏది మంచిది? ఏది చెడు? దాన్ని ఎలా ఉపయోగించాలి? అనే విషయాల్లో సరైన దిశానిర్దేశం చేసే బాధ్యత గురువుదే.యంత్రం సమాచారాన్ని అందించగలదు.. కానీ దానికి విలువను జోడించలేదు. జ్ఞానాన్ని వివేకంగా, విద్యను సంస్కారంగా, విజయాన్ని బాధ్యతగా మలిచే శక్తి ఉపాధ్యాయుడికే ఉంది.

**ఒక్క తరగతి గది.. ఎన్నో భవిష్యత్తులు..**

ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి అడుగుపెట్టినప్పుడు తన ముందు కేవలం విద్యార్థులను చూడడు. రేపటి శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజినీర్లు, న్యాయమూర్తులు, నాయకులు, సమాజ నిర్మాతలను చూస్తాడు.గురువు పలికే ప్రతి మాట ఓ విత్తనం.. చూపించే ప్రతి దారి ఓ మార్గం.. అందించే ప్రతి ప్రోత్సాహం ఓ భవిష్యత్తుకు పునాది. అందుకే దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.దేశాన్ని నిర్మించేది కేవలం భవనాలు, రహదారులు మాత్రమే కాదు.. తరగతి గదుల్లో రూపుదిద్దుకునే ఆలోచనలు, విలువలు, వ్యక్తిత్వాలే దేశ ప్రగతికి బలమైన పునాది.

**అదే నిజమైన గురుదక్షిణ..**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులను పూలమాలలు, శాలువాలతో సత్కరించడం ఆనవాయితీ. అయితే గురువుకు అందించే నిజమైన గౌరవం అంతకంటే గొప్పది.గురువు నేర్పిన విలువలను జీవితంలో ఆచరించడం.. సమాజంలో వాటిని పంచడం.. బాధ్యతగల పౌరుడిగా ఎదగడం.. ఇదే గురువుకు అందించే అసలైన గురుదక్షిణ.అక్షరం నేర్పిన గురువుకు.. ఆలోచించడం నేర్పిన ఆచార్యుడికి.. పడిపోయినప్పుడు చేయూతనిచ్చిన ఉపాధ్యాయుడికి శిరస్సు వంచి నమస్కరిద్దాం.

# అంబేడ్కర్ ను కించపరిస్తే సహించేది లేదు

**● రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు**



**రాయపోల్ సెప్టెంబర్ 04 (ప్రజావాణి)**భారత రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్ అంబేడ్కర్ ను కించపరిచేలా 'అంబేడ్కర్ కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రాస్తూ, సోషల్ మీడియా వేదికల ద్వారా ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న హమారా ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో హమారా ప్రసాద్ రచిస్తున్న అంబేద్కర్ కల్పిత నాయకుడు పుస్తకంపై నిరసన వ్యక్తం చేస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికీ హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావిగా, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన నాయకుడిగా ఆయనకు దేశ, విదేశాల్లో విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాలు, సంస్థలు అంబేద్కర్ ఆలోచనలు,సామాజిక న్యాయం, సమానత్వంపై చేసిన కృషిని అధ్యయనం చేస్తు కీర్తిస్తున్నాయని పేర్కొన్నారు.ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని విజ్ఞాన దివాస్ గా నిర్వహించాలని స్వయంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిందన్నారు. అలాంటి మహనీయుడు అంబేడ్కర్ చరిత్రను వక్రీకరించేలా పుస్తకాలు రాయడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు.హమారా ప్రసాద్ వ్యాఖ్యలు, పుస్తకంలోని అంశాలపై ప్రభుత్వం, పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి అతడిపై దేశద్రోహం కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగ విలువలను, సామాజిక న్యాయ స్ఫూర్తిని అవమానించడమేనని ఆయన అన్నారు.అంబేడ్కర్ ఆశయాలైన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని పుట్ట రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొక్కం స్వామి, శ్రీనివాస్, భాస్కర్, నాగరాజు, నవీన్, భానుప్రసాద్, దేవరాజ్, చాణక్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి అండగా కాంగ్రెస్ పార్టీ

**● సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన వోడితల ప్రణవ్**



**ప్రజావాణి సెప్టెంబర్ 4** కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ప్రణవ్ బాబు వంగపల్లి గ్రామానికి చెందిన మూల ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రణవ్ బాబు గారు అందజేశారు ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపద సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు

# కృష్ణుడి వేషాల్లో.. చిన్నారుల సందడి...!

**● పద్మావతి కాలనీలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు**





**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబరు 4**శ్రీకృష్ణుడి నామస్మరణతో గోదావరిఖని 49వ డివిజన్‌లోని పద్మావతి కాలనీ మార్మోగింది. చిన్నారుల కృష్ణ,గోపికల వేషధారణలు,సాంస్కృతిక కార్యక్రమాలు,మహిళలు, యువత,కాలనీవాసుల సందడితో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పద్మావతి కాలనీ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు,నడిపెల్లి మురళీధర్‌రావు హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఆధ్వర్యంలో వేడుకలు కొనసాగాయి.కృష్ణుడి వేషాల్లో చిన్నారుల కనువిందు చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు.పిల్లల ఆటపాటలు,సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల వేషధారణలను చూసేందుకు తల్లిదండ్రులు, మహిళలు,కాలనీ పెద్దలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు మాట్లాడుతూ... శ్రీకృష్ణుడు ధర్మం,ప్రేమ,స్నేహం, సమానత్వం, ధైర్యం, కర్తవ్యాన్ని ప్రపంచానికి బోధించిన మహనీయుడని అన్నారు.ఆయన బోధనలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు.ఐక్యతకు ప్రతీకగా ఉత్సవం అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ నాగండ్ల మాట్లాడుతూ.. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు కర్తవ్యనిష్ఠ,ధర్మం, నిజాయితీ సందేశాలను అందించారని తెలిపారు. చిన్నారులకు ఆయన జీవితంలోని విలువలను చిన్ననాటి నుంచే తెలియజేయాలని సూచించారు.మన కాలనీ.. మన కుటుంబం అనే భావనతో కాలనీ వాసులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రాచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... పండుగలు సంస్కృతి,సాంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే వేదికలని అన్నారు.చిన్నారులను సంప్రదాయ వేడుకల్లో భాగస్వాములను చేయడం ద్వారా వారికి మన సంస్కృతిపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. కుల,మత,రాజకీయ భేదాలకు అతీతంగా కాలనీ సంక్షేమం,ఐక్యతే లక్ష్యంగా అసోసియేషన్ పనిచేస్తుందని చెప్పారు.ఈకార్యక్రమానికి పారుపల్లి రాజలింగం వ్యాఖ్యాతగా వ్యవహరించి ఉత్సాహభరితంగా కొనసాగించారు. అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాస సత్యనారాయణ,ట్రెజరర్ పెరటి రవీందర్‌రెడ్డి,కాలనీ పెద్దలు జాగిరి చంద్రమౌళి, పిట్ట లక్ష్మీనరసయ్య, అలిశెట్టి రమేష్,బండ శ్రీనివాస్,అంబటి సతీష్, కమిటీ సభ్యులు, మహిళలు,యువత, చిన్నారులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ విఫల పాలన పై బి ఆర్ ఎస్ ధర్నా





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 4 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనపై బిఆర్ఎస్ ధర్నా, నిరసన ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు BRS పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గొల్లూరి అంజయ్య ఉప్పల్ డా.ఎ. ఎస్.రావు నగర్ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మార్గదర్శకత్వం లో, డా ఎ.ఎస్. రావు నగర్ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం, మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్-4 GHMCమాజీ కార్పొరేటర్ అంజయ్య ముఖ్య అతిథిగా హాజరై, పార్టీ శ్రేణులతో కలిసి ముందుండి నిరసన కార్యక్రమాన్ని నడిపించారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నెరవేర్చని హామీలు విఫల పాలనకు నిరసనగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డుపై బ్యానర్లు ప్రదర్శిస్తూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా GHMC స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేస్తోందని మండిపడ్డారు నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, ఫీజు రీయింబర్స్మెంట్, మహిళలకు మహాలక్ష్మి పథకం రూ. 2500, వృద్ధులు-వికలాంగుల పింఛన్లు రైతు సంక్షేమ పథకాలను విస్మరించి పాలనను గాలికొదిలేశారని విమర్శించారు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని నిలిపివేసి, తెలంగాణను వెనక్కి తీసుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు.కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, డివిజన్ ప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జై తెలంగాణ జై కేసీఆర్ కేటీఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు

# విజ్ఞాన్ హైస్కూల్‌లో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







**సిరిసిల్ల:** స్థానిక విజ్ఞాన్ హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం చిన్నారుల కేరింతలు, భక్తిగీతాలతో గోకులం, బృందావనాన్ని తలపించింది. వేడుకల్లో భాగంగా 300 మందికి పైగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు, శ్రీకృష్ణుడి బాల్య లీలలపై నిర్వహించిన నాటికలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థుల కేరింతల మధ్య నిర్వహించిన ఉట్టి కొట్టే (దహీ హండీ) కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీగద గణేష్, కె. సురేందర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, కర్తవ్యం, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. నేటి బాలలు శ్రీకృష్ణుడు బోధించిన ఆదర్శాలను తమ జీవితాల్లో అలవర్చుకోవాలని సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వాటి ప్రాధాన్యతను తెలియజేసేందుకే పాఠశాలలో ఇటువంటి పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో ఉట్టి పగలగొట్టిన విద్యార్థులకు ప్రసాద వితరణ చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులు భూమేష్, వేణుగోపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గద్దల పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

**● చెన్నూర్ శ్రీను. అధ్యక్షులు పెద్దపెల్లి జిల్లా ఎమ్మార్పీఎస్.**



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.**మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో ఈరోజు గ్రామ కమిటీ వేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్నూర్ శ్రీను హాజరయ్యారు అతను మాట్లాడుతూ మాదిగ హక్కులు సామాజిక న్యాయం కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నిరంతరం పోరాడుతుందని అన్నారు మాదిగలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు సమాన అవకాశాలు కల్పించేందుకు సంఘం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు మాదిగల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు విద్యా ఉద్యోగాలు రాజకీయ రంగాల్లో తగిన అవకాశాల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు గద్దలపల్లి గ్రామ కమిటీలు గౌరవ అధ్యక్షుడిగా అడ్డూరి సమ్మయ్యను అధ్యక్షులు తోటపల్లి శ్రావన్ అధికార ప్రతినిధిగా తోటపల్లి మహేష్ ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి వెంకటసాయి జనగామ సంతోష్ ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అక్కపాక రమేష్ కొయ్యల వినయ్ కోశాధికారిగా అడ్డురి రాజకుమార్ కార్యదర్శిగా అరుణ్ కుమార్ స్వామి సురేష్ రంజిత్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# షాద్‌నగర్ బస్టాండ్ ఆదాయంలో టాప్.. వసతుల్లో ఫ్లాప్!

- వాణిజ్య అద్దె రూపంలో 10 లక్షల ఆదాయం..
- ప్రయాణికులకు మాత్రం మొండిచేయి
- కుర్చీలు లేవు.. మంచినీళ్లు లేవు.. పారిశుద్ధ్యం అంతంతే




**షాద్ నగర్ రాజా వాణి సెప్టెంబర్ 04:**షాద్‌నగర్ పట్టణంలోని బస్టాండ్ ఆదాయం రోజురోజుకూ పెరుగుతోంది.కానీ ప్రయాణికుల సౌకర్యాలు మాత్రం పడకేశాయి. బస్టాండ్ సముదాయంలోని దుకాణాలు, వాణిజ్య స్థలాల అద్దెల రూపంలో నెలకు సుమారు రూ.10 లక్షల ఆదాయం సమకూరుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. దీనికి తోడు టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం వేరు. ఇంత భారీగా రాబడి ఉన్నా.. కనీస వసతుల కోసం ఖర్చు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రద్దీ ఎక్కువ.. వసతులు తక్కువ

పట్టణ విస్తరణతో బస్టాండ్‌కు ప్రయాణికుల తాకిడి పెరిగింది. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు నిత్యం వేలాదిగా రాకపోకలు సాగిస్తున్నారు. కానీ వారికి అందాల్సిన కనీస సదుపాయాలు కరువయ్యాయి.

ప్రధాన సమస్యలు

వెయిటింగ్ హాల్‌లో కుర్చీల కొరత.. వృద్ధులు, మహిళలు గంటల తరబడి నిల్చోవాల్సిన దుస్థితి,తాగునీటి వసతి అంతంతమాత్రం..ఎండాకాలంలో మరింత ఇబ్బంది,పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం.. చెత్తాచెదారం, మరుగుదొడ్ల నిర్వహణ లోపం తీవ్రత ఉందన్నారు.

ఖర్చు ఎంత? లెక్క చెప్పాలి

అద్దెల ద్వారా వచ్చే ఆదాయం ఎంత? నిర్వహణ, మరమ్మతులు, పారిశుద్ధ్యానికి ఎంత ఖర్చు చేస్తున్నారు? అన్న వివరాలు అధికారులు బహిర్గతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఆదాయానికి తగ్గట్టు వసతులుషాద్‌నగర్ బస్టాండ్ ఆదాయంలో టాప్.. వసతుల్లో ఫ్లాప్!

వాణిజ్య అద్దె రూపంలో నెలకు రూ.10 లక్షల ఆదాయం..

ప్రయాణికులకు మాత్రం మొండిచేయి

కుర్చీలు లేవు.. మంచినీళ్లు లేవు.. పారిశుద్ధ్యం అంతంతే

షాద్‌నగర్: పట్టణంలోని బస్టాండ్ ఆదాయం రోజురోజుకూ పెరుగుతోంది. కానీ ప్రయాణికుల సౌకర్యాలు మాత్రం పడకేశాయి. బస్టాండ్ సముదాయంలోని దుకాణాలు, వాణిజ్య స్థలాల అద్దెల రూపంలో నెలకు సుమారు రూ.10 లక్షల ఆదాయం సమకూరుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. దీనికి తోడు టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం వేరు. ఇంత భారీగా రాబడి ఉన్నా కనీస వసతుల కోసం ఖర్చు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రద్దీ ఎక్కువ.. వసతులు తక్కువ

పట్టణ విస్తరణతో బస్టాండ్‌కు ప్రయాణికుల తాకిడి గణనీయంగా పెరిగింది. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు నిత్యం వేలాదిగా రాకపోకలు సాగిస్తున్నారు. అయితే వారికి అందాల్సిన కనీస సదుపాయాలుషాద్‌నగర్ బస్టాండ్ ఆదాయంలో టాప్.. వసతుల్లో ఫ్లాప్!

వాణిజ్య అద్దె రూపంలో నెలకు రూ.10 లక్షల ఆదాయం.. ప్రయాణికులకు మాత్రం మొండిచేయి

కుర్చీలు లేవు.. మంచినీళ్లు లేవు.. పారిశుద్ధ్యం అంతంతే షాద్‌నగర్: పట్టణంలోని బస్టాండ్ ఆదాయం రోజురోజుకూ పెరుగుతోంది. కానీ ప్రయాణికుల సౌకర్యాలు మాత్రం పడకేశాయి. బస్టాండ్ సముదాయంలోని దుకాణాలు, వాణిజ్య స్థలాల అద్దెల రూపంలో నెలకు సుమారు రూ.10 లక్షల ఆదాయం సమకూరుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. దీనికి తోడు టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం వేరు. ఇంత భారీగా రాబడి ఉన్నా కనీస వసతుల కోసం ఖర్చు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రద్దీ ఎక్కువ.. వసతులు తక్కువ

పట్టణ విస్తరణతో బస్టాండ్‌కు ప్రయాణికుల తాకిడి గణనీయంగా పెరిగింది. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు నిత్యం వేలాదిగా రాకపోకలు సాగిస్తున్నారు. అయితే వారికి అందాల్సిన కనీస సదుపాయాలు కరువయ్యాయి. కరువయ్యాయి. కల్పించాలి. కేవలం రాబడి కేంద్రంగా కాకుండా, సేవా కేంద్రంగా బస్టాండ్‌ను తీర్చిదిద్దాలని కోరుతున్నారు

# గ్రామాలలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు







**ప్రజావాణి సెప్టెంబర్ 4** నర్సింగాపూర్ గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడు గోపికలుగా వేషధారణాలతో అలంకరణ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా తల్లిదండ్రులు తమ చిన్నారి పాపలను గోపికల ముద్దుగా అలంకరిస్తారు ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు రాధా గోపికల వేషధారణలతో సందడి చేశారు వారిని ఆకట్టుకునే వేషధారణలు పలువురిని ఆకర్షించాయి సాంస్కృతిగా ప్రాధాన్యత శ్రీ కృష్ణాష్టమి రోజున ఇంట్లోనే చిన్నపిల్లలను శ్రీకృష్ణుడి లేదా గోపిక వేషధారణ వేసి పూజల్లో కూర్చోబెట్టడం ఆనవాయితీ ఇది భక్తి భావానికి ప్రతి ఇంట్లో సాక్షాత్కారం చిన్నారులను అలంకరించడం శ్రీకృష్ణ పరమాత్మే స్వయంగా తమ ఇంటికి బాలగోపాలుడిగా వచ్చాడని ఆనందాన్ని అనుభవిస్తారు

# మహాలక్ష్మి దేవాలయం వద్ద మొక్కల పంపిణీ

● మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి** మంథని మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద శుక్రవారం మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక ప్రజలకు, భక్తులకు మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. అలాగే భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు నూకల కమల్, జంభోజు శ్రీమతి, పెంటరి రాజు, జంభోజ్ సమ్మయ్య, దుద్దిల్ల గణపతి స్థానిక ప్రజలు, భక్తులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



**భిక్కనూర్ , సెప్టెంబర్ 4 ( ప్రజావాణి ):** భిక్కనూరు మండలం అశీతంపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రీయ ఆయిల్ పామ్ సాగు విధానాలు, పంట యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వ మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీతో పాటు కంపెనీ అందిస్తున్న ?5,000 డ్రిప్ ఇరిగేషన్ పథకం గురించి రైతులకు వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు సాగు ఖర్చులు తగ్గి, పంటలో అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని అధికారులు రైతులకు వివరించారు. ఆధునిక సాగు పద్ధతులను పాటించడం ద్వారా ఆయిల్ పామ్ తోటల నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. సమావేశంలో రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేసి, ప్రభుత్వ సబ్సిడీలను, కంపెనీ అందిస్తున్న డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, క్లస్టర్ మేనేజర్ హిమకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్ కుమార్, సర్పంచ్ వల్లకొండ మంజుల సంజీవ రెడ్డి, సొసైటీ చైర్మన్ చిట్టెడి సుధాకర్ రెడ్డి, సొసైటీ సీఈఓ శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పొదల్లో దాచిన 500 లీటర్ల బెల్లపు పాకం ధ్వంసం





**గోదావరిఖని, మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబరు 4** అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారన్న సమాచారంతో గోదావరిఖని టూ టౌన్ పోలీసులు శు క్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కెకె నగర్,రాజీవ్ నగర్ తండా శివారు ప్రాంతాల్లో గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.ప్రసాదరావు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పొదల్లో దాచి ఉంచిన సుమారు 500 లీటర్ల బెల్లపు పాకం, గుడుంబా తయారీకి వినియోగించే పాత్రలు, ఇతర సామగ్రిని పోలీసులు గుర్తించారు. గుడుంబా తయారీని అరికట్టే చర్యల్లో భాగంగా బెల్లపు పాకంతో పాటు తయారీ సామగ్రిని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. గుడుంబా తయారు చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు హెచ్చరించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది ఆర్. రవికుమార్,ఎం.కనకయ్య, ఎం.పూర్ణచందర్,జె. రమేష్,సయ్యద్ అఫ్రోజ్ పాల్గొన్నారు.

# 20 గంటల్లో గొలుసు చోరీ కేసు ఛేదన....

● ఇద్దరు నిందితుల అరెస్టు,ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లు






**మేడిపల్లి సెప్టెంబర్ 04(మన ప్రజావాణి)** చెంగిచెర్ల శాంతివనం సమీపంలో మహిళ మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడు అపహరించిన కేసును మేడిపల్లి పోలీసులు 20 గంటల్లోనే ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి బంగారు పుస్తెలతాడు, నేరానికి ఉపయోగించిన ప్యాషన్ ప్లస్ ద్విచక్ర వాహనం,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ బిట్టు మోహన్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. సెప్టెంబరు 2న రాత్రి 8.20 గంటల సమయంలో చల్ల భారతి చెంగిచెర్ల శాంతివనం సమీపంలో వెళ్తుండగా నిందితులు ఆమెను వెంబడించి మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారయ్యారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి సీసీ కెమెరాల పుటేజీ,సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో కంగాల వీవీఎస్‌వీ ప్రసాద్ (39),అప్పుల్లా వెంకటేష్ (24)లను అరెస్టు చేశారు. వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు సంబం ధించిన మరిన్ని నేరాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

ఈ కేసును మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి,ఐపీఎస్,ఉన్నతాధికారుల పర్యవేక్షణలో మేడిపల్లి ఏసీపీ బిట్టు మోహన్ ఆధ్వర్యంలో పోలీసులు ఛేదించారు.

మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ డి.జలంధర్ రెడ్డి,ఎస్ఐ కె.శ్రీనివాస్,డీఎస్ఐ కె. బాలనాగ్,ఏఎస్ఐ హెచ్‌సీ సునీల్,రాము,పీసీలు నవీన్,శ్రీకాంత్,రాజు,మహేష్ తదితరులు దర్యాప్తులో పాల్గొన్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# కన్నీరు కారుస్తున్న రైతన్న...

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,సెప్టెంబర్ 04(ప్రజా వాణి )** నెర్రెలు బారిన భూమిని చూసి,ఆకాశం వైపు దీనంగా మొహం పెట్టి,కనుపాపల్లో కన్నీటి చారలతో,కరువు చాయల నడుమ విలవిలలాడుతున్నాడు రైతన్న. ఏటా వర్షాలు కురుస్తాయని,పంటలు చేతికొస్తాయని,ఎన్నో ఆశలతో అప్పులు చేసి మరి పెట్టుబడి పెడతాడు తీరా సమయానికి వానలు పడక, విత్తనాలు మొలకెత్తక, మొలకెత్తిన పంట కళ్ళముందే ఎండి పోతుంటే ఆ గుండె తట్టుకోలేక పోతుంది. ఆశల సాగు కాస్త నిరాశల ముగింపు పలుకుతోంది. ఆధునిక సాంకేతికత ఎన్ని రకాలుగా మారినా ఇప్పటికీ మెజారిటీ రైతులు వర్షం పైనే ఆధారపడి బతుకుతున్నారు. కాలం కలిసి రాక ప్రకృతి కన్నెర్ర చేసినప్పుడు ఆకాశం వైపు చూస్తూ కన్నీరు కార్చడం మినహా రైతుకు మరో మార్గం కనిపించడం లేదు. పండుని పంట ఒకవైపు, పెరిగిపోతున్న అప్పుల భారం మరోవైపు రైతును ఉరితాడు వైపు నేడుతున్నాయి. కుటుంబ పోషణ భారం కావడం, తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేకపోవడంతో అన్నదాతల ఇళ్లలో విషాదఛాయలు అలుముకుంటున్నాయి.

దేశానికి వెన్నెముక అయినా రైతు కన్నీరు పెడితే సమాజం మొత్తానికి ఆకలి తప్పదు. కరువును తలపిస్తున్న కరువు పీడిత ప్రాంతాల్లో రైతులకు తక్షణ పెట్టుబడి సాయం,రుణాల మాఫీ,ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి. రైతుకు మానసిక ధైర్యాన్ని ఇవ్వడం,వారు ఒంటరి వారు కాదనే నమ్మకాన్ని కలిగించడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి. కూడు పెట్టె హలమే కన్నీరు పెడితే లోకానికి ఆకలి బాధ తప్పదు అన్నదాతను ఆదుకోవడం తక్షణ కర్తవ్యం.



కరువు సహాయక చర్యలు చేపట్టాలి..

ఎన్నడూ లేనంతగా వర్షాభావం వల్ల ఏర్పడిన కరువు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి. లక్షలాది ఎకరాలు బీళ్ళుగా మారడంతో వ్యవసాయ పనులు లేక సన్న,చిన్న కారు రైతులు పస్తులతో జీవించే పరిస్థితి నెలకొంది. యుద్ధ ప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టి వ్యవసాయ కార్మికులు, రైతులు,గ్రామీణ పేదలను ఆదుకోవాలి.

శీలంశెట్టి రమేష్ గార్ల మాజీ ఎంపీటీసీ......



ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి...

రైతాంగానికి ఆరుతడి పంటలకు సంబంధించిన విత్తనాలు అందించాలి. పశు గ్రాసం,త్రాగునీరు అందించాలి. వ్యవసాయ కార్మికులకు ప్రతినెల రేషన్ తో పాటు నెలకు రూ.పది వేలు చొప్పున కరువు భత్యం చెల్లించి ఆదుకోవాలి.

గంగావత్ మోతిలాల్ నాయక్ రైతు గార్ల మండలం...

# ప్రమాదకరపు మూల మలుపులు మృత్యుకుహారాలు...

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 04(ప్రజా వాణి )** గార్ల మండల పరిధి,చిన్నకిష్టాపురం గ్రామపంచాయతీ ప్రజలు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లడానికి ప్రయాణం చేయాలంటే ప్రమాదకరపు మూలమలుపులు మృత్యుకుహరాలు గా మారినాయి. రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరికి జీవితాంతం వైకల్యం మిగిల్చిన సంఘటనలు కో కొల్లలుగా ఉన్నాయి. రోడ్డు పక్కన పెరిగిన అడ్డదిడ్డమైన చెట్ల పొదలను తొలగించాలని ప్రభుత్వ అధికారులను ఎన్నోసార్లు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాహనదారుల రక్షణ కోసం అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. మలుపుల వద్ద రోడ్డు స్పష్టంగా కనిపించేలా అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను




పొదలను పూర్తిగా నరికివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గత అనేక సందర్భాల్లో ఎంపీఓ, ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రజలు మరింతగా ఇబ్బంది



పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజలు, ప్రజాసంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమాన్ని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆరు గ్యారంటీల అమలులో విఫలం
- రైతు భరోస పై కరువైన స్పష్టత
- నిరుద్యోగ భృతి పై కనిపించని ప్రగతి
- బానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 04(ప్రజా వాణి )** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ,అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ విగ్రహ కూడలిలో వంటావార్పు నిరసన




కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి మేలు జరగలేదని,ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వివాదాస్పదమైన జీవో 98ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్నేరు పాలేరు లింక్ కెనాల్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరారు. గార్ల మండలాన్ని ఎడారిగా మార్చే మున్నేరు పాలేరు లింకు కెనాల్ కేవలం పాలకుల ప్రయోజనాల కోసం మాత్రమేనని అన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరి సింగ్ నాయక్, మహబూబాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆంగోత్ బిందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, రంగనాథ్,దేవిలాల్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, శీలంశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

- ఉత్సాహంగా ఉట్లోత్సవం.. భజంత్రీలతో శోభాయాత్ర
- ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం

**చిన్నంబావి, ప్రజావాణి సెప్టెంబర్ 4**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. యాదవుల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం యువత ఉత్సాహంగా ఉట్లోత్సవాన్ని నిర్వహించడంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.



భజంత్రీలతో శోభాయాత్ర

ఉట్లోత్సవం అనంతరం యువత, గ్రామస్థులు కలిసి భజంత్రీల నడుమ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. బాణసంచా కాలుస్తూ, కృష్ణ నామస్మరణలతో యువత సందడి చేసింది. చిన్నారులు, మహిళలు, పెద్దలు సైతం వేడుకల్లో పాల్గొని ఉత్సాహాన్ని పంచుకున్నారు.

భక్తులకు అన్నదానం

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా భక్తులు,గ్రామస్థులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన యాదవుల కమిటీ సభ్యులను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్, ఆవొత్తు నరసింహ, ఆటో వెంకటేష్, రిటైర్డ్ టీచర్ మోహన్ సార్, మూగి మోహన్ యాదవ్, జూరు కురుమయ్య, సాయిలు, జక్కుల తిక్కన్న, తూముకుంట మల్లయ్య, మేకల వెంకటయ్య, మూగి నరసింహ యాదవ్, లోకేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, మూగి మద్దిలేటి, బోనాసి మల్లికార్జున్, ప్రవీణ్, దర్గా తదితరులు పాల్గొన్నారు.

# దొనకొండ మండలంలో కోస్టల్ కార్డియార్ మినీ లెదర్ పార్క్

**ప్రజావాణి దినపత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో సెప్టెంబర్.** ఉమ్మడి ప్రకాశంజిల్లాలోని దర్శి నియోజకవర్గంలో దొనకొండమండలంలో రాష్ట్రప్రభుత్వం కోస్టల్ కార్డియార్ మాదిగచర్మకారులకు మినీ లెదర్ పార్క్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూమాదిగ చర్మకారులుడప్పు కళాకారులదండోరారాష్ట్ర వ్యవస్థాపకఅధ్యక్షులు జశీద్రరాసు పల్లి ఆంజనేయులు మాదిగమాట్లాడుతూ ప్రకాశం జిల్లా దర్శినియోజకవర్గంలోని దొనకొండమండలంలో పారిశ్రామికంగాఅభివృద్ధి చెందే విధంగాప్రభుత్వ భూముల్లోపడకఉండటంవల్ల ప్రభుత్వంచర్మకారులు మినీ ఇండస్ట్రియల్ కోసం 50 ఎకరాలు స్థలంకేటాయించిలని కోరుతూఈప్రాంతంలో ఉన్నటువంటిమాదిగ నిరుద్యోగులకు ఉపాధి కల్పించుటకై మినీ లెదర్ పార్క చేయాలని లెదర్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ లెదర్ గూడ్స్ మ్యానుఫ్యాక్ సెంటర్ ఏర్పాటు చేయాలని, మాదిగ నిరుద్యోగులకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని, తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లెదర్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కు ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ కేటాయించాలని, రాబోయే కాలంలో అర్హులైన డప్పు కళాకారులు చర్మ కళాకారులకు పేన్షన్ మంజూరుచేయాలని, మాదిగ కార్పోరేషన్ ద్వారా మాదిగ చర్మకారులకు పూచికత్తులేని ప్రభుత్వం ఐదు లక్షలు రూపాయలు, లోన్లు మంజూరు చేయాలని, మున్సిపాలిటీ పంచాయతీలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చర్మకారులకు కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రదళిత సేనదర్శినియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ ఇత్తడి దానియేలు మాదిగ, కథంపాటి సన్నిబాబు, గర్నెపూడి ఏసేపుమాదిగ, గొంగటి సామ్యూల్ మాదిగ ఏబు మాదిగ, ఇత్తడి ఎలీషా మాదిగ తదితరులు పాల్గొన్నారు



# విద్యా సేవలకు దక్కిన ఘన గౌరవం

- ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విశేష కృషి.
- విద్యా సేవలకు గుర్తింపు
- విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా..
- పాఠశాల ప్రగతిలో తనదైన ముద్ర..
- విద్యార్థుల సంఖ్య పెంపులో విశేష కృషి..
- అంకితభావానికి అరుదైన గౌరవం..
- పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా యేబూషి సతీష్ కుమార్



**పెద్దపల్లి సెప్టెంబర్ 4 ప్రజావాణి :**ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలికల విభాగంలో సహాయక ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న యేబూషి సతీష్ కుమార్ పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై ఘన గౌరవాన్ని అందుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధి కోసం ఆయన చేసిన విశేష కృషిని గుర్తించిన ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది.యేబూషి సతీష్ కుమార్ ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో సృజనాత్మకత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, విద్యపై ఆసక్తిని పెంపొందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి, వారి స్థాయికి అనుగుణంగా బోధన అందిస్తూ విద్యార్థులలో విద్యా సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో కూడా సతీష్ కుమార్ కీలక పాత్ర పోషించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ చూపారు. పాఠశాల ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చెందేలా విద్యాబోధనతో పాటు పాఠశాల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సాంస్కృతిక మరియు సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన కృషి ఫలితంగా పాఠశాలపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరగడంతో పాటు, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు పలువురు తల్లిదండ్రులు ఆసక్తి చూపారు. విద్యార్థుల పట్ల ప్రేమ, తల్లిదండ్రులతో సత్సంబంధాలు, సహచర ఉపాధ్యాయులతో సమన్వయం, పాఠశాల అభివృద్ధి పట్ల అంకితభావం వంటి అంశాలు ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంతో కీలకమని భావిస్తూ, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యేబూషి సతీష్ కుమార్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులోనూ మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకోవాలని, విద్యార్థుల అభ్యున్నతికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు

# కెమెరా క్లిక్ - మూగజీవాల అనుబంధం

- విద్యుత్ షాక్ తో కాకి మృతి - తోటి కాకుల రోదన

**రాయికల్, సెప్టెంబర్ 04 (ప్రజావాణి):**రాయికల్ పట్టణం బైపాస్ రోడ్డులోని వివేకవర్ధిని స్కూల్ వద్ద శుక్రవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభంపై వాలిన కాకికి విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన కాకిని చూసిన తోటి కాకులు గుంపులుగా చేరి బోరున విలపించాయి. కావ్.. కావ్.. మంటూ అరుస్తూ చాలా సేపటి వరకు ఆ ప్రాంతాన్ని వీడకుండా చుట్టూ తిరుగుతూ రోదించడం చూపరులను కలచివేసింది. మూగజీవాల్లో కూడా ఇంతటి అనుబంధం ఉంటుందా అంటూ పలువురు ఆసక్తిగా వీక్షించారు.స్కూల్ సమీపంలోనే ఈ ఘటన జరగడంతో స్థానికులు,పాదచారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తీగలను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.



# ఆలయ ప్రహారీ నిర్మాణం కోసం ఎమ్మెల్యేకు వినతి



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ స్థలానికి ప్రహరీ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కు ఆ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షులు పోలోజు ఈశ్వరాచారి మాట్లాడుతూ గ్రామంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం కోసం గ్రామ విశ్వబ్రాహ్మణ కులస్తులు గతంలో స్థలాన్ని కొనుగోలు చేశామన్నారు. త్వరలోనే దాతల సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టడానికి సమాలోచనలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో స్వామివారి స్థలానికి ప్రహరీ గోడ నిర్మించడానికి కావలసిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ ను కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు మునిగంటి శ్రీలత రాజు చారి పాల్గొన్నారు.

# అశ్విని మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

- విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించడానికి లోతైన విచారణ అవసరం
- కమ్మదానం గురుకుల వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 04:**రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం గురుకుల వసతి గృహంలో ఇంటర్మీడియట్ విద్యార్థిని అశ్విని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అత్యంత విచారకరమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అశ్విని మృతి పట్ల సంతాపం ప్రకటించిన ఆయన, ఘటనపై లోతైన విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, అదే సమయంలో గురుకులంలో చదువుతున్న ఇతర విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఉన్న అపోహలు, ఆందోళనలను తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమ్మదనం గురుకుల పాఠశాలను ఎమ్మెల్సీ నవీన్



రెడ్డి స్వయంగా సందర్శించి, విద్యార్థులు, సిబ్బంది, యాజమాన్యంతో మాట్లాడి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గురుకుల వసతి గృహంలో అనేక సమస్యలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సరిపడా వాష్‌రూమ్‌లు లేకపోవడంతో పాటు ఉన్న వాష్‌రూమ్‌లు కూడా అధ్వాన స్థితిలో ఉన్నాయని, విద్యార్థులు ఆడుకునే సమయంలో విష సర్పాలు వస్తున్నాయని ఆయన తెలిపారు.అదేవిధంగా మహిళా సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించేందుకు సరైన గది కూడా లేదని, రాత్రివేళల్లో, వర్షం సమయంలో రేకుల షెడ్డులో ఉండి విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని సెక్యూరిటీ సిబ్బంది తన దృష్టికి తీసుకొచ్చారని ఎమ్మెల్సీ తెలిపారు. విద్యార్థులకు, సిబ్బందికి కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొద్దునిద్ర వీడి తక్షణమే స్పందించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యాశాఖపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా కొనసాగడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో వెంటనే మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం తక్షణమే గురుకులాల్లో అవసరమైన వసతులు కల్పించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించాలి

- ఎమ్మార్పీఎస్ హసన్‌పర్తి గ్రామ అధ్యక్షుడు మేకల ప్రదీప్‌కు ఘన సన్మానం

**హసన్‌పర్తి, రిపోర్టర్ ప్రణయ్ గొర్రె,సెప్టెంబర్ 04:**ఇటీవల ఎమ్మార్పీఎస్ హసన్‌పర్తి గ్రామ అధ్యక్షుడిగా ఎన్నికైన మేకల ప్రదీప్‌ను హన్మకొండ జిల్లా ఆత్మ మాజీ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్ ఘనంగా సత్కరించారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కందుకూరి చంద్రమోహన్ మాట్లాడుతూ..



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో ప్రతి ఉపకులానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేయడం అభినందనీయమన్నారు. ఎమ్మార్పీఎస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని మేకల ప్రదీప్‌కు సూచించారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు గరిగె మురళి, జన్ను కిషన్, గుండవేని మురళీకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రామంచ ఐలయ్య, గరిగె రాజు, గుండమీది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# పల్లె నిద్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు

**ప్రజావాణి దినపత్రిక ప్రకాశం జిల్లా బ్యూరో సెప్టెంబర్.4** గుడ్లూరు మండలం చిమిడిదిపాలెం లో ఏర్పాటుచేసిన పల్లె నిద్ర కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ పీ. రాజా బాబు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనతొలుత చిమిడిది పాలెం సచివాలయం వద్ద ఉన్న న్యూ కాలనీ సంబంధించి డ్రింకింగ్ వాటర్ ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి వంటకాలువ . మంచినీటిని పరిశీలించి తగిన పరీక్షలు నిర్వహించి టీడీఎస్ మరియు సెలినిటీని గుర్తించారు. ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించడం తడి చెత్త పొడి చెత్త నుండి విధిగా సేకరిస్తున్నారా తదితర విషయాలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్వచ్ఛ రథంద్వారా వాస్తు మార్పిడి జరుగుతున్నదా వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విజీ రాంజీ పనులను సిబ్బంది కి తగు సూచన సలహాలు అందజేశారు. ఉపాధి కూలీ ఎన్ని రోజులు పని దినాలు కల్పిస్తున్నారు తదితర విషయాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోశాలను సందర్శించి వాటికి ఆహారాన్ని అందించడంతోపాటు లేగదూడలకు డి వార్మింగ్ చేయించడం జరిగింది. అనంతరం స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తో కలిసి ఎలికెరు కాలువను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలు వద్దకు తీసుకురావడం ముఖ్య ఉద్దేశంతో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గ్రామస్తులు సూచించిన పలు అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. వంతెన నిర్మాణం కోరినందున వంతెన నిర్మాణానికి ముశీదస్తుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి





ఏర్పాటు చేయడం జరుగుతుందని శాశ్వత ప్రాతిపదికన బ్రిడ్జ్ ఏర్పాటు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. నీటి సమస్యను అధిగమించే విధంగా న్యూ కాలనీలో పైపు ద్వారా నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అదేవిధంగా మురుగు నీరు చేరకుండా సోక్ పిట్లు ఏర్పాటు చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పర్యటించి పిల్లలకు , బాలింతలు గర్భిణీలకు అందిస్తున్న పోషకాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ లో ఎప్పటినుంచో సుమారుగా 60 సంవత్సరాలు పైనుంచి జీవిస్తున్న వారికి శాశ్వత పట్టాలు అందే విధంగా ప్రభుత్వాన్ని సంప్రదించి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. చిమిడిదిపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న అదనపు గదులు పూర్తిస్థాయిలో నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని చెరువు అభివృద్ధికి 20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం గొప్ప విషయం అన్నారు. ప్రజల వద్దకే పరిపాలన అందించడం ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో పలు సమస్యలు అధికారులు దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంషి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చిరంజీవి, స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాల అధికారి వెంకటేశ్వరరావు, డిపిఓ అనుపమ, ద్వామ పిడి జోసఫ్, జిల్లా వైద్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ అధికారి తదితర అధికారులు పాల్గొనడం జరిగింది.

# నేడే శ్రీ సీతారామచంద్రస్వామి గుడి పున... నిర్మాణం...

- భారీ ఎత్తున భక్తులు హాజరుకావాలని సీతారాంపూర్ గ్రామ సర్పంచ్ తోపుకొండ పావని చెన్నయ్య వెల్లడి......





**రంగారెడ్డి జిల్లా బ్యూరో. సెప్టెంబర్ 4. ప్రజావాణి.** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని శ్రీ సీతారాంపూర్ గ్రామంలో నీ. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం. పున.. నిర్మాణంలో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు..బాలాలయం .. ప్రారంభం తదుపరి స్వామి వారి విగ్రహాలను తరలింపు చేయు కార్యక్రమం ఉంటుందని గ్రామ సర్పంచ్ తోపుకొండ పావని చెన్నయ్య. ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పునర్నిర్మాణ కార్యక్రమంలో సీతారాంపూర్ గ్రామ ప్రజలు. భక్తులు భారీ ఎత్తున పాల్గొని స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కాగలరని కోరారు. దేవాదాయ శాఖ ఈవో శ్రీనివాస శర్మ. గ్రామ సర్పంచ్ తోపుకొండ పావని చెన్నయ్య ఉపసర్పంచ్ మరియు గ్రామ పాలకవర్గం సీతారాంపూర్ గ్రామ ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ తోపుకొండ పవన్ చెన్నయ్య కోరారు.

# మంథని పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిని సత్కరించిన మంత్రి శ్రీధర్ బాబు

- క్రైస్తవ సమాజ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా మంత్రి శ్రీధర్ బాబు

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి**మంథని డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా ఎన్నికైన పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్ శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సత్కరించారు.మంథని డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్ ఎన్నికైన సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవ సమాజ





అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, క్రైస్తవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మంథని డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సమాజ సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అంబికా ఫంక్షన్ హాల్ యాజమాన్యం విజ్ఞప్తి





**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 4** సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్‌పేట్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబికా ఫంక్షన్ హాల్ వద్ద డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఫంక్షన్ హాల్ యాజమాన్యం కోరుతోంది.అంబికా ఫంక్షన్ హాల్ యాజమాని కొలగల్ల నర్సింలు మాట్లాడుతూ.. తన ఫంక్షన్ హాల్ గోడ పక్కన ఉన్న డ్రైనేజీ సమస్యపై పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు, కార్యదర్శికి, గ్రామ సర్పంచ్‌కు, సంబంధిత వార్డు మెంబర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రైనేజీ సక్రమంగా లేకపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు సమస్యను పరిశీలించి, డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.తక్షణమే సమస్యను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, వార్డు మెంబర్‌ను అంబికా ఫంక్షన్ హాల్ యాజమాన్యం విజ్ఞప్తి చేసింది

శనివారం,
సెప్టెంబర్ 05, 2026

మన సమగ్ర ప్రజావాణి
తెలుగు డైలీ



# ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి,కాప్రా మండలం

- నూతన అధ్యక్షులు గా పరమేష్ మాదిగ,కొత్త నరేష్ మాదిగ నియామకం.



**జవహర్ నగర్ సెప్టెంబర్ 4 ( ప్రజావాణి ప్రతినిధి వెంకటేష్)** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ చంద్రపురి కాలనీలో పానుగంటి బాలయ్య కమిటీ హాల్లో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కేశపాక రామచందర్ మాదిగ మాజీ కార్పొరేట. పానుగంటి బాబు.హాజరయ్యారు. కాప్రా మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు , పరమేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా మొగిలి పాక రమేష్. మహాజనహుజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులుగా. కొత్త నరేష్ మాదిగ నూతన అధ్యక్షులను అధికార ప్రతినిధిగా సామి. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోయాడ వెంకటేష్ యువజన సంఘం అధ్యక్షులు జేసుదాస్ చక్రవర్తి. సీనియర్ జర్నలిస్టులు కొన్ని వేణు అంబాల విష్ణు. వెంకటేష్ గ్యాదర్ స్వామి. శీను సీనియర్ నాయకులు మాట్ల శ్రీను మొగిలి పాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సై చాకచక్యం..యూజ్ చేసిన టెక్నాలజీ

- చిక్కిన ఆక్సిడెంట్ కారు అదుపులో డ్రైవర్..
- ఎస్సై కరుణాకర్



**ప్రజావాణి,నెల్లికుదురు:** యాక్సిడెంట్ చేసి తప్పించుకు తిరుగుతున్న డ్రైవర్ తో పాటు కారును మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఎస్ఐ గంగారపు కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు.ఎస్సై కరుణాకర్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు.ఆగస్టు 24న, నెల్లికుదురు మండలం రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన తూల్ల శ్రీధర్, గడ్డమీది వెంకన్న తో పాటు ఈయన కూతురు స్వప్న బైక్ పై తొర్రూరు నుండి రాజుల కొత్త పల్లికి వస్తున్న క్రమంలో నెల్లికుదురు వైపు నుంచి వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో బైక్ పై ఉన్న వారికి రక్త గాయాలయ్యాయి. బాధితుడు తూల్ల శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢీ కొట్టిన కారు నెం.టీఎస్–09–ఇ–2056 ఆధారంగా కేసు నమోదు చేసుకొని సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా శుక్రవారం సంబంధిత కారును పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బుర్హాన్ పల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ బానోతు సతీష్ సంబంధిత కారుకు దొంగ నెంబర్ ప్లేట్ బిగించుకొని తిరుగుతున్నప్పటికీ ఎస్సై చాకచక్యంగా పట్టుకొని డ్రైవర్ సతీష్ ను అదుపులోకి తీసుకొని కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో చిన్నారుల సందడి శ్రీకృష్ణుడిగా రుద్రాన్ష్



**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 04:**అందరినీ ఆకట్టుకున్న అపురూప వేషధారణలు రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక చిన్నారులు రుద్రాన్ష్ ఆద్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారి శ్రేయస్ ముద్దుముద్దుగా బాలకృష్ణుడి వేషంలో, మురళి పట్టుకుని, నెమలిపింఛం తలపాగాతో, ముత్యాల హారాలతో అందంగా ముస్తాబై అందరి మనసులు దోచుకున్నాడు. అతనితో పాటు ఆద్య గోపికగా సంప్రదాయ వేషధారణలో కనిపించి, వేడుకకు మరింత శోభను తీసుకొచ్చింది.గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు చిన్నారుల ముచ్చటైన వేషధారణలను తిలకించి పరవశించిపోయారు. ఫోటోలు, వీడియోలు తీసుకుంటూ, పండుగ సందడిని ఆస్వాదించారు. బాలగోపాలుడి రూపంలో ముస్తాబైన శ్రేయస్‌ను చూసి "సాక్షాత్తు కృష్ణుడే ఇక్కడ అవతరించాడా" అన్నట్టుగా భక్తులు మురిసిపోయారు.చిలిపి నవ్వులతో బాలకృష్ణుడు..చేతిలో వేణువుతో మురళీధరుడు..గోపికల మనసు దోచిన గోపాలుడు..ఎ వేణుగానంతో మురిసిన బృందావనం..నందుడి ఇంట వెలసిన నందలాలుడు..భక్తుల హృదయాల్లో కొలువైన జగన్నాథుడు..కృష్ణుడి లీలలతో పులకించిన లోకం..ఈ చిన్నారుల వేషధారణ గ్రామంలో పండుగ శోభను రెట్టింపు చేసింది. కొత్తూరు మండలంలో ప్రతి ఏటా జన్మాష్టమిని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు!

# మానవ హక్కుల పరిరక్షణకు సునీత సంటి సారథ్యం

- హక్కుల ఉల్లంఘనపై గళమెత్తే బాధ్యతకు ఎంపిక
- తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ హన్మకొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియామకం



**హన్మకొండ:**తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ హన్మకొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సునీత సంటి నియమితులయ్యారు. సంస్థ ఛైర్‌పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణి ఈ నియామకాన్ని ప్రకటించారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని, బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగేలా నిరంతరం పనిచేస్తామని సునీత సంటి తెలిపారు. హక్కుల ఉల్లంఘన జరిగిన ప్రతి సందర్భంలో ఫోరమ్ తరఫున గట్టిగా స్పందిస్తామని పేర్కొన్నారు.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఛైర్‌పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణికి, నియామకానికి కృషి చేసిన లిడా. సత్యనారాయణ దేవరకొండ (సతీష్)లితో పాటు తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.సునీత సంటి నియామకం పట్ల ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు

# (టీజే ఏ)జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ ఖాసీం



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ సయ్యద్ ఖాసీం( అక్షిత దిన పత్రిక బ్యూరో చీఫ్ ) నియమితులయ్యారు. టీజేఏ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా టీజేఏ జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నాగ స్వామికి టీజేఏ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# షాద్‌నగర్‌లో బాల గోకుల సమితి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- శ్రీకృష్ణ--గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు.. విజేతలకు బహుమతులు
- బాల గోకుల సమితిని అభినందించిన షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ
- భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలను చిన్నారులకు చేరువ చేయడమే లక్ష్యం: నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి





**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 04 :**శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని బాల గోకుల సమితి--షాద్‌నగర్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ--గోపికల వేషధారణ పోటీలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం షాద్‌నగర్‌లోని సాయిరాజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి బాల గోకుల సమితి అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం, అందె బాబన్న హాజరయ్యారు. సమితి ప్రతినిధులు వి. విజయ్‌కుమార్, జి. సత్యనారాయణ, స్వాతిరెడ్డి, వంశీకృష్ణ, ప్యాట అశోక్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారుల ఆటపాటలు, నృత్యాలు, శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం: ఏసీపీ లక్ష్మీనారాయణ

ఈ సందర్భంగా ఏసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, షాద్‌నగర్‌లో ఇంత పెద్ద స్థాయిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారుబి. చిన్నారులను మన సంస్కృతి, సంప్రదాయాలకు చేరువ చేసేలా కార్యక్రమాన్ని నిర్వహించిన బాల గోకుల సమితి అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని అభినందించారు.చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొనడం ద్వారా మన సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవడం సంతోషకరమని తెలిపారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

పిల్లలను భారతీయ విలువలతో తీర్చిదిద్దాలి: నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి

బాల గోకుల సమితి--షాద్‌నగర్ అధ్యక్షులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు నేటి తరానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, సమాజంపై ఉందన్నారు. పిల్లలను కేవలం విద్యలోనే కాకుండా భారతీయ విలువలు, నైతికత, సంస్కృతి, సనాతన సంప్రదాయాల పట్ల గౌరవంతో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు మన పండుగలు, సంప్రదాయాలపై ఆసక్తిని పెంచవచ్చన్నారు.గత మూడు సంవత్సరాలుగా బాల గోకుల సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని, ప్రతి ఏడాది ప్రజలు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు.

వేషధారణ పోటీల్లో విజేతలకు బహుమతులు

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన వేషధారణ పోటీలకు డీవీఎన్ స్వామి, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.కృష్ణుడి వేషధారణ విభాగంలో మొదటి బహుమతి దివిక్ష, రెండో బహుమతి విద్యాశ్రీ, మూడో బహుమతి మహేష్ సాధించారు. గోపికల వేషధారణ విభాగంలో మొదటి బహుమతి నిత్యశ్రీ, రెండో బహుమతి అర్పిత, మూడో బహుమతి దివ్యాంక అందుకున్నారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి చిన్నారికి ప్రత్యేక బహుమతులు అందించి ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గుప్తా, మనోహర్ రెడ్డి, చెట్ల వెంకటేష్, శ్రీనివాస్ చారి, హరీష్ ముదిరాజ్, విట్యాల నరసింహా, వెంకల్లో వెంకటేష్, సాయికుమార్, రిషికేష్, కాసోజు శివ, రమేష్, శ్రీరాం రెడ్డి,శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో సాయిరాజ్ ఫంక్షన్ హాల్ ఆహ్లాదకర వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారుల ఉత్సాహం, తల్లిదండ్రుల ఆనందంతో జన్మాష్టమి వేడుకలు సందడిగా సాగాయి. భవిష్యత్‌లో కూడా చిన్నారుల్లో భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు, నైతిక విలువలపై అవగాహన పెంపొందించేలా మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని బాల గోకుల సమితి నిర్వాహకులు తెలిపారు..

# దమరంచ గ్రామంలో కుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాల కార్యక్రమం



**ప్రజావాణి బీర్కూర్ :** కుక్కల ద్వారా వ్యాపించే రేబిస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం దమరంచ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామంలోని కుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. విజయ్ మరియు రైతునగర్ పశువైద్యాధికారి డా. మహేష్ నాయక్ పాల్గొని, కుక్కలకు రేబిస్ టీకా వేయించుకోవాల్సిన ఆవశ్యకతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కుక్కలు కరిచినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు, గాయాన్ని వెంటనే సబ్బు మరియు నీటితో శుభ్రం చేసుకోవడం, అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించడం వంటి అంశాలను వివరించారు. అలాగే, పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా యాంటీ రేబిస్ టీకాలు వేయించడం ద్వారా రేబిస్ వ్యాధిని నివారించవచ్చని ప్రజలకు సూచించారు. గ్రామంలో వీధి కుక్కల నియంత్రణ, వాటి పట్ల జాగ్రత్తలు మరియు రేబిస్ నివారణ చర్యలపై కూడా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో దమరంచ గ్రామ సర్పంచ్ బోయికిన్ శంకర్, పశుసంవర్ధక శాఖ పారావెట్ సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ ఉచిత టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# తలలేని మొండెంలా ఎస్సీ కార్పొరేషన్

- రూ. వెయ్యి కోట్లు కేటాయించి కార్పొరేషన్‌కు జీవం పోయాలి
- దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి
- కెవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు
- కెవిపిఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య




**ప్రజావాణి హనుమకొండ సెప్టెంబర్ 4 హనుమకొండ, సెప్టెంబర్ 4:** ఒకప్పుడు దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ప్రస్తుతం తలలేని మొండెంలా మారిందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు విమర్శించారు. 1974లో ఏర్పడిన ఎస్సీ కార్పొరేషన్‌ను గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేశాయని ఆరోపించారు. చేవెళ్ల ప్రకటనలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ కార్పొరేషన్‌కు రూ. వెయ్యి కోట్లు కేటాయించి తిరిగి జీవం పోయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో కెవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. రాజీవ్ యువశక్తి పథకం కింద 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్కరికైనా రుణం మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు.ఎస్సీ కార్పొరేషన్‌కు కార్యాచరణ ప్రణాళిక, తగిన బడ్జెట్ లేకపోవడంతో పథకాలు అమలు కావడం లేదని తెలిపారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సుమారు వంద రకాల పథకాలను అమలు చేసి దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కేవలం రెండు రకాల పథకాలకు మాత్రమే పరిమితం చేసి కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. వెంటనే రూ. వెయ్యి కోట్లు కేటాయించి ఎస్సీ కార్పొరేషన్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.

దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

భూసంస్కరణ చట్టం అనంతరం దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములకు పట్టాలు లేకపోవడంతో వాటిని సక్రమంగా వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందని స్కైలాబ్ బాబు అన్నారు. ఆయా భూముల్లో సాగు చేసుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతోపాటు రైతుబంధు, రైతుబీమా వంటి ప్రభుత్వ పథకాలను దళిత రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

గత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వేదికలు, చెత్త నిల్వ కేంద్రాల పేరుతో దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుందని ఆరోపించారు. చేవెళ్ల ప్రకటనలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. సాగుకు అవసరమైన అన్ని రకాల రాయితీలు, ప్రభుత్వ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములకు పట్టాల సాధన కోసం అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని ప్రకటించారు.

పెండింగ్ పరిహారాలు వెంటనే విడుదల చేయాలి

కెవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసుల్లో బాధితులకు రావాల్సిన పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి అందాల్సిన పెండింగ్ ప్రోత్సాహకాలను కూడా తక్షణమే అందించాలని కోరారు.

జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో దళితులు, పేదలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో కెవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య, సహాయ కార్యదర్శి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, ఇస్లావత్ రవీందర్, వేల్పుల రవీందర్, కోడెపాక సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి, సెప్టెంబర్ 04:**ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకులు, సంఘ సంస్కర్త,పత్రికా సంపాదకులు, హైదరాబాద్ మాజీ మేయర్ దివంగత కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ గారి జయంతి సందర్భంగా పరిగి పట్టణంలోని వారి విగ్రహానికి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (సర్ ) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి భూసేకరణ గెజిట్ విడుదల

- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. సీఎం రేవంత్‌రెడ్డికి జేఏసీ నాయకుల కృతజ్ఞతలు
- రిజర్వాయర్ ప్రాంతాన్ని సందర్శించి సంబరాలు చేసుకున్న షాద్‌నగర్ జేఏసీ నాయకులు




**షాద్ నగర్ ప్రజావాణి, సెప్టెంబర్ 4:** లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి మరో కీలక ముందడుగు పడింది. రిజర్వాయర్ నిర్మాణం కోసం భూసేకరణకు సంబంధించిన గెజిట్ విడుదల కావడంతో షాద్‌నగర్ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ప్రతిపాదిత స్థలాన్ని జేఏసీ నాయకులు సందర్శించి సంబరాలు నిర్వహించారు. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని ఇచ్చిన హామీని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నిలబెట్టుకున్నారని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.587 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో భూసేకరణ ప్రక్రియ ముందుకు సాగిందని తెలిపారు. తాజాగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గెజిట్ నంబర్ 140 ద్వారా 191 ఎకరాల భూసేకరణకు ప్రకటన విడుదల చేయడం శు భపరిణామమన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని హామీ ఇచ్చినా దానిని అమలు చేయలేదని విమర్శించారు. కేసీఆర్ నుంచి స్థానిక మాజీ ఎమ్మెల్యే వరకు రైతాంగానికి హామీలు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే షాద్‌నగర్ నియోజకవర్గంలోని రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. రిజర్వాయర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జనార్ధన్, వంగూరి గంగిరెడ్డి, నర్సన్‌గౌడ్, డైరెక్టర్ కరుణాకర్, బాదేపల్లి సిద్దార్థ, గొర్ల రాము, గడ్డం జంగయ్య, నర్సింలు, గణేష్, నక్క బాల్‌రాజ్, కృష్ణయ్య, మందారం నర్సింలు, పరంజ్యోతి, బి.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

- ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలి: చామకూర భద్రారెడ్డి




**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని 8వ డివిజన్ అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పోచారం డివిజన్ ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమా నికి మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠం చైర్మన్ చామకూర భద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థినికి స్కూటీలు, మహిళలకు నెలకు రూ.2,500, యువతకు ప్రతి ఏటా లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోందని, దీంతో ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో ప్రజలను కలిసేందుకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే తమ నిరసన కార్యక్రమాలకు ఏర్పాటు చేసిన టెంట్లు, ఫ్లెక్సీలను పోలీసుల సహకారంతో తొలగించారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ఎవరూ అడ్డుకోలేరని, ఎన్ని ఒత్తిళు ,, కుట్రలు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేసి ప్రజలకు ప్రయోజనం కల్పించాలని భద్రారెడ్డి డిమాండ్ చేశారు. హామీల అమలులో నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, మాజీ రైతు సహకార సంఘం చైర్మన్ దొంకిని బిక్షపతిగౌడ్, ఘట్‌కేసర్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, సామల సందీప్ రెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, అబ్బావతిని నరసింహ, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: MLA చింత ప్రభాకర్

- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ తట్టుకోలేరు
- హరీశ్ రావు, కేటీఆర్ సభలో అడుగుపెడితే మంత్రులకు ముచ్చెమటలు
- వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: MLA చింత ప్రభాకర్
- సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా




**మన ప్రజావాణి ప్రతినిధి సంగారెడ్డి సెప్టెంబర్ 4** ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఆ హామీల అమలులో "మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడప దాటడం లేదు" అన్న చందంగా వ్యవహరిస్తోందని మీూా చింత ప్రభాకర్ విమర్శించారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నిరసన ధర్నా నిర్వహించింది.

కేసీఆర్ వస్తే రేవంత్‌కు తట్టుకోలేరు..

అసెంబ్లీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అడుగుపెడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేని పరిస్థితి వస్తుందని బీఆర్ఎస్ చింత ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే హరీశ్‌రావు, కేటీఆర్ సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటేనే ముఖ్యమంత్రి, మంత్రులు "నోట్లో నాలుక లేనట్టుగా.. సమాధానం కోసం తడబడుతున్నారని" ఎద్దేవా చేశారు.

"చెప్పేది శ్రీరంగనీతులు.. చేసేది తలకిందుల పనులు" అన్నట్టుగా కాంగ్రెస్ పాలన సాగుతోందని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.

వృద్ధులకు రూ.4,000 పింఛన్ హామీ ఏమైంది?

ఎన్నికల సమయంలో వృద్ధులకు నెలకు రూ.4,000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా వృద్ధులను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు.

"మాట ఇచ్చి మడమ తిప్పడం ప్రజలకు ఆమోదయోగ్యం కాదు.." అని పేర్కొంటూ, వృద్ధులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మహిళలకు రూ.2,500 ఎక్కడ?

మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు.

మహిళలకు నెలనెలా రూ.2,500 అందిస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

"ఆడబిడ్డల ఓట్లతో అధికారంలోకి వచ్చి.. ఆడబిడ్డలకే ఇచ్చిన మాటను మరిచిపోతే ప్రజలు చూస్తూ ఊరుకోరు" అని హెచ్చరించారు.

వికలాంగులకు రూ.6,000 పింఛన్ హామీ ఏమైంది?

వికలాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ హామీని అమలు చేయకుండా వికలాంగులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.

వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాటా?

"ఎద్దు పోయిన తర్వాత గోతులు తవ్వినట్టుగా.. అధికారంలోకి వచ్చాక హామీలను పక్కన పెట్టడం సరికాదు" అని విమర్శించారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులు కాంగ్రెస్‌పై నమ్మకంతో ఓటు వేశారని, ఇప్పుడు అదే ప్రజలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

"హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు"

వృద్ధులకు రూ.4,000 పింఛన్, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, వికలాంగులకు రూ.6,000 పింఛన్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ TNGOs రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి, జుబేదా, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఫకీర్ టేక్య తండలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

- పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: మహేష్ గౌడ్




**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4:** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ డీసీసీ ఉపాధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ అన్నారు. ఎదులాబాద్ 7వ డివిజన్ పరిధిలోని ఘనపురం గ్రామం ఫకీర్ టేక్య తండలో లబ్ధిదారుడు వద్యా ముడవత్ కుమార్ నాయక్ నూతన ఇందిరమ్మ ఇంటిని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నూతన ఇంటి ప్రారంభంతో లబ్ధిదారుల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఘనపురం మాజీ సర్పంచ్ వేముల మమత గౌడ్, ఎదులాబాద్ 7వ డివిజన్ అధ్యక్షుడు సామల అమరేందర్, కవాడి మాధవ్‌రెడ్డి, జవాజీ సత్తయ్య, వద్యా జైందర్ నాయక్, వద్యా చాంది, మెట్టు రమేష్, డొంకెన శంకర్‌గౌడ్, నానావత్ సురేష్ నాయక్, పైళ్ల లతారెడ్డి, నానావత్ శివాజీ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**కూకట్పల్లి లో రాధమ్మ వేడుకల్లో చిన్నారి వేషధారణలు ఎంతో ముద్దుగా, విశేషంగా ఆకట్టుకుంటాయి. పండుగ రోజున చిన్న ఆడపిల్లలను "రాధమ్మ" (రాధారాణి) లా అలంకరించడం మన సాంప్రదాయంలో ఒక అందమైన ఆచారం.**




**కూకట్పల్లి విలేజ్ ప్రజావాణి సెప్టెంబర్ 4 ప్రతినిధి మునిపల్లి నరేష్ యాదవ్.** కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులకు గోపిక వేషధారణ వేయించడం ఒక అందమైన సంప్రదాయం. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన ఇండ్లలో, పాఠశాలల్లో చిన్నారి ఆడపిల్లలను రాధమ్మలా, గోపికల్లా ముస్తాబు చేసి మురిసిపోతుంటారు. ఓణీ (దుపట్టా): తలపై నుండి ఓణీని ముసుగులాగా లేదా పక్కకు అందంగా సర్దుకుంటారు. కృష్ణాష్టమి పండుగ రోజున అమ్మాయిలు కూడా రాధమ్మలా లేదా కృష్ణుడిలా అలంకరించుకుని వేడుకల్లో పాల్గొంటారు. రాధమ్మ అలంకరణ: (పంచె కట్టి, చేతిలో పిల్లనగ్రోవి, తలపై నెమలి పించం పెట్టి) అలంకరించవచ్చు.

# నేడు బోడుప్పల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మేడిపల్లి సెప్టెంబర్ 04 (మన ప్రజావాణి)** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరాను అందించేందుకు బోడుప్పల్ సబ్ స్టేషన్ లో 33 కెవి విద్యుత్ టవర్ ఏర్పాటు పనుల కారణంగా శనివారం బోడుప్పల్ బాలాజీ హిల్స్, హేమ నగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చిలుకానగర్ ట్రాన్స్ కో అసిస్టెంట్ ఇంజినీర్ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సాయి దుర్గా నగర్, గాయత్రి హిల్స్, మల్లయ్య నగర్,వాసవి నగర్, సప్తగిరి కాలనీ, నార్త్ బాలాజీ హిల్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల కలిగే అసౌకర్యానికి చింతి స్తున్నామని,సరఫరా నిలిచిపోయే సమయంలో వినియోగదారులు సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# టి వై జె ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చెల్మెడ అనిల్ కుమార్ నియామకం



**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 4** సంగారెడ్డి:తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి వై జె ఎఫ్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చెల్మెడ అనిల్ కుమార్ నియమితులయ్యారు. టి వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లిడా. తనుగుల జితేందర్ రావులి ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లిషేక్ మెహబూబ్‌లి ఆధ్వర్యంలో చెల్మెడ అనిల్ కుమార్‌ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, యువ జర్నలిస్టుల సంక్షేమం కోసం టి వై జె ఎఫ్ మరింత బలోపేతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని చెల్మెడ అనిల్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లిటి వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా, పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్‌లి తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూరు మండలం బరంగేడిగి గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు



**ప్రజావాణి ప్రతినిధి బీర్కూర్:** బరశీగేఏడిగి గ్రామంలో భగత్ సింగ్ శాఖ (RSS) ఆధ్వర్యంలో గ్రామంలో కబడ్డీ, పోటీలు నిర్వహించి ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమనీకి ముఖ్యఅతిథిగా గ్రామ వికాస్ ప్రముఖ్ నాచారం . హనుమాన్లు గారు విచ్చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌటిక్ వార్ . మనోజ్ గారు, ఉప మండల ప్రముఖ్ గంగా ప్రసాద్ గ్రామ యువత నాగెళ్ల .సాయికిరణ్ , బత్తిని మనోజ్, బొజ్జ రవికుమార్ యువత పిల్లలు పాల్గొన్నారు

# కృష్ణాష్టమి పండుగ రోజున చిన్ని కృష్ణుడు గోపిక




**ప్రజావాణి సెప్టెంబర్ 4** కమలాపూర్ మండల్ కృష్ణాష్టమి వేడుకలు చిన్నారులు కృష్ణుడు మరియు గోపికల వేషధారణలో అలంకరించి మురిసిపోవడం వలన సాంప్రదాయం లో ఒక ప్రత్యేకత కృష్ణాష్టమి వేడుకలు గోపిక వేషధారణ వేషాలంకరణ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా తల్లిదండ్రులు తమ చిన్నారి పాపలను గోపికల ముద్దుగా అలంకరిస్తారు కావలసిన వస్తువులు రూమీ లేదా ప్రత్యేక గోపిక డ్రెస్సులు ముత్యాలు దండలు మరియు కాళి గజ్జలు ఉపయోగిస్తారు ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని రాధాగోళికల వేషధారణలో సందడి చేశారు వారిని ఆకట్టుకునే వేషధారణలు పలువురిని ఆకర్షించాయి సాంస్కృతిక సాంప్రదాయాలు కృష్ణాష్టమి రోజున ఇంట్లోని చిన్నారులకు కృష్టుడి గోపికల వేషాధన వేసి పూజలో కూర్చోబెట్టడం ఆనవాయితీ శాస్త్రాల ప్రకారం చిన్నారులు నిష్కలమైన సమస్యలు వాటిలో సాక్షాత్తు పరమాత్మ నివసిస్తాడు గోపికల దేశాధరణ పిల్లల ను శ్రీకృష్ణుడి అమితంగా ప్రేమించిన గోపికలు మరియు రాధికల అలంకరిస్తారు

# ఘట్‌కేసర్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 4:** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఘట్‌కేసర్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించి శ్రీకృష్ణుడికి నైవేద్యాలు సమర్పించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమాలు చిన్నారులు, యువతను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికలు, మహర్షి అగస్త్యుడు తదితర వేషధారణల్లో అలరించారు. వారి వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'గోవిందా.. గోపాలా' అంటూ కృష్ణనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. భక్తి, ఆనందోత్సాహాల మధ్య జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన

- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**షాద్ నగర్ ప్రజావాణి సెప్టెంబర్ 04:** నియోజకవర్గంలోని నందిగామ మండల కేంద్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నందిగామ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంజయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. మహిళలు, రైతులు, వికలాంగులు, వృద్ధులు, పేదల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతులకు ఇచ్చిన హామీలు, వికలాంగుల పింఛన్ల పెంపు, కేసీఆర్ కిట్ పథకం, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకంలో తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేదలపై భారం మోపుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ, శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకట్‌రెడ్డితో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత, అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికపై అఘాయిత్యం.. ఇద్దరు నిందితులు అరెస్టు

- 112కు సమాచారం రావటంతో వెలుగులోకి ఘటన.. రామచంద్రాపురం పోలీసుల దర్యాప్తు




**రామచంద్రాపురం, సెప్టెంబర్ 4 (ప్రజావాణి):** బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేసులో ఇద్దరు నిందితులను రామచంద్రాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 3వ తేదీ రాత్రి అర్ధరాత్రి సమయంలో సుమారు 1.50 గంటలకు రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్‌కు చెందిన 112 సిబ్బందికి ఓ బాలిక ఇద్దరు వ్యక్తులతో కలిసి మోటార్‌సైకిల్‌పై అనుమానాస్పదంగా వెళ్తోందని సమాచారం అందింది. వెంటనే రాత్రి విధుల్లో ఉన్న ఆర్‌సీ పురం ఎస్‌ఐ ప్రియదర్శిని ఘటనా స్థలానికి చేరుకుని బాలికను విచారించారు. తనను రాజు అనే ఆటో డ్రైవర్ లింగంపల్లి నుంచి ఆటోలో ఇస్నాపూర్‌కు తీసుకెళ్లాడని, అక్కడ అతడి స్నేహితుడు బలరాం గదిలో తనపై అఘాయిత్యానికి పాల్పడ్డారని బాలిక పోలీసులకు తెలిపింది. అనంతరం బలరాం కూడా తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని పేర్కొంది. ఆ తర్వాత ఇద్దరు వ్యక్తులు బాలికను బైక్‌పై చందానగర్‌లోని ఆమె ఇంటికి తీసుకెళ్తుండగా, మార్గమధ్యంలో బాలిక భయపడి అరవడంతో స్థానికులు 112కు సమాచారం అందించారు. దీంతో ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. గతంలో కూడా బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ దేశిని కోటిహాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు
- అబ్బరవేన రాజు యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మ దిన వేడుకలు





**జమ్మికుంట సెప్టెంబర్ 4 ( ప్రజావాణి)** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారుఅబ్బరవేన రాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తిశ్రద్ధలు ఉత్సాహభరిత వాతావరణంలో వైభవంగా సాగాయి. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు చిన్నారులు శ్రీకృష్ణుడు రాధాదేవి వేషధారణలో ఆకట్టుకోగా భక్తుల కృష్ణనామస్మరణతో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ జమ్మికుంట మాజీ వైస్ చైర్మన్ దేశిని కోటిహాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశ్రీకృష్ణుడి బోధనలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకమని అన్నారు. ధర్మాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ సత్యం న్యాయం మానవతా విలువలను పాటించాలని పిలుపునిచ్చారు శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అబ్బరవేన రాజు యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితంబోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారుసమాజంలో శాంతి సోదరభావం ఐక్యత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కృష్ణాష్టమి వేడుకల్లో యాదవ సంఘం నాయకులు భక్తులు యువకులు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు దీంతో జమ్మికుంట పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి: పాట పాడి, తబలా వాయించిన జగ్గారెడ్డి



**మన ప్రజావాణి ప్రతినిధి సంగారెడ్డి సెప్టెంబర్:4** సంగారెడ్డి పట్టణంలోని శ్రీరామ మందిరంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి భక్తులతో కలిసి పాటలు పాడుతూ ఉత్సాహపరిచారు. భక్తులు ఆలపించిన పాటలకు స్వయంగా తబలా వాయిస్తూ కార్యక్రమంలో సందడి చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మల రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# అడవి ఆక్రమణలపై అటవీ శాఖ ఉక్కుపాదం: ఛత్తీస్‌గఢ్ వలసదారుల ఖాళీ... ప్రదేశం తరలింపు!



**వెంకటాపురం (నూగూరు), సెప్టెంబర్ 04 (ప్రజావాణి):** మండల కేంద్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆక్రమణలకు పాల్పడుతున్న వలసదారులపై అటవీ శాఖ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్ నుండి అక్రమంగా వలస వచ్చి అటవీ భూములను ఆక్రమిస్తున్న వారిని గురువారం అధికారులు అక్కడి నుండి ఖాళీ చేయించి వేరే ప్రాంతానికి తరలించారు. చెట్లు నరికివేత...తాత్కాలిక నివాసాలు: ఛత్తీస్‌గఢ్ ప్రాంతం నుండి వచ్చిన కొంతమంది వలసదారులు వెంకటాపురం మండల పరిధి లోని దట్టమైన అటవీ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి గుడారాలు,తాత్కాలిక నివాసాలు (పాకలు) ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా, నివాసాల సాకుతో విలువైన అటవీ వృక్షాలను అడ్డగోలుగా నరికివేస్తూ, భూమిని ఆక్రమించుకు నేందుకు యత్నిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. అటవీ శాఖ మెరుపు దాడులుఅటవీ భూముల ఆక్రమణ, చెట్ల నరికివేతపై సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్రమంగా నిర్మించుకున్న నివాసాలను వెంటనే తొలగించి, ఆక్రమణదారులను అక్కడి నుండి ఖాళీ చేయించారు. అడవుల రక్షణ దృష్ట్యా వారికి నచ్చజెప్పి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించినా, పచ్చని చెట్లను నరికివేసినా సహించేది లేదని అటవీ అధికారులు స్పష్టం చేశారు. అనుమతి లేకుండా అటవీ సరిహద్దుల్లోకి ప్రవేశించి చెట్లకు హాని కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అటవీ సంపదను కాపాడుకోవడంలో ప్రజలు కూడా సహకరించాలని అధికారులు కోరారు.

# వీధి కుక్కల దాడిలో వృద్ధుడు మృతి



**దండేపల్లి, సెప్టెంబర్ 4 (సక్రమ ప్రజా పాలన):** దండేపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల దాడిలో ఓ వృద్ధుడు మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుడైన ఓరగంటి పోశం (80) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుమారు ఆరు వీధి కుక్కలు ఇంట్లోకి ప్రవేశించి వృద్ధుడిపై దాడి చేశాయి. తీవ్ర గాయాల తో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి సెప్టెంబర్ 4** భజన చేస్తూ ఊరేగింపు, ఉట్టి కొట్టే కార్యక్రమం లో పాల్గొన్న జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు సంగారెడ్డి పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద గల రామ్ నగర్ రామ్ మందిర్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని రామ్ మందిర్ పరిసర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ మందిర్ ఆవరణలోని శ్రీకృష్ణుడి ఆలయంలో విగ్రహాన్ని ఊయలలో ఉంచి నిర్వహించిన డోలారోహణం కార్యక్రమంలో జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామ్ మందిర్ పురవీధుల్లో భజనలు, కోలాటాలతో 12 ఉట్టి కుండలతో ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు. భక్తుల సందడి నడుమ సాగిన ఈ ఊరేగింపు అనంతరం రామ్ మందిర్ కమాన్ వద్ద సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జగ్గారెడ్డి స్వయంగా ఉట్టి కొట్టి భక్తులను ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి గీతాలు, భజనలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో రామ్ మందిర్ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి

# మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ గ్రంథాన్ని మేకల విష్ణు అందజేశారు.



**నడి కూడా ప్రజావాణి సెప్టెంబర్ 4** ఈ సందర్భంగా మేకల విష్ణు మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు మాత్రమే కాకుండా ప్రతి ఇంటిలోనూ భారత రాజ్యాంగ పుస్తకం ఉండాలని అన్నారు. దేవుడి చిత్రాలు ప్రతి ఇంటిలో ఎలా ఉంటాయో, అదేవిధంగా భారత రాజ్యాంగ గ్రంథం కూడా ప్రతి ఇంటిలో, ప్రతి విద్యార్థి వద్ద, ప్రతి యువతి వద్ద ఉండాలని ఆకాంక్షించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం వంటి విలువలను తెలియజేస్తుందని అన్నారు. దేశంలోని పరిపాలన, న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థతో పాటు పౌరుల హక్కులు, బాధ్యతలకు సంబంధించిన అనేక అంశాలు రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయని తెలిపారు. భారతదేశం లిఖిత రాజ్యాంగాన్ని కలిగిన గొప్ప ప్రజాస్వామ్య దేశమని పేర్కొంటూ, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని వాటిని ఆచరించడం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం మరింత బలోపేతం అవుతాయని మేకల విష్ణు అన్నారు.

# అడ్యాల గనిలో వరుస ప్రమాదాలు..

- కార్మికుల ప్రాణాలతో చెలగాటమా...? ● డిజిఎంఎస్ తో విచారణ జరిపించాలి.
- బిజెపి నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబరు 4** రామగిరి మండలం అడ్యాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో వరుసగా చోటు చేసుకుంటున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేపీ ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తాజాగా జరిగిన ప్రమాదంలో ఐదుగురు కార్మికులు గాయపడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. కార్మికుల భద్రత విషయంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని కోరారు. అడ్యాల గనిలో జరిగిన ప్రమాదాలకు గల కారణాలను సమగ్రంగా వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదంలో ఉపయోగించిన ఎస్బిఎల్ ఎయిర్ ట్యాంకర్‌తో పాటు గనిలో వినియోగిస్తున్న పరికరాలు,సామగ్రి నాణ్యతపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. నాసిరకం సామగ్రి, పరికరాల లోపాలు లేదా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగాయా అనే అంశాలపై విచారణ జరపాలని సూచించారు. ప్రమాదం జరిగిన ప్రతిసారీ కార్మికులను తాత్కాలికంగా నచ్చజెప్పడం కాకుండా ప్రమాదాలకు దారితీస్తున్న అసలు కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో బాధ్యులైన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సింగరేణి యాజమాన్యం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల భద్రత కోసం పనిచేయాల్సిన యూనియన్ నాయకులు కూడా ఘటనలపై స్పందించి కార్మికుల పక్షాన నిలవాలని కోరారు. అడ్యాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో భద్రతా ప్రమాణాలపై డీజీఎంఎస్ అధికారులు తక్షణమే స్వతంత్రంగా విచారణ చేపట్టాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. విచారణలో నిబంధనల ఉల్లంఘన,పరికరాల లోపాలు లేదా అధికారుల నిర్లక్ష్యం వెలుగుచూస్తే సంబంధిత బాధ్యులపై శాఖాపరమైన,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల ప్రాణ భద్రతే అత్యంత ప్రాధాన్యమని, ప్రమాదాలను కప్పిపుచ్చే ధోరణికి స్వస్తి పలకాలని ఆయన పేర్కొన్నారు.

# పలాస కేంద్రంగా పేదోడి బియ్యము ఒడిశాకు అక్రమ రవాణా ?

- పౌర సరఫరా ల శాఖ కనుసన్నల్లో రేషన్ మాఫియా..!
- డీఎస్‌వో స్థాయి నుంచి వీర్వోల వరకు మామ్మోళ్ల మత్తు..!
- ఓ సూర్యనికి అండగా చంద్రులెందరూ ?
- నియోజక వర్గానికి రేషన్ బియ్యము కింగ్ అనలుగురే ?










**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజకవర్గం లో పేదోడి బియ్యము ఒడిశాకు తరలి పోతున్న ఇక్కడ అధికారులు పట్టించు కోవడం లేదన్నా విమర్శలు ఉన్నాయి. మధ్య దళారీలు తో ఒప్పందం.కుదుర్చుకున్న పలాస సిండికేట్ పేదల బియ్యం అక్రమ అమ్మకాలు సాగుతున్నాయి. నెలకు కోట్ల రూపాయల అక్రమ రేషన్ ఆదాయేమే అన లుగురు తో సాగుతుంది.
పట్ట. పగలే రేషన్ బియ్యము అక్రమ రావణ సాగుతుంది.
ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా రేషన్ మాఫియా చేతుల్లోకి వెళ్ళిపోయిందనీ. చెప్పక తప్పదు.
పేదలకు చేరాల్సిన లక్షల టన్నుల బియ్యం పక్కదారి పడుతుంటే.. దానికి పౌర సరఫరాల శాఖ అధికారులే అండగా నిలుస్తున్నా ఆరోపణలు ఉన్నాయి.. డీఎసఓ స్థాయి నుంచి కిందనున్న ఏఎసఓ, ఆరఐ, వీఆర్వోల వరకు నెలవారీ మామూళ్లకు కక్కుర్తి పడి పేదల బియ్యం బియ్యము అక్రమ రావణ సాగుతుంది.
రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలు పై రెవిన్యూ అధికారులు మౌనము ఎందుకో?
పలాస నియోజక వర్గం లో పేదల బియ్యం అక్రమ అమ్మకాలు పై రెవిన్యూ అధికారులు నోరు మెదపడం లేదని పలువురు పేర్కొంటున్నారు.నెలకు కోట్ల రూపాయలు వరకు పేదల బియ్యం తో అక్రమ సంపాదన జరుగుతుంది. జిల్లా అధికారులు పలాస లో జరుగుతున్న పేదల రేషన్ బియ్యము అక్రమ అమ్మకాల పై ఎప్పుడూ చర్యలు ఎప్పుడో?

# విద్యుత్ సరఫరా అంతరాయం

**నారాపల్లి, సెప్టెంబర్ 4:** విద్యుత్ సర్వీసుల విడుదలకు సంబంధించి నిర్మాణ పనుల కారణంగా శనివారం (సెప్టెంబర్ 5) మధ్యాహ్నం 3 నుంచి 3.30 గంటల వరకు ప్రతాప్‌సింగారం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ విక్రమ్ బుక్యా తెలిపారు.విద్యుత్ ప్రభావిత ప్రాంతాలు కొర్రెముల, మక్తా గ్రామాలు, ఎల్లమ్మ కాలనీ, బాలాజీనగర్, సదాతల్లిగూడ, సుప్రభాత్ టౌన్‌షిప్ తదితర ప్రాంతాలపై ఉంటుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

# రఘునాధపాలెం లో కన్నతల్లి ని దారుణంగా హత్య చేసిన కొడుకు.

**హుజూర్నగర్ సెప్టెంబర్ 4 (ప్రజావాణి)**
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం లోని రఘునాథపాలెం లో తాగుడుకు బానిసైన కుమారుడు కన్నతల్లిని రోకలిబండతో తలపై మోది హత్య చేసిన ఘటన కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం షేక్ సుభాని (30) గ్రామంలో వేరే వాళ్ళ పెళ్లి జరుగుతుండగా తాగుడుకు డబ్బులు ఇవ్వాలని తల్లి షేక్ సైదాబీ (50) తో గొడవపడి మధ్యాహ్నం సమయంలో రోకలిబండతో దాడి చేశాడు. తీవ్ర గాయాలతో తల్లి అక్కడికక్కడే



మృతి చెందింది.షేక్ సుభాని తాగుడుకు బానిస అవడంతో అతని భార్య ఏడాది క్రితమే వెళ్లిపోవడంతో తల్లితో కలిసి ఉంటున్నాడు. అప్పుడప్పుడు పెయింటింగ్ పనులు చేస్తూ వచ్చే డబ్బులు కూడా ఇంట్లో ఇవ్వకుండా తన అవసరాలకు, తాగుడుకు ఖర్చు చేసుకునేవాడు, తాగుడుకి డబ్బుల కోసం తరచూ తల్లిని వేధించేవాడని గ్రామస్తులు తెలిపారు. నిందితుడుని మఠంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకొని,ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గూడెం గ్రామంలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు





**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 4**
చిన్నంబావిమండలం గూడెం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల నడుమ శ్రీకృష్ణుడి ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ధర్మ పరిరక్షణ, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీకృష్ణుడు అవతరించిన పవిత్రమైన రోజే జన్మాష్టమి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో దాత మేకల శాంతయ్య యాదవ్ తులం వెండి స్వామి వారికి సమర్పించారు. ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని బత్తుల మోహన్ యాదవ్ ముందుండి నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో గ్రామస్థులు.యాదవ సంఘం నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లపై విస్తృత అవగాహన కల్పించాలి

- ఏ ఐ సెంటర్ కోఆర్డినేటర్లు అడ్మిషన్ల పై దృష్టి సారించాలి.
- జిల్లా కోఆర్డినేటర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ డా.వి.జయ ప్రకాష్ నాయుడు కోఆర్డినేటర్లకు సూచన.



**చిత్తూరు, సెప్టెంబర్ 4: ప్రజావాణి:** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న ఏపీ ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లపై విస్తృతంగా అవగాహన కల్పించి, అడ్మిషన్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ వి.జయప్రకాష్ నాయుడు జిల్లా ఏఐ కోఆర్డినేటర్లకు సూచించారు. జిల్లాలోని ఏపీ ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల ఏఐ కోఆర్డినేటర్ల ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, చదువుకోవాలనే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ చక్కటి విద్యా అవకాశాలను కల్పిస్తోందన్నారు. వివిధ కారణాలతో మధ్యలో చదువు నిలిపివేసిన వారు, గ్రామీణ ప్రాంతాల యువత, బాలికలు, మహిళలు, పురుషులు, అలాగే ప్రైవేటు, ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న వారికి విద్యను కొనసాగించే అవకాశం ఓపెన్ స్కూల్ ద్వారా లభిస్తుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ప్రభుత్వం అనుమతితో నిర్వహిస్తున్న అధ్యయన కేంద్రాల్లో అర్హులైన అభ్యాసకులు అడ్మిషన్లు పొందవచ్చని ఆయన వివరించారు.

..... అడ్మిషన్‌కు ముఖ్యమైన అంశాలు!
ఏపీ ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతిలో ప్రవేశం పొందేందుకు అభ్యాసకుడికి 15 సంవత్సరాలు నిండి ఉండాలి.
తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల్లో ఏదైనా ఒక మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవచ్చు.
అందుబాటులో ఉన్న సబ్జెక్టుల నుంచి ఐదు సబ్జెక్టులను ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.
అభ్యాసకుల ఆసక్తి, అవసరాన్ని బట్టి అదనపు సబ్జెక్టును కూడా ఎంపిక చేసుకోవచ్చు.
ఇంటర్మీడియట్ కోర్సును నిర్ణీత నిబంధనల ప్రకారం ఒకే సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉంది.
అడ్మిషన్ పొందినప్పటి నుంచి ఐదు సంవత్సరాల వ్యవధిలో 9 పర్యాయాలు పరీక్షలు రాసే అవకాశం ఉంటుంది.
సరళమైన పరీక్షా విధానంలో సంవత్సరానికి రెండుసార్లు పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు.
అధ్యయన కేంద్రాల్లో సాధారణంగా ఆదివారాల్లో పాఠ్యాంశ బోధన నిర్వహిస్తారు.
అడ్మిషన్ పొందిన అభ్యాసకులు 30 రోజుల రాజా తరగతులకు హాజరయ్యేలా కోఆర్డినేటర్లు చర్యలు తీసుకోవాలి.
ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించే సమయంలో అభ్యాసకుల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తిగా నమోదు చేసి, సబ్మిట్ చేయడానికి ముందు మరోసారి పరిశీలించాలని డాక్టర్ ప్రకాష్ నాయుడు సూచించారు. దరఖాస్తు సబ్మిట్ చేసిన అనంతరం వివరాల్లో సవరణలకు అవకాశం ఉండదని తెలిపారు.
అభ్యాసకులు దివ్యాంగులైతే ఆన్‌లైన్ దరఖాస్తులో సంబంధిత దివ్యాంగుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఏఐ కోఆర్డినేటర్లకు సూచించారు.
జిల్లాలో ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లపై మరింత విస్తృతంగా అవగాహన కల్పించి, ప్రతి అధ్యయన కేంద్రంలో అడ్మిషన్ల నమోదు శాతాన్ని పెంచే విధంగా ఏఐ కోఆర్డినేటర్లు ప్రత్యేక దృష్టి సారించాలని, అడ్మిషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కోఆర్డినేటర్ డా.వి.జయ ప్రకాష్ నాయుడు కోరారు.

# అంధకారంలో గార్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం

- చిమ్మ చీకట్లో ఇబ్బంది పడ్డ రోగులు, మహిళలు






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి,సెప్టెంబర్ 04(ప్రజా వాణి )** గార్ల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో జనరేటర్ సౌకర్యం లేకపోవడం వలన చిమ్మ చీకట్లో రోగులు ఇబ్బంది పడటం అత్యంత విచారకరం. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో విద్యుత్ అంతరాయం కలగడంతో ఆసుపత్రిలోని రోగులు,ప్రజలు,మహిళలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు.ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు ప్రత్యామ్నాయంగా జనరేటర్ ఉండటం ప్రాథమిక అవసరం.కానీ ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో రోగులు అవస్థలు పడ్డారు.30 పడకల ఆసుపత్రిలో కేవలం రెండు గదులలో మాత్రమే చార్జింగ్ బల్బులు కలిగి ఉండడం విచారకరం. చిన్న పిల్లలకు, రోగులకు టవల్ పెట్టి దోమలని గాలి విసరడం బాధాకరం.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రికి జనరేటర్ ఏర్పాటు చేయాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు కోరారు.

# సాగునీటి ప్రాజెక్టులకు వేలకోట్లు ఖర్చు చేసింది టిడిపి నే

- రాయలసీమతో పాటు కోస్తా ఆంధ్రకు కూడా పెద్దపీట వేసింది కూటమి ప్రభుత్వమే
- రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి
- వైసిపి ప్రభుత్వంలో హంద్రీనీవాకు 2000 కోట్లు కేటాయించారు
- 2014, 2019 టిడిపి ప్రభుత్వంలో హంద్రీనీవాకు 12వేల 484 కోట్లు చంద్రబాబు కేటాయించారు
- ప్రభుత్వ విప్,రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు



**అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 04 ప్రజా వాణి** కూటమి ప్రభుత్వంలో సాగునీరు, తాగునీరు కోసం వేల కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని, ముఖ్యంగా రాయలసీమ హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఇప్పటికే 12000 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని అన్ని ప్రాంతాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమానంగా చూస్తున్నారని క్రెడిట్ అంతా చంద్రబాబు నాయుడు ది అని ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో లో టిడిపి కేంద్ర కార్యాలయంలో కాల్వ శ్రీనివాసులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ 2019 ,2024 ఐదేళ్లపాటు వైసిపి ప్రభుత్వం పరిపాలించింది అని అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఏమి చేయలేదని కేవలం హంద్రీనీవా ప్రాజెక్టుకు 2000 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. టిడిపి ప్రభుత్వం 2014 నుంచి 2019 వరకు అధికారంలో ఉన్నామని సాగునీటి తాగునీటి ప్రాజెక్టులకు 60 వేల కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని 1996 నుంచి 2004 వరకు వెలుగొండ ప్రాజెక్టుకు వేల కోట్లు ఖర్చు చేశారని అయితే జగన్మోహన్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టు తెచ్చింది రాజశేఖర్ రెడ్డి అని జగన్మోహన్ రెడ్డి గొప్పలు చెప్పుకోవడం సమంజసం కాదన్నారు. తండ్రి కొడుకులు సాగునీటి ప్రాజెక్టులకు కొంతమేర నిధులు కేటాయించి రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో తండ్రి కొడుకులు ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాయలసీమ ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో అంగ రంగ వైభవంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

- శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి
- ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి
- పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి కార్యదర్శి ఆకుల రాజేందర్





**జమ్మికుంట సెప్టెంబర్ 04 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా పాఠశాలలో వేడుకలు ఎంతో వైభవంగా జరిగినవి. వేడుకల్లో చిన్నారులు 30 మంది వ కృష్ణులు, 40 మంది గోపికలు 10 మంది యశోదల వేషధారాలతో జమ్మికుంట పట్టణంలోని వీధులలో శోభ యాత్ర లో పాల్గొని యోగ్ చాప్ కోలాటం చిరుతల భజన ఘోష్ ప్రదర్శనలు ప్రదర్శించినారుఈ వేడుకలలో శ్రీ సరస్వతీ విద్యాపీఠ జిల్లా కార్యదర్శి తేళ్ళ రాజమౌళి ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి కార్యదర్శి ఆకుల రాజేందర్ ప్రబంధ కారిణి కార్యదర్శి దాసరి రవీందర్ సభ్యులు బుర్ర శివయ్య డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆచార్యులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రధానం

- కార్యక్రమానికి హాజరైన ఎం పి అంబికా లక్ష్మీనారాయణ







**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 04 ప్రజా వాణి** అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ లో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, మేరా యువ భారత్, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన గొప్ప వృత్తి మరొకటి లేదని నేను విశ్వసిస్తాను.ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే బోధించకుండా, వారి జీవితాలకు మార్గదర్శకులుగా నిలుస్తూ, సమాజానికి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 65 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సత్కరించడం ఎంతో ఆనందంగా అనిపించింది.ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ ని ఈ సందర్భంగా అభినందించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని సత్కరించే ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి హృదయపూర్వక గురుపూజోత్సవ శుభాకాంక్షలు అని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# మంధానకు ఇంకెప్పుడు కెప్టెన్సీ ఇస్తారు...?

**• మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ డిమాండ్**

మహిళల ఆసియా కప్‌లో హాంకాంగ్‌పై 124 పరుగులతో చెలరేగి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధాన నిలిచింది. ఈ రికార్డుల పర్వం వేళ భారత మహిళల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ డయానా ఎడుల్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న 30 ఏళ్ల స్మృతి మంధానను తక్షణమే టెస్టులు, వన్డేలు, టీ20లు అనే తేడా లేకుండా మూడు ఫార్మాట్లలోనూ భారత జట్టుకు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ప్రకటించాలని అమితా శర్మ నేతృత్వంలోని జాతీయ ఎంపిక కమిటీని కోరారు. ప్రస్తుత సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌ను జట్టు నుంచి తొలగించాలని తాను అనడం లేదని, కానీ ఆమె వయసు ఇప్పటికే 37 ఏళ్లకు చేరిందని డయానా గుర్తు చేశారు. హర్మన్ నుంచి కెప్టెన్సీ ఒత్తిడిని తొలగిస్తే ఆమె స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి మిడిల్ ఆర్డర్‌లో పరుగులు సాధించగలదని అభిప్రాయపడ్డారు. "మనం ప్రతిసారీ ఓపెనర్లపైనే ఆధారపడలేం కదా. మిడిల్ ఆర్డర్‌లో హర్మన్ ఫామ్ జట్టు విజయాలకు ఎంతో ముఖ్యం. అందుకే స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, హర్మన్‌ను సీనియర్ ప్లేయర్‌గా కొనసాగించాలి" అని డయానా విశ్లేషించారు. ప్రస్తుతం స్మృతి మంధాన మంచి ఫామ్‌తో పాటు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని, నాయకత్వ బాధ్యతలు చేపట్టడానికి ఇది సరైన సమయమని డయానా పేర్కొన్నారు. స్మృతి సుదీర్ఘకాలం కెప్టెన్‌గా ఉండే అవకాశం ఉంటుందని, ఆమెకు డిప్యూటీగా జెమీమా రోడ్రిగ్స్ లేదా షఫాలీ వర్మలను వైస్ కెప్టెన్లుగా నియమించి భవిష్యత్ సారథులుగా తీర్చిదిద్దవచ్చని సూచించారు. కనీసం పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనైనా స్మృతికి కెప్టెన్సీ ఇచ్చి, టెస్టుల్లో హర్మన్‌ను కొనసాగించినా పర్లేదని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, కెప్టెన్సీకి తాను సిద్ధంగానే ఉన్నానని స్మృతి ఇప్పటికే ప్రకటించడం గమనార్హం. మరోవైపు మిథాలీ రాజ్ ఆల్‌టైమ్ పరుగుల రికార్డును మంధాన అధిగమించడంపై మిథాలీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఒక సాధారణ క్రీడాకారిణిగా కెరీర్ ప్రారంభించి అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా స్మృతి ఎదిగిన తీరును చూశా. నా రికార్డును దాటి అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన మహిళా క్రికెటర్‌గా ఆమె నిలవడం సంతోషంగా ఉంది" అని మిథాలీ పోస్ట్ చేశారు.



# మహిళల ఆసియాకప్‌లో భారత్ జోరు..



**హాంకాంగ్‌పై 137 పరుగుల తేడాతో విక్టరీ**

మహిళల ఆసియాకప్ 2026లో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. గురువారం దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచులో హాంకాంగ్‌ను 137 పరుగుల తేడాతో చిత్తు చేసింది. భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డు సెంచరీతో టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 193/5 రన్స్ చేసింది. అనంతరం హాంకాంగ్‌ను 56 పరుగులకు ఆలౌట్ చేసింది. దీంతో గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు మంధాన, షఫాలీ వర్మ (28) శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు వేగంగా పరుగులు జోడించి జట్టుకు బలమైన పునాది వేశారు. 8 ఓవర్లలో 74 పరుగులు జోడించారు. షఫాలీ అవుటైన తర్వాత కూడా మంధాన తన దాడిని కొనసాగించింది. ఎడాపెడా ఫోర్లు, సిక్సర్లతో మంధాన స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. హాంకాంగ్ బౌలర్లను ఊచకోత కోస్తూ.. ఆమె కేవలం 64 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్లతో 124 పరుగులు చేసింది. ఆరంభంలో కాస్త నిలకడగా ఆడినా, కుదురుకున్నాక హ్యాట్రిక్ సిక్సర్లు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. మంధాన రాణించినా మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. ప్రతికా రావల్ (10), రిచా ఘోష్ (11), హర్మన్ ప్రీత్ కౌర్ (10) విఫలమయ్యారు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 193 పరుగుల భారీ స్కోరు సాధించింది. 194 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టుకు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. నందిని శర్మ ఆరంభంలోనే వికెట్ తీసి హాంకాంగ్ పతనాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత స్పిన్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ, ప్రేమా రావత్, శ్రీ చరణిలు వరుస వికెట్లతో విరుచుకుపడటంతో హాంకాంగ్ కోలుకోలేకపోయింది. కేవలం 36 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు, చివరి ఆరు వికెట్లను కేవలం 18 బంతుల వ్యవధిలోనే కోల్పోయి 16.2 ఓవరలలో 56 పరుగులకే ఆలౌటైంది. భారత్ 137 పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ అత్యుత్తమంగా రాణించి కేవలం 9 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టింది. ఆమెకు తోడుగా నందిని శర్మ (2/6), ప్రేమా రావత్ (2/12), శ్రీ చరణి (2/16) తలో రెండు వికెట్లు తీసి హాంకాంగ్ పతనాన్ని శాసించారు. ఈ విజయంతో భారత జట్టు గ్రూప్-ఏలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. ఈ టోర్నీలో తమ తదుపరి మ్యాచులో భారత్.. సెప్టెంబర్ 5న పాకిస్థాన్‌తో తలపడనుంది.

# టీ20 క్రికెట్‌లో శ్రీ చరణి అరుదైన ఫీట్!



దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల ఆసియా కప్ 2026లో భారత జట్టు తన జోరును కొనసాగిస్తోంది. దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో హాంకాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 137 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణులు అన్ని విభాగాల్లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా యువ బౌలర్, తెలుగు తేజం శ్రీ చరణి తన అద్భుతమైన బౌలింగ్‌తో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 193 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అనంతరం 194 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన హాంకాంగ్ జట్టు భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేకపోయింది. ముఖ్యంగా శ్రీ చరణి తన స్పెల్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టింది. తన అద్భుతమైన బౌలింగ్‌తో హాంకాంగ్ పతనాన్ని శాసించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో కేవలం 3.2 ఓవర్లు బౌలింగ్ చేసిన శ్రీ చరణి, 16 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టింది. ఈ ప్రదర్శనతో ఆమె ఒకే క్యాలెండర్ ఇయర్‌లో భారత మహిళల జట్టు తరఫున అత్యధిక టీ20 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. 2026 క్యాలెండర్ ఇయర్‌లో చరణి ఇప్పటివరకు మొత్తం 31 వికెట్లు పడగొట్టింది. ఈ క్రమంలో 2024లో 30 వికెట్లు తీసిన దీప్తి శర్మ రికార్డును ఆమె అధిగమించింది. ప్రస్తుతం ఈ జాబితాలో స్పిన్నర్ పూనమ్ యాదవ్ అగ్రస్థానంలో ఉంది. ఆమె 2018లో 35 వికెట్లు తీసి ఈ రికార్డును నెలకొల్పింది. చరణి ప్రస్తుత ఫామ్ చూస్తుంటే, ఈ ఏడాది ముగిసేలోపు పూనమ్ యాదవ్ రికార్డును కూడా బద్దలు కొట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# అంతర్జాతీయ క్రికెట్ స్మృతి మంధాన రికార్డులు



భారత మహిళల క్రికెట్ స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన .. ఆసియాకప్ 2026లో సెంచరీతో అంతర్జాతీయ క్రికెట్‌లో రికార్డుల బూజు దులిపేసింది. ఎన్నో ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న రికార్డులను ఆమె తన ఒక్క ఇన్నింగ్స్‌తో బ్రేక్ చేసింది. దుబాయ్ వేదికగా హాంకాంగ్‌తో జరిగిన మహిళల ఆసియా కప్ 2026 మ్యాచ్‌లో 124 పరుగులు చేసింది మంధాన. దీంతో భారత మాజీ సారథి మిథాలీ రాజ్ పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును అధిగమించింది. మిథాలీ అంతర్జాతీయ క్రికెట్‌లో సాధించిన 10,868 పరుగుల మైలురాయిని దాటి, ప్రస్తుతం 10,880 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా అగ్రస్థానంలో నిలిచింది.కేవలం పరుగుల రికార్డే కాకుండా, అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక సెంచరీల రికార్డును కూడా స్మృతి మంధాన తన ఖాతాలో వేసుకుంది. హాంకాంగ్‌తో సెంచరీతో తన శతకాల సంఖ్యను మంధాన 18కి పెంచుకుంది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మెగ్ లాన్నింగ్ (17 సెంచరీలు)ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచింది. మహిళల క్రికెట్‌లో పదివేల పరుగుల క్లబ్‌లో ఉన్న సూజీ బేట్స్, చార్లెట్ ఎడ్వర్డ్స్, స్టెఫానీ టైలర్ వంటి క్రికెటర్ల సరసన నిలిచిన మంధాన, అత్యంత వేగంగా ఈ ఘనత సాధించి భారత్ గర్వపడేలా చేసింది. అంతేకాకుండా మహిళల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 4 వేర్వేరు క్యాలెండర్ సంవత్సరాలలో 500కు పైగా పరుగులు సాధించిన తొలి క్రికెటర్‌గా మంధాన నిలిచింది. 2026కు ముందు, ఆమె 2018, 2022, 2024 సంవత్సరాలలో ఈ మైలురాయిని అధిగమించింది.

# భారత్ - జపాన్ మధ్య చారిత్రాత్మక పోరు..



భారత్-జపాన్ దేశాల మధ్య దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని క్రికెట్ మైదానంలో ప్రత్యేక రీతిలో జరుపుకోనున్నారు. భారత పురుషుల క్రికెట్ జట్టు జపాన్‌తో ఓ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. ఇటువంటి అంతర్జాతీయ మ్యాచ్‌లో ఈ రెండు జట్లు తలపడటం ఇదే మొదటిసారి కావడం ఈ మ్యాచ్‌ను చారిత్రాత్మకంగా నిలుపుతోంది. సుజుకి కప్ సెప్టెంబర్ 22, 2026న టోచిగి ప్రిఫెక్చర్‌లోని సానో అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. జపాన్ క్రికెట్ అసోసియేషన్, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ ప్రత్యేక మ్యాచ్‌ను ప్రకటించాయి. భారత పురుషుల క్రికెట్ జట్టు ఈ నెలలో ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుంది, కానీ దానికి ముందు జరిగే ఈ మ్యాచ్ చాలా ప్రత్యేకమైనది. టీమిండియా జపాన్‌తో తొలిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడనుంది. ప్రపంచంలోని అత్యంత బలమైన క్రికెట్ జట్లలో ఒకటైన భారత్, జపాన్‌లో క్రికెట్‌కు కొత్త రూపునివ్వడంలో కీలక పాత్ర పోషించగలదు. జపాన్ క్రికెట్ అసోసియేషన్ ఆ దేశంలో క్రికెట్‌ను అభివృద్ధి చేయడానికి, దాని ప్రాచుర్యాన్ని పెంచడానికి చాలా కాలంగా కృషి చేస్తోంది. అందువల్ల భారత జట్టుతో జరిగే మ్యాచ్ స్థానిక ఆటగాళ్లకు, క్రికెట్ అభిమానులకు ఓ ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. భారత్, జపాన్ మధ్య జరిగే ఈ మ్యాచ్ 'స్పోర్ట్ 75' చొరవలో భాగంగా జరిగే తొలి ఈవెంట్. క్రీడల ద్వారా ఇరు దేశాల మధ్య ప్రజల సంబంధాలను, సహకారాన్ని ప్రోత్సహించడమే ఈ చొరవ లక్ష్యం. 2036 ఒలింపిక్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలన్న భారత ఆకాంక్షను కూడా పరిగణనలోకి తీసుకుంటూ, క్రీడా రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు భారత్, జపాన్ అగ్ర నాయకత్వం మధ్య కుదిరిన ఒప్పందంలో ఈ చొరవ ఒక భాగం. ఈ మ్యాచ్ భారత క్రికెట్‌కు ఓ ముఖ్యమైన సందర్భమని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా అభివర్ణించారు. జపాన్‌లో భారత జట్టు పాల్గొనడం కొత్త ప్రేక్షకులను చేరుకోవడానికి ఓ అవకాశమని ఆయన అన్నారు. భారత్, జపాన్‌ల మధ్య ఉన్న చిరకాల స్నేహ సంబంధాలను ప్రస్తావిస్తూ, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవ వేడుకల్లో క్రికెట్ పాల్గొనడం ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకుందని సైకియా అన్నారు. క్రికెట్‌ను దాని సాంప్రదాయ ప్రాంతాలకు మించి తీసుకువెళ్లాల్సిన బాధ్యతను బీసీసీఐ అర్థం చేసుకుందని.. అక్కడ ఈ క్రీడను బలోపేతం చేయడానికి జపాన్ క్రికెట్ అసోసియేషన్‌తో కలిసి పనిచేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. జపాన్ క్రికెట్ అసోసియేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) నవోకి మియాజీ.. భారత జట్టుకు జపాన్ ఆహ్వానం అందడాన్ని తమ సంస్థకు ఓ చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. ఆయన బీసీసీఐకి దాని మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ, భారత క్రికెట్ అభిమానులు జపాన్‌కు తరలివస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మియాజీ స్థానిక జపనీయులకు కూడా ఈ మ్యాచ్‌ను వీక్షించి, తమ జట్టుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జపాన్ ఆటగాళ్లకు, భారత్ వంటి బలమైన జట్టుతో ఆడటం అంతర్జాతీయ స్థాయిలో తమను తాము పరీక్షించుకోవడానికి ఓ గొప్ప అవకాశం అవుతుంది. మరోవైపు ఆసియా గేమ్స్ 2026 టోర్నీకి టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ దూరంగా ఉండనున్నాడు. ఈ విషయాన్ని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ టోర్నీలో భారత పురుషుల క్రికెట్ జట్టుకు బీసీసీఐ సీఓఈ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తాడని గురువారం ప్రకటించింది. జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరగనున్న ఆసియా గేమ్స్‌కు భారత బృందాన్ని కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. మొత్తం 768 మంది సభ్యులతో కూడిన భారత బృందంలో 503 మంది క్రీడాకారులు, 246 మంది అధికారులు, సహాయక సిబ్బంది, 19 మంది కంటింజెంట్ సిబ్బంది ఉన్నారు. ఆసియా గేమ్స్ నుంచి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు విశ్రాంతి ఇచ్చారు. అప్‌కమింగ్ సిరీస్‌ల కోసం గంభీర్‌కు రెస్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 27 నుంచి వెస్టిండీస్‌తో భారత్ వైట్‌బాల్ సిరీస్ ఆడనుంది. గంభీర్ గైర్హాజరీలో వీవీఎస్ లక్ష్మణ్ జట్టును పర్యవేక్షించనున్నాడు. గంభీర్ సపోర్ట్ టీమ్ కూడా ఈ ఆసియా గేమ్స్‌కు దూరంగా ఉండనుంది. వీవీఎస్ లక్ష్మణ్‌కు సునీల్ జోషి, హృషీకేశ్ కనిత్కర్, శుభదీప్ ఘోష్ సపోర్ట్ స్టాఫ్‌గా వ్యవహరిస్తారు. మహిళల జట్టుకు అమోల్ ముజుందార్ హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఇటీవలే జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లోనూ లక్ష్మణ్ భారత జట్టుకు కోచ్‌గా సేవలందించాడు. ఇంగ్లండ్‌తో వైట్‌బాల్ సిరీస్ అనంతరం గంభీర్‌కు విశ్రాంతి ఇవ్వగా.. లక్ష్మణ్ బాధ్యతలు చేపట్టారు. ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగుతున్నాయి. చైనా వేదికగా 2022 హాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో రెండు జట్లు స్వర్ణ పతకాలు సాధించాయి. అప్పుడు పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ సారథ్యం వహించగా.. మహిళల జట్టును హర్మన్‌ప్రీత్ కౌర్ నడిపించింది.

# నా రిటైర్మెంట్ దగ్గరపడిందేమో : తాప్సీ



ప్రముఖ కథానాయిక తాప్సీ కొంత కాలంగా పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి సారించిన సంగతి తెలిసిందే. తాప్సీ ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్ 'గాంధారి' ఈరోజు నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. దేవాశిష్ మఖీజా దర్శకత్వంలో, కనికా థిల్లాన్ నిర్మించిన ఈ చిత్రంలో ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటూ తన బిడ్డ కోసం పోరాడే పవర్‌ఫుల్ తల్లి పాత్రలో తాప్సీ కనిపించారు. ఇష్వాక్ సింగ్, జతిన్ సర్నా, స్వస్తికా ముఖర్జీ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం విడుదలై మంచి స్పందన పొందుతున్న తరుణంలో... తాప్సీ ఇండస్ట్రీ ధోరణిపై చేసిన కొన్ని సంచలన వ్యాఖ్యలు నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తాప్సీ... ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో వస్తున్న కొన్ని రకాల సినిమాలు, మార్కెట్ ధోరణిలను చూస్తుంటే తనకు నటనకు స్వస్తి చెప్పాలనే ఆలోచన వచ్చిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కథల ఎంపికలో నాణ్యత, ప్రమాణాలు తగ్గించుకుని సినిమాలు చేయాల్సిన పరిస్థితి వస్తే, నటించడం మానేసి ప్రశాంతంగా రిటైర్ అవ్వడమే తనకు ఇష్టమని తేల్చి చెప్పారు. గత కొన్ని నెలలుగా థియేటర్లలోకి వస్తున్న చిత్రాల తీరును గమనించి, "నా రిటైర్మెంట్ సమయం దగ్గరపడిందేమో" అని తన కుటుంబ సభ్యులతో కూడా సరదాగా వ్యాఖ్యానించినట్లు తెలిపారు.

తనకు నటనపై ఎంతో ప్రేమ ఉన్నప్పటికీ, ఎలాంటి స్క్రిప్ట్‌నైనా ఓకే చేసేంత గుడ్డి ప్రేమ మాత్రం కాదని తాప్సీ స్పష్టం చేశారు. మార్కెట్ ట్రెండ్స్ మారుతుంటాయని, కానీ మనం చేసే సినిమాలు చరిత్రగా మిగిలిపోతాయని చెప్పారు. పదేళ్ల తర్వాత తన ఫిల్మోగ్రఫీని తిరిగి చూసుకుంటే తనకైనా, తన అభిమానులకైనా సిగ్గుచేటుగా అనిపించకూడదనేది తన తాపత్రయమని వెల్లడించారు. కష్టపడి సంపాదించుకున్న గుర్తింపును కాపాడుకునేందుకు, తన ప్రమాణాలకు తగిన కథలనే ఎంచుకుంటానని ఆమె స్పష్టం చేశారు.

# తొలిసారి 'హారర్ కామెడీ'



## బాటలో మాస్ మహారాజా

బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలైతే ఎలా ఉంటుందో మాస్ మహారాజా రవితేజ మరోసారి నిరూపించారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి' చిత్రం ఘనవిజయం సాధించి థియేటర్లలో కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఈ చిత్రం తాజాగా రూ. 200 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. ఈ బ్లాక్‌బస్టర్ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ సైతం అభిమానులను విశేషంగా ఆకర్షిస్తోంది. సినిమా ఆరంభంలో బేబీ నక్షత్ర, రవితేజ, ప్రియా భవానీ శంకర్‌లపై చిత్రీకరించిన అన్‌సీన్ స్టిల్‌ను చిత్ర దర్శకుడు శివ నిర్వాణ పంచుకుంటూ సక్సెస్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న రవితేజ, తన భవిష్యత్ ప్రాజెక్టుల విషయంలో వేగాన్ని పెంచడమే కాకుండా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే సరికొత్త పంథాను ఎంచుకుంటున్నారు. ఎప్పుడూ రొటీన్ మాస్, కమర్షియల్ ఫార్ములాకే పరిమితం కాకుండా, కెరీర్‌లోనే మునుపెన్నడూ చేయని వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుడుతున్నారు. ఈ సరికొత్త ప్రయాణంలో భాగంగా టాలీవుడ్‌లో వైవిధ్యమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వివేక్ ఆత్రేయతో రవితేజ చేతులు కలిపారు. 'సరిపోదా శనివారం' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత వివేక్ ఆత్రేయ సిద్ధం చేసిన కథ రవితేజను అమితంగా ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రవితేజ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నడూ టచ్ చేయని 'హారర్ కామెడీ' జోనర్‌లోకి తొలిసారిగా అడుగుపెడుతుండటం సినీ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. సాధారణంగా మాస్ యాక్షన్, ఫ్యామిలీ డ్రామా, క్రైమ్ థ్రిల్లర్లతో పాటు పక్కా ఎంటర్‌టైనర్లలో రవితేజ తన మార్క్ చూపించారు. అయితే ప్రేక్షకులను భయపెడుతూనే కడుపుబ్బా నవ్వించే హారర్ కామెడీ తరహా పాత్రను ఆయన ఇంతవరకు చేయలేదు. వివేక్ ఆత్రేయ మార్క్ విలక్షణమైన స్క్రీన్‌ప్లే, రవితేజ అసమానమైన ఎనర్జీ, టైమింగ్ తోడైతే వెండితెరపై నవ్వుల విందు గ్యారెంటీ అని



## చిరంజీవి 'కాకా'.. సెప్టెంబర్ 7 నుంచి
# హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమా షూటింగ్‌పై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. చిరంజీవి సహా ప్రధాన తారాగణం పాల్గొనే ఈ షెడ్యూల్ సుదీర్ఘంగా, అత్యంత కీలకమని చిత్రబృందం తెలిపింది.

ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా, "'కాకా' సెప్టెంబర్ 7 నుంచి మళ్లీ యాక్షన్‌లోకి దిగుతోంది. మెగాస్టార్ చిరంజీవి గారు, ప్రధాన తారాగణం పాల్గొనే సుదీర్ఘమైన, కీలకమైన షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది" అని పోస్ట్ చేసింది.

దీంతోపాటు సినిమాను 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మరోసారి స్పష్టం చేసింది. ఇటీవలే చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'కాకా' టైటిల్ టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో చిరంజీవి రావులపాలెంలోని 'అమ్మాజీ ఆక్వా ఇండస్ట్రీస్'లో సూపర్‌వైజర్ సత్యంగా కనిపించారు. రొయ్యల చెరువులో పడిపోయిన తాళం చెవిని ఒక భారీ విద్యుదయస్కాంతంతో బయటకు తీయగా, దానితో పాటు తుపాకులు, ఇతర ఆయుధాలు రావడం టీజర్‌పై ఆసక్తిని పెంచింది. తాళం చెవికి ఉన్న 'ఐ లవ్ డాడ్' కీచైన్ సినిమాలో బలమైన భావోద్వేగ అంశం కూడా ఉందని సూచించింది. సినిమా వర్గాల నుంచి వస్తున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని ఇంటర్వెల్ యాక్షన్ సీక్వెన్స్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. ఇటీవల చిత్రీకరించిన ఈ ఫైట్, సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, యాక్షన్, ఎమోషన్, ఎంటర్‌టైన్‌మెంట్ అంశాలు సమపాళ్లలో ఉన్నాయని చిత్రబృందం నమ్మకంతో ఉంది. ఇప్పటికే ఫస్టాఫ్ ఎడిటింగ్ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. ఈ భారీ చిత్రంలో అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ విజయం సాధించడంతో 'కాకా'పై అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.

# 'ఆర్‌సీ 17'కి అంతా సిద్ధం?



బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వచ్చిన 'పెద్ది' చిత్రం రూ. 400 కోట్లకు పైగా వసూళ్లతో అఖండ విజయం సాధించిన జోష్‌లో ఉన్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తదుపరి ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమయ్యారు. 'రంగస్థలం' వంటి చారిత్రాత్మక ఇండస్ట్రీ హిట్ తర్వాత క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రానున్న '=జ17' ముహూర్తపు వేడుకలను రాబోయే దసరా పండుగ సందర్భంగా నిర్వహించి, నవంబర్ నుంచి మైత్రీ మూవీ మేకర్స్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనుంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా రష్మిక మందానా, రుక్మిణి వసంత్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకున్న రూటెడ్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' ఇటీవలే బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని అందుకుంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో మెరిసిన ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎ.ఆర్. రెహమాన్ అందించిన స్వరాలు ప్రాణంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా రూ. 400 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను కొల్లగొట్టి 'పెద్ది' చరణ్ కెరీర్లోనే సోలో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం అందించిన జోష్‌తో ఉన్న రామ్ చరణ్ తన నెక్స్ట్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో సుకుమార్–రామ్‌చరణ్ కాంబినేషన్లో వచ్చిన 'రంగస్థలం' బాక్సాఫీస్ వద్ద ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో తెలిసిందే. చిట్టిబాబు పాత్రలో రామ్ చరణ్ ఒదిగిపోయిన తీరు, సుకుమార్ అద్భుత దర్శకత్వ ప్రతిభ వెండితెరపై ఒక క్లాసిక్‌గా నిలిచాయి. ఆ ఇండస్ట్రీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రానున్న క్రేజీ ప్రాజెక్ట్ '=జ17'పై మొదటి నుంచే భారీ హైప్ నెలకొంది.

# ఓటీటీలోకి కాంట్రవర్సీ మూవీ



ఇటీవల కొన్ని సినిమాలు విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. సినిమాల్లోని కొన్ని సన్నివేశాలు లేదా సంభాషణల విషయంలో కొన్ని సంస్థలు ఈ చిత్రాలను వ్యతిరేకించడంతో అవి థియేటర్లలో విడుదల కావడం లేదు. అలాగే బోల్డ్ కంటెంట్ కారణంగా కూడా కొన్ని సినిమాలు విడుదల కాలేదు. అయితే, ఈ చిత్రాలు ప్రస్తుతం ఓటీటీలో అందుబాటులో ఉన్నాయి. ప్రేక్షకులు కూడా ఈ చిత్రాలను ఓటీటీలో చూసేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. అలా థియేటర్లలో నిషేధానికి గురై ఓటీటీలో సంచలనం సృష్టించిన సినిమా 'అన్‌ఫ్రీడమ్'. బాలీవుడ్ దర్శకుడు రాజ్ అమిత్ కుమార్ తెరకెక్కించిన ఈ సినిమాలో ఉగ్రవాదం, మత ఛాందసవాదం, స్వలింగ సంపర్కం, ప్రేమ, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి సున్నితమైన అంశాలు ఉన్నాయి. దీంతో 2015లో ఈ చిత్రానికి భారతదేశంలో థియేటర్లలో విడుదలకు ఆమోదం లభించలేదు. 'అన్‌ఫ్రీడమ్' సినిమా కథ వివిధ పాత్రల జీవితాల చుట్టూ తిరుగుతుంది. ఒకవైపు ఇది ఉగ్రవాదం, మత ఛాందసవాదం వంటి సమస్యలను ప్రస్తావిస్తూనే, మరోవైపు తమ సొంత గుర్తింపు, ప్రేమ, తాము కోరుకున్నట్లుగా జీవించే హక్కు కోసం పోరాడుతున్న వ్యక్తుల కథను ఆవిష్కరిస్తుంది. 'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలో విడుదల కోసం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ)కి సమర్పించారు. అయితే, చిత్రంలోని కొన్ని సన్నివేశాలు, సున్నితమైన అంశాలపై బోర్డు అభ్యంతరం తెలిపి, పలు మార్పులను సూచించింది. స్వలింగ సంపర్కానికి సంబంధించిన డైలాగులు, శృంగార సన్నివేశాలు, అలాగే ఉగ్రవాదానికి సంబంధించిన కొన్ని సీన్లు, డైలాగులను తొలగించాలని సెన్సార్ బోర్డ్ సూచించింది. అయితే నిర్మాతలు మాత్రం సెన్సార్ బోర్డు సూచించిన మార్పులు చేయడానికి నిరాకరించారు. సన్నివేశాలను లేదా కంటెంట్‌ను మార్చడం వల్ల సినిమా అంతా ఎఫెక్టివ్ గా ఉండదని దర్శక నిర్మాతలు భావించారు. దీని తర్వాత, చిత్ర బృందం సెన్సార్ బోర్డు నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీల్ చేసింది. అయినప్పటికీ, 'అన్‌ఫ్రీడమ్' చిత్రాన్ని భారతదేశంలోని

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com